# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 24 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 63 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## నేడు నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం



**న్యూఢిల్లీ, నవంబర్ 23 (నినాదం):** భారత సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. నవంబరు 24వ తేదీన సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించబోతున్నారు. జస్టిస్ సూర్యకాంత్ ..మిగతా 2లో

# ప్రేమతో మనుషులను గెలిచిన సత్యసాయి

### ప్రభుత్వాలతో పోటీపడి సేవ

సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య

తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన




*'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.*


**పుట్టపర్తి, నవంబర్ 23 (నినాదం):** పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన ..మిగతా 2లో



### ఆశయం ధ్వంసం..

# ఇసుక దొంగల విధ్వంసం

### చెక్ డ్యామ్ కూల్చివేత?



ఇసుక మాఫియాపై అనుమానాలు

ఇరిగేషన్, పోలీసుల పరిశీలనలు

విచారణపై భిన్న ఊహాగానాలు

ఆందోళనలో రెండు జిల్లాల అన్నదాతలు

రైతన్నను ఆదుకోవాలనే ప్రభుత్వ ఆశయం, అందరికీ అన్నంపెట్టే అన్నదాతల ఆసరా ధ్వంసమైంది.కేవలం తమ సంపాదనకోసం ఇసుక మాఫియా ఈ విధ్వంసానికి ఒడిగట్టింది. వీరి బరితెగింపు మూలంగా కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు నీటిపాలు కాగా, రాష్ట్రంలోని రెండు జిల్లాల రైతుల్ని నీటి ఆసరాకు దూరంచేసింది.కరీంనగర్ జిల్లా తనుగుల,పెద్దపల్లి జిల్లా గుంపుల మధ్య గల చెక్ డ్యామ్ రెండురోజుల క్రితం ధ్వంసం కావటం రాష్ట్ర స్థాయిలో సంచలనంగా మారింది.కాగా ప్రస్తుత పర్యవేక్షణతో పాటు, ఇసుక అక్రమ రవాణాదారులపట్ల అధికారులు ఉదాసీనతగా వ్యవహరించటమే ఈ దుర్మార్గానికి మూలమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2

- జమ్మికుంట, నవంబరు 23 (నినాదం)

## జీ-20లో సరికొత్త డిజిటల్ కూటమి

### ప్రతిపాదించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, నవంబర్ 23 (నినాదం):** జీ-20 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ భారత్, బ్రెజిల్, సౌత్ ఆఫ్రికాతో కూడిన ఇబ్సా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ ఏర్పాటును ప్రతిపాదించారు. ఆయన నేడు జోహెన్నస్‌బర్గ్‌లో బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధినేతలు లూల డిసిల్వా, సిరిల్ రామఫోసాతో భేటీ అయ్యారు. ఈ కొత్త కూటమిలో భాగంగా యూపీఐ, కోవిన్, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను పంచుకోవడం వంటి అంశాలున్నాయి. ఈ విషయాన్ని భారత ..మిగతా 2లో

## పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరలు

కోటి మంది మహిళలకు పంపిణీ సర్కారు లక్ష్యం

మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టింటి కానుకగా మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి కార్యక్రమం చేపట్టి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ గార్డెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ..మిగతా 2లో

## జెండా మోసిన కార్యకర్తలకు కాంగ్రెస్ అండ!

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



2

## స్పీకర్‌కు దానం లేఖ!

### మరికొంత సమయం కావాలి



**హైదరాబాద్, నవంబర్ 23 (నినాదం):** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ జారీ చేసిన నోటీసులపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ మేరకు స్పీకర్‌కు లేఖ రాశారు. వివరణకు ఇచ్చేందుకు తనకు మరికొంత సమయం కావాలని ఆయన లేఖలో కోరారు. స్పీకర్ ఇచ్చిన గడువు ముగియడంతో ఆదివారం మరోసారి లేఖ ..మిగతా 2లో



స్కిన్‌లెస్‌కు బదులు స్కిన్‌తో వాడుతున్న చికెన్

## గిరిజన హాస్టల్‌లో ఔట్ డేటెడ్ వంటకాలు

### విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం నీడలు..

కాలం చెల్లిన సాంబార్ పౌడర్‌తోనే వంట..

మిగతా సరుకుల నాణత్యా అంతంతే..

చలికి వనుకుతున్న పిల్లలు,టెండర్ నిబంధనలకు నీళ్లు

అధ్వానంగా మర్కోడు హాస్టల్ నిర్వహణ

ఏజెన్సీ పిల్లల సంక్షేమం పట్టని అధికారులు

12

## కేబినెట్ మంత్రుల వాట్సాప్ గ్రూప్స్ హ్యాక్

### ఎస్‌బీఐ, ఆధార్ అప్‌డేట్ పేరుతో APK ఫైల్స్




**తెలంగాణలో వాట్సాప్ గ్రూప్స్ హ్యాకింగ్ కలకలం రేపుతోంది. భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌బీఐ), ఆధార్ అప్‌డేట్ పేరుతో పలువురు తెలంగాణ కేబినెట్ మంత్రులకు జర్నలిస్టుల వాట్సాప్ గ్రూపులను సైబర్ నేరస్తులు హ్యాక్ చేసినట్లు సమాచారం.**

- హైదరాబాద్, నవంబర్ 23 (నినాదం)

ఎస్‌బీఐ, ఆధార్ అప్‌డేట్ పేరుతో హ్యాకర్లు APK ఫైల్స్‌ను పంపి, వాటిని ఓపెన్ చేసిన వెంటనే ఫోన్‌ను తమ నియం త్రణలోకి తీసుకుంటున్నారు. తొలుత ఓ జర్నలిస్టుకు సంబంధిం చిన ఫోన్ హ్యాక్ అయినట్లు తెలుస్తోంది. అతని ఫోన్ నుంచి హ్యాకర్లు మీడియా సంబంధిత గ్రూపులను (మంత్రుల అధికారిక గ్రూపులు, సీఎంవో గ్రూప్, డిప్యూటీ సీఎం గ్రూప్‌లు) ప్రభావితం చేస్తున్నట్లు ..మిగతా 2లో

## వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలే..

### రహదారికి ఇరువైపులా ఫుడ్ కోర్ట్, దుకాణాలకు అనుమతి

మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(ములుగు) (నినాదం):** మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, 26 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మేడారం జాతర సమయంలో జాతీయ రహదారికి ఇరువైపులా మహిళా సంఘాలకు ఫుడ్ కోర్ట్, ఇతర దుకాణాలకు వ్యాపారాలకు ప్రత్యేక అనుమతి ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం మల్లంపల్లి మండల కేంద్రంలో మండల పరిధిలోని ..మిగతా 2లో

## పుట్టపర్తిలో లోకేశ్ ప్రజాదర్బార్



### వెల్లువెత్తిన వినతులు

పుట్టపర్తిలో 74వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్

సామాన్య ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు

గత ప్రభుత్వంలో అక్రమ కేసులు, భూ కబ్జాలపై ఫిర్యాదులు

**పుట్టపర్తి, నవంబర్ 23 (నినాదం):** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో 74వ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసేందుకు శ్రీ సత్యసాయి జిల్లా నలుమూలల నుంచి సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ..మిగతా 2లో




## ప్రేమతో మనుషులను గెలిచిన సత్యసాయి

**మొదటి పేజీ తరువాయి...**

చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

## నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

**మొదటి పేజీ తరువాయి...**

1962 ఫిబ్రవరి 10న హరియాణా హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ హరియాణా అడ్వకేట్ జనరల్‌గా పని చేశారు. 2018 అక్టోబరు 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో ఆయన ఉన్నారు. దీంతోపాటు వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బిహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు.

## కేబినెట్ మంత్రుల వాట్సాప్ గ్రూప్స్ హ్యాక్

**మొదటి పేజీ తరువాయి...**

తెలిసింది. ఆయా గ్రూపుల్లో ఎస్‌బీఐ-ఆధారం లింకు పేరుతో ఏపీకే ఫైల్స్ ప్రత్యక్షమయ్యాయి. అయితే.. మంత్రు పీఆర్వోల ఫోన్లు, జర్నలిస్టుల ఫోన్లు హ్యాకయ్యాయంటూ తొలుత వార్తలు వెలువడ్డాయి. దీనిపై సీఎంవో గ్రూపు అడ్మిన్ స్పందిస్తూ.. "సీఎంవో గ్రూపు సేఫ్" అని సమాచారం అందజేశారు. వాట్సాప్ గ్రూప్స్ హ్యాక్ అవుతున్నాయంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలతో తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. హ్యాకైన వాట్సాప్ గ్రూపులను హ్యాకర్లను సురక్షితంగా ఉంచారు. వాట్సాప్ గ్రూప్‌ల హ్యాకింగ్‌పై సైబర్ క్రైమ్ నిపుణులు పలు సూచనలు జారీ చేశారు. ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయొద్దంటూ జర్నలిస్టుల్ని హెచ్చరిస్తున్నారు. 'ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయొద్దు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయొద్దుంటూ' అప్రమత్తం చేస్తున్నారు.

## జీ-20లో సరికొత్త డిజిటల్ కూటమి

**మొదటి పేజీ తరువాయి...**

విదేశాంగశాఖ వెల్లడించింది. ఇబ్సా నిధి అంశం కూడా ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ఇప్పటికే ఈ నిధులతో 40 దేశాల్లో విద్యా, వైద్యం, మహిళాభివృద్ధి, సౌరవిద్యుత్తు వంటి అంశాలపై పనిచేయడాన్ని మోదీ అభినందించారు. అంతేకాదు.. ఇబ్సా కూటమి ఐరాస భద్రతా మండలి వంటి ప్రపంచ స్థాయి సంస్థల్లో మార్పులు రావాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు.

## చండీగఢ్ బిల్లుపై వివాదం

### తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం



**న్యూఢిల్లీ, నవంబర్ 23 (నినాదం):** కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌ను రాష్ట్రపతి ప్రత్యక్ష నియంత్రణలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ పాలన కింద ఉన్న చండీగఢ్‌ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 240 కిందకు తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు రాజ్యాంగ సవరణకు సంబంధించిన చండీగఢ్ బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కాగా, పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) నేతలు కేంద్ర ప్రభు త్వంపై మండిపడ్డారు. పంజాబ్, హర్యానాకు ఉమ్మడి రాజధానిగా ఉన్న చండీగఢ్ కేవలం పంజాబ్‌కే చెందుతుందని అన్నారు. పంజాబ్ నుంచి చండీగఢ్‌ను వేరు చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదని ఆ పార్టీల నేతలు ఆరోపించారు. మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. చండీగఢ్ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. 'కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌కు చట్టాలను సులభ తరం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. తుది నిర్ణయం తీసుకోలేదు. చండీగఢ్ పరిపాలన లేదా పంజాబ్ లేదా హర్యానాతో దాని సాంప్రదాయ సంబంధాల గురించి ఈ ప్రతిపాదన లో ఏమీ లేదు. అందరిని సంప్రదించిన తర్వాత చండీగఢ్ ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏదైనా నిర్ణయం తీసుకుం టాం. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ విషయంలో ఎలాంటి బిల్లును తీసుకురావాలని కేంద్రం యోచిం చడం లేదు' అని ఎక్స్‌లో పేర్కొంది.

# పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరలు

**మొదటి పేజీ తరువాయి...**



ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి మంత్రి మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సదుద్దేశ్యంతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇళ్ల అందిస్తున్నామని, 3500 ఇండ్లు ఈ నియోజక వర్గంలో అందించామన్నారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నాని స్పష్టంచేశారు. ప్రభుత్వ పరంగా మహిళలకు పేరునే అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నామని, మీ అందరి ఆశీర్వాదం ప్రభుత్వం పై ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల మహిళలతో పాటు వచ్చే నెల రోజులలో పట్టణ ప్రాంత మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని, మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో మీ ఆశీర్వాదం అందించాలని కోరుతున్నామని, ఇచ్చిన హామీలని ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని స్పష్టంచేశారు. మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసి ఒక మెగా వాట్ వరకు విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల 6 కోట్ల రూపాయలు నిధులు లభిస్తాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మహిళా సంఘాలకు పాడి పరిశ్రమలకు కృషి చేస్తామని అన్నారు. భూపాలపల్లి, మంథని నియోజక వర్గాలకు ఒకటి చొప్పున మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుపుతున్నామని తెలిపారు. మహిళల పేరు మీదనే వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, మీ సేవ కేంద్రాలు, డైరీ పరిశ్రమలతో పాటు చిరు వ్యాపారాలకు కూడా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. కుందూరూపల్లి వద్ద మహిళ కోసం వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అక్కడి నుండి ఉచితం బస్సు ప్రయాణం సైతం కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, మహిళా సమాఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సరిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఆశయం ధ్వంసం.. ఇసుక దొంగల విధ్వంసం

**జరిగింది ఇది....**

ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు నీటి ఎద్దడి దూరం చేయాలనే ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చించిరాష్ట్ర ప్రభుత్వం చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామాల వరకు సుమారు కిలోమీటర్ దూరంతో మానేరు వాగు పొడవున ఓ డ్యాం నిర్మించింది. కాగా సదరు ఆ డ్యామ్ శుక్రవారం అర్ధరాత్రి పేల్చివేతకు గురైంది. విషయం తెలుసుకున్న ఇరిగేషన్, పోలీసు అధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. దానికదే కూలిందా లేక ఎవరైనా ధ్వంసం చేసారా అనే కోణంలో అధికారుల విచారణ సాగుతోంది.

**కూల్చివేతకు ఆనవాళ్లు....**

ఘటనపై ఏ కోణం తీసుకున్నా ఇక్కడి ఇసుక మాఫియావైపే చూపిస్తోంది. ఈ దందా నిర్వాహకులకే ఈ డ్యామ్ తీవ్ర అడ్డంకిగా మారిందనేది స్పష్టమవుతోంది. స్థానికంగా మందుగుండు సామాగ్రి ప్రయోగించినట్లు ఆధారాలు లభించటం, డ్యామ్ పై మూడుచోట్ల పగుళ్ళు ఏర్పడి సుమారు 90 మీటర్ల దూరం వరకు డ్యామ్ పూర్తిగా ధ్వంసం కావడం, పై అంశాన్ని బలపరుస్తోంది. దీంతో సదరు మాఫియానే డిటోనేటర్లతో డ్యామ్ ని కూల్చివేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎవరికీ ఈ అవసరం..?**

జమ్మికుంట మండలంలోని వావిలాల, పాపకపల్లి, తనుగుల, గంట్రపల్లి, విలాసాగర్, శంబునిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 1000 ట్రాక్టర్లతో ఇసుక మాఫియా యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాను కొనసాగిస్తున్నారు. మానేరు వాగు నుండి ఉదయం వేళల ప్రొక్లైన్లతో ఇసుకను ట్రాక్టర్ల ద్వారా పరిమళా సొసైటీ తోపాటు పలు స్థావరాల వద్ద డంపులను ఏర్పాటు చేస్తారు. రాత్రివేళలా లారీలతో ఇసుకను హైదరాబాదు తదితర పట్టణాలకు నిత్యం తరలిస్తున్నారు. కాగా ఇక్కడ చెక్ డ్యామ్ నిర్మాణం పూర్తి కావడంతో ఈమాఫియా వ్యాపారం కుంటుపడింది. ఇదే ఉద్దేశంతోనే కొంతమంది ముఠాగా ఏర్పడి ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు స్థానికంగా ఉండే రైతులు, పలు పార్టీలకు చెందిన నేతలు ఆరోపిస్తున్నారు.

**చేతికందిన నీటి సాయం దూరం...**

సదరు ఈ డ్యామ్ నిర్మాణం కోసం 2018లోనే నిధులు మంజూరు చేసింది. కిలోమీటర్ దూరంతో దాదాపు రూ 23 కోట్ల తో నిర్మాణ పనులను ప్రారంభించి ఇటీవల 2025లో పూర్తి చేసింది. నిర్మాణ దశలోనూ ఇసుక అక్రమ రవాణా దారులు మానేరు వాగులోకి వెళ్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తూ పలుమార్లు రెవెన్యూ అధికారులకు పోలీసులకు చిక్కిన సందర్భాలు అనేకమున్నాయి. ప్రస్తుతం ఇక్కడి రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న సదరు డ్యామ్ ధ్వంసానికి గురికావటం పలు అనుమానాలకు తావిస్తోంది. ధ్వంసానికి కారణం నాణ్యతా లోపమా, లేక ఇసుక మాఫియానా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నావు.



## ప్రజాధనాన్ని దుర్వినియోగపరిస్తే ఉపేక్షించం

**విచారణ కొనసాగుతుంది, బాధ్యులపై కఠిన చర్యలు**

**విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెల్తా.. మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తాం**

**హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్**

జమ్మికుంట మండల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల పరిమిల సొసైటీ చెక్ డ్యామ్ కు నష్టం వాటిల్లడం బాధాకరమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం ఆయన ధ్వంసమైన డ్యాంను పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక రైతులకు ఎంతో ఉపయోగపడే చెక్ డ్యామ్ ను డ్యామేజ్ చేయటం సరికాదన్నారు. పూర్తి స్థాయి నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని, దాంట్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని స్పష్టంచేసారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్ళామన్నారు. వారు సైతం సానుకూలంగా స్పందించారని, తక్షణమే మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తామని హామీఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు తోనూ మాట్లాడమన్నారు, ఆయనా ఘటనా స్థలాన్ని పరిశీలిస్థారని చెప్పారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, బాంబ్ స్క్వాడ్, పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారని, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

**పరిశీలించిన అధికారులు....**

జమ్మికుంట మండలంలోని తనుగుల శంభుని పల్లి గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ ధ్వంసమైన ప్రదేశాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులు, సిపి ఆదేశాల మేరకు బాంబ్ స్క్వాడ్ తో పాటు ఇంటలిజెన్స్ పోలీసులు పరిశీలించారు. ధ్వంసానికి సంబంధించిన విషయాలపై ఆరా తీస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం వరద ఉధృతికి డ్యామ్ ధ్వంసం కాలేదని ఎవరో కావాలని ధ్వంసం చేసినట్లు భావించారు. ఈ మేరకు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేసారు.

**పారదర్శకంగా విచారణ సాగేనా...?**

కాగా ఘటనపై ఓవైపు నీటిపారుదల శాఖ, మరోవైపు పోలీస్ శాఖ తమదైన కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. ధ్వంసం అయిన సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న టెలిఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ఎవరైనా అలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారా అనేదానిపై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని తెలిసీ ఇంతటి అఘాయిత్యానికి పాల్పడ్డారంటే వెనుకున్నది ఎవరో పెద్దవారేనని భావిస్తున్నారు. అదేనిజమైతే విచారణలో పారదర్శకత ఉంటుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అదే తేలితే వారిపై చర్యలు ఉంటాయా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సైతం సీరియస్ గా తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటుందని అధికార పార్టీకి చెందిన నాయకులు రైతులకు హామీ ఇవ్వటం గమనార్హం. ఏదేమైనా చెక్ డ్యామ్ ధ్వంసం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాత్రం తీవ్ర చర్చ కొనసాగుతోంది.

**కాగా ఈ చెక్ డ్యామ్ ధ్వంసం తతంగంపై మరిన్ని వివరాలు నినాదం తరువాతి సంచికలో...**

## స్పీకర్‌కు దానం లేఖ!

**మొదటి పేజీ తరువాయి...**

రాశారు. ఇప్పటికే స్పీకర్ రెండుసార్లు దానంకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. వాస్తవానికి, పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పది ఎమ్మెల్యేల్లో ఎనిమిది మంది విచారణ ముగిసింది. రెండోసారి దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేసిన ఆయన స్పందించలేదు. నోటీసుల గడువు ఆదివారంతో ముగియనున్నది. ఈ క్రమంలో దానం మరోసారి స్పీకర్‌కు లేఖ రాశారు. అంతకు ముందు శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. అంతకుముందు రెండు రోజులు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిసి వచ్చి.. ఆ తర్వాత శ్రీధర్‌బాబుతో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఖైరాతాబాద్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆయన.. సికింద్రాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు ఖాయమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారంటూ వార్తలు వచ్చాయి. సోమవారం రోజున రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా మరోసారి ఆయన స్పీకర్‌ను గడువు కోరడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ గడువు ఇస్తారా? లేదా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఇటీవల సుప్రీంకోర్టు పార్టీ ఫిరాయింపులపై నిర్ణయాన్ని నాలుగు వారాల్లోగా పూర్తి చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్పీకర్ దానం నాగేందర్‌కు సమయం ఇస్తారా ఇవ్వరా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## పుట్టపర్తిలో లోకేశ్ ప్రజాదర్బార్

**మొదటి పేజీ తరువాయి...**

తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారి సమస్యలను ఓపికగా విని వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజాదర్బార్‌లో పలువురు తమ గోడును మంత్రి ముందు వెళ్లబోసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రోద్బలంతో తనపై అక్రమ కేసులు బనాయించారని, వాటిని ఎత్తివేయాలని ముదిగుబ్బ మండలానికి చెందిన డి. లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చెన్నేకొత్తపల్లిలో తాను కొనుగోలు చేసిన ఇంటి స్థలాన్ని వైసీపీ నేతల అండతో కబ్జా చేశారని మాకర్లకుంటపల్లికి చెందిన టి. నాగభూషణం మంత్రికి ఫిర్యాదు చేశారు. వీరితో పాటు భవన నిర్మాణ కార్మికుడినైన తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, ఆదుకోవాలని బుక్కపట్నం వాసి రామాంజనేయులు కోరారు. ఎంఏ, బీఈడీ పూర్తి చేసిన తనకు ఎండోమెంట్ కార్యాలయంలో ఉద్యోగం కల్పించాలని పుట్టపర్తికి చెందిన జయలక్ష్మి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులన్నింటినీ పరిశీలించి, తగిన చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ వారికి భరోసా ఇచ్చారు.

# జెండా మోసిన కార్యకర్తలకు కాంగ్రెస్ అండ!

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులు అయిన సందర్భంగా అభినందన సభలో పాల్గొన్న. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆలస్యం అయిన కాంగ్రెస్ పార్టీ కష్టపడిన కార్యకర్తను గుర్తించి అవకాశం కల్పిస్తుంది అని చెప్పడానికి ఉదాహరణ ఇక లక్ష్మణ్ కుమార్ అనే నేను రెండు నందన్న కార్యకర్తగా జిల్లా అధ్యక్షుడిగా మంత్రిగా పార్టీ గుర్తించి అవకాశం కల్పించింది అని అన్నారు పెద్దలు జీవన్ రెడ్డి శ్రీధర్‌బాబు నా భుజం తట్టి ముందుకు నడిపించారు. జీవన్ రెడ్డి 2018లో లక్ష్మణ్ కుమార్‌కి టికెట్ ఇవ్వకపోతే నాకు కూడా వద్దు నేను కూడా పోటీ చేయను అని చెప్పారు. ఏది మర్చిపోలేను అని అన్నారు నా సోదర కార్యకర్తలు అందరు నాకు అండగా నిలిచారన్నారు. ఇతనాలు ఫ్యాక్టరీ సంబంధించి నాతో పాటు జీవన్ రెడ్డి గారు కూడా పోరాటం చేశారు అని అన్నారు. ఆనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే పోలీస్లు రోజుల తరపడి అరెస్ట్ చేశారు అని గుర్తు చేశారు. కేటీఆర్ హరీష్ రావు సైడ్ పాలిటిక్స్ చేస్తున్నారు అని అన్నారు. నేను జైల్లో జిమ్ చేస్తా సిక్స్ ప్యాక్ చేస్తా అన్నావు కదా పోయి జైల్లో సిక్స్ ప్యాక్ చేసుకో అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దోచుకతింటుంది దాచుకుంటుంది అని తప్పుడు ప్రచారం చేయకు అని అన్నారు. ప్రజలు కర్ర కాల్చివాత పెట్టిన బుద్ధిరాలేద అని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారానికి వెళితే ప్రతి ఒక్కరు ఆప్యాయంగా పలకరించారు అన్న మేము రేవంత్ అన్న ఇచ్చే సన్నబియ్యం తింటున్నాం అని సంతోషంగా చెప్పారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు రేషన్ కార్డు వచ్చింది ఉచిత విద్యుత్ వస్తుంది సన్నబియ్యం ఉచిత రవాణా పొందుతున్నాం అని మహిళలు సంతోషంగా చెప్పారు అని అన్నారు. 10 సంవత్సరాలు పాలించిన మీరు ఎం చేశారు అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయడంకా మోగించాలి అని అన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ...సీనియర్ కాంగ్రెస్ నాయకులు గా అనేక పర్యాయాలు కమిట్ మెంట్ తో నిబద్ధతతో సేవలు అందించారు కాబట్టి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి బాధ్యత నదన్నను వరించింది. ప్రతి కార్యకర్త కష్టం నందన్నకు తెలుసు ఎవరు అసలు ఎవరు నకిలీ ఇట్టే కానిపెడ్తారు నందన్న ముందు ఎవరి ఆటలు సాగవు అని అన్నారు కార్యకర్తకు అన్యాయం జరుగుతే నందన్న ఉరుకోడు నా మాట కూడా వినడు అని అన్నారు. 10 సంవత్సరాలు కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసి మళ్ళీ అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో చేరి అదే దౌర్జన్యాలు చేస్తున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలు రాజ్యం చేశారు కదా ఎం అభివృద్ధి చేశారు 10 సంవత్సరాలు నిద్రపోయి ఇప్పుడు జనంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదారణ చూసి అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో రాజ్యం ఎలుతామని ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలు రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లు ఎందుకు బిగించలేదు అని అన్నారు. 15 రోజులలో మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి చొరవతో షెటర్లు బిగిస్తాం అని అన్నారు. ఆనాడు ప్రతిపక్ష పార్టీ నేతలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ గారి నేతృత్వంలో బీర్పూర్ లో నిరసన దీక్ష చేపట్టి బీర్పూర్ ధర్మపురి ప్రాంతానికి నీరు విడుదల చేయించాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల లోనే 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించాం అని అన్నారు. కార్యకర్తలను కన్నబిడ్డగా చూసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం సహజం అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో రేపు రాబోయే స్థానిక సంస్థలలో జగిత్యాల నియోజకవర్గం రాష్ట్రం లోని అగ్రగామిగా నిలుస్తుంది స్థానిక సంస్థలలో అత్యధిక సీట్లు గెలుచుకునే నియోజకవర్గం జగిత్యాల నియోజకవర్గం అని అన్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి నేతృత్వంలో స్థానిక సంస్థలలో జగిత్యాల జిల్లాలోనే అధిక స్థానాలను గెలుచుకునే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు



## వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలే..

**మొదటి పేజీ తరువాయి...**

మహిళా సంఘాలకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 210 సంఘాలకు 26 కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటినుంచి తెలంగాణ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని ఈ రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మల్లంపల్లి మండల కేంద్రం నుంచి యువత ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచారని, టైర్ల పంచర్ షాప్ తో జీవనం కొనసాగిచ్చే వ్యక్తి కూతురు గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించిందని మరి కొంతమంది యువత పోలీస్ టీచర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారందరిని అభినందిస్తూ వారి స్ఫూర్తితోనే యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళలు కూడా వ్యాపార రంగాలలో మగవారికి దీటుగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
TIONAL SENIOR CIVIL JUDGE,
MEDCHAL MALKAJGIRE DADDICT,
AT : MALKAJGIRI
O.S.NO. 705 OF 2025

Between:-
Ms. Tubati Venkata Satyanarayana And another **Plaintiffs**
**AND**
The Tahsildar Malkajgiri Mandal and two others **Defendants**
To All concerned **Defendant No.3**
The general public are hereby informed that the plaintiffs in the above suit namely (1) Tubati Venkata Satyanarayana and (2) Tubati Srinivasa Rao, have filed the above suit for a declaration to declare them that they are the legal heirs to the deceased Late. Sivarama Krishna Murthy who died on 06.12.2022 in respect of the properties of (1) Land admeasuring 202 Sq.yds, in Plot No. 150 of Sy. No.292 situated at Bagh Hayatnagar Village, Hayathnagar Mandal, R.R.District, (2) Residential House bearing No.25-40/77 on Plot No.77, admeasuring 200 Sq.yds.. of Sy. Nos.546, 547, 548, 549, 551 and 573 situated at Ananta Saraswatinagar, East Anandbagh, under Malkajgiri Municipality and Mandal. If any person is having any claim or objections to it, they shall appear before the above court on 01.12.2025 at 10.30 am and file objections. Please note that if no objections are filed, it will be treated that there are no objections and the court will pass appropriate orders inthe matter
// By the Order of the Court//
P.VENKATESWARA RAO
PERI MURALI
P.R.MANOHARA
dvocates
G-3, Sasirekha Apartments,
Trimulgherry "X" Roads,
Secunderabad-500 015
Ph. Nos. (O) 040-27744486
Cell: 9391015458

# హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో ఏఐ - ఆధారిత లంగ్ నోడ్యూల్ క్లినిక్ ప్రారంభం

**లంగ్ క్యాన్సర్, ఇతర ప్రధాన ఊపిరితిత్తుల వ్యాధులను ముందుగానే గుర్తించే అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లంగ్ నోడ్యూల్ క్లినిక్**




హైదరాబాద్, నవంబర్ 23, 2025: ఊపిరితిత్తుల క్యాన్సర్ మరియు ఇతర ప్రధాన ఊపిరితిత్తుల వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి సకాలంలో చికిత్సా నిర్వహణ లక్ష్యంగా యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ మరియు ఆస్ట్రా జెనెకా సహకారంతో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లంగ్ నోడ్యూల్ క్లినిక్ ను యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. ఎస్. రావు ప్రారంభించారు. ఈ అధునాతన లంగ్ నోడ్యూల్ క్లినిక్ లో ఇమేజింగ్-టు-కేర్ మార్గంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ని పొందుపరుస్తుంది. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. ఎస్. రావు , మాట్లాడుతూ.. భారతదేశంలో క్యాన్సర్ సంబంధిత మరణాలకు ఊపిరితి త్తుల క్యాన్సర్ ఒక ప్రధాన కారణంగా ఉంది అని తెలిపారు. ప్రతి సంవత్సరం లక్ష మందికి పైగా ఊపిరితిత్తుల క్యాన్సర్ తో ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి, ప్రధాన కారణం ఊపిరితిత్తుల క్యాన్సర్ చాలా ఆలస్యంగా నిర్ధారణ కావడమే అన్నారు. భారతదేశంలో దాదాపు 80% ఊపిరితిత్తుల క్యాన్సర్లు చాలా ఆలస్యంగా గుర్తించబడ టంతో చికిత్సలు క్లిష్టంగా మారుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల వల్ల రోగులు, వారి కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) ఆధారిత లంగ్ నోడ్యూల్ క్లినిక్ లో ఊపిరితిత్తుల క్యాన్సర్లను మాత్రమే కాకుండా ఇతర సాధారణ ఊపిరితిత్తుల వ్యాధులను కూడా ముందస్తుగా గుర్తించడానికి వీలవుతుందని, తద్వారా రోగులు సకాలంలో తగిన చికిత్స పొందేలా వీలు కల్పిస్తుందని డాక్టర్. జి. ఎస్. రావు , తెలియజేసారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్. వి. నాగార్జున మాటూరు , మాట్లాడుతూ.. "లంగ్ నోడ్యూల్ (3 సెం.మీ కంటే తక్కువ చిన్న, గుండ్రని గాయాలు) ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క ప్రారంభ రేడియోలాజిక్ సూచికలు అయినప్పటికీ, అవి ఛాతీ ఎక్స్-కిరణాలలో గుర్తించడం సవాలుగా ఉండవచ్చు లేదా రొటీన్ హాస్పిటల్ వర్క్ ఫ్లోస్ లో దాని ప్రాధాన్యతను కోల్పోవచ్చు. ఈ ఆలస్యమే రోగ నిర్ధారణకు దారితీస్తుందని అన్నారు. ఈ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) ఆధారిత లంగ్ నోడ్యూల్ క్లినిక్ లో ఫలితాలను సకాలంలో గుర్తించడం, రిస్క్ స్ట్రాటిఫికేషన్ మరియు స్ట్రక్చర్డ్ ఫాలో-అప్ని నిర్ధారించడానికి ఇమేజింగ్, కేర్ పాత్వే అంతటా అధునాతన %ూ×%- ఎనేబుల్డ్ సిస్టమ్ ఏకీకృతం చేయబడింది. అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) ఆధారిత లంగ్ నోడ్యూల్ క్లినిక్ అమలు చేసినప్పటి నుండి, %ూ×% వ్యవస్థ 17,000 ఛాతీ ఎక్స్-కిరణాలను విశ్లేషించింది, 960 ఊపిరితిత్తుల నోడ్యూల్స్ ను గుర్తించింది, వాటిలో 136 మంది పేషెంట్స్ హై-రిస్క్ వర్గీకరించబడ్డారు. %జు% స్కాన్లు మరియు వివరణాత్మక పల్మోనాలజీ సమీక్ష కోసం మొత్తం 77 మంది రోగులు వేగంగా ట్రాక్ చేయబడ్డారు. క్షయవ్యాధి, సార్కోయిడోసిస్ మరియు లింఫోమా వంటి ఇతర ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులను నిర్ధారించినట్లు ప్రారంభ పరిశోధనలు ఉన్నయన్నారు.







ఊపిరితిత్తుల నోడ్యూల్స్ క్షయ, సార్కోయిడోసిస్, లింఫోమాస్ వంటి పరిస్థితుల వల్ల కూడా సంభవించవచ్చు కాబట్టి, ఖచ్చితమైన రోగ నిర్ధారణ చాలా ముఖ్యం. యశోద హాస్పిటల్స్ లోని ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ బృందం రేడియల్ ఎండోబ్రోన్కియల్ అల్ట్రాసోనోగ్రఫీ, నావిగేషనల్ బ్రోంకోస్కోపీ మరియు కోన్-బీమ్ %జు%-గైడెడ్ శాంప్లింగ్ వంటి అత్యాధునిక సాధనాలను ఉపయోగించి చిన్న గాయాలను కూడా ఖచ్చితంగా బయాప్సీ మరియు నిర్ధారించడానికి ఉపయోగిస్తుంది. ఈ %ూ×%- మద్దతు గల, సాంకేతికత-ఆధారిత విధానం ఊపిరితిత్తుల క్యాన్సర్లను మాత్రమే కాకుండా ఇతర సాధారణ ఊపిరితిత్తుల వ్యాధులను కూడా ముందస్తుగా గుర్తించడానికి వీలు కల్పిస్తుంది, రోగులు సకాలంలో తగిన చికిత్స పొందేలా సహాయపడుతుందని" డాక్టర్. వి. నాగార్జున మాటూరు , తెలిపారు.

# సేవా మార్గాన్ని ఆచరించి.. బోధించిన సత్యసాయి

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సత్యసాయి సేవా మార్గాన్ని ఆచరించి.. బోధించి.. కొన్ని కోట్ల మందిని ప్రభావితం చేసారని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో గల భగవాన్ శ్రీ సత్య సాయి మందిర ప్రాంగణం నందు శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100 వ జన్మదినం వేడుకల్లో భాగంగా మహా నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా సేవలను గుర్తుచేసుకున్నారు. మానవ రూపంలోని దేవుడు సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం గొప్ప గౌరవంగా ఉందని, మానవ సేవ మాధవ సేవ బోధించడమే కాకుండా సంపూర్ణంగా నమ్మి విశ్వసించారన్నారు. సత్య సాయిబాబా ఆలోచనలను, వారు అనుసరించిన విధానాలను ప్రజలకు చేరవేయడానికి మన వంతు బాధ్యతగా కృషి చేయాలని తెలియచేసారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయని, అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు ఇదే బాబా నినాదమని, ఆయన బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తుందన్నారు. సత్య సాయిబాబా మన మధ్యన లేకపోయినా వారిచ్చిన స్ఫూర్తి, భావన నిర్వాహకుల అందరిలో కనిపిస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు కూడా చేయలేని సేవలను బాబా, వారి ట్రస్టు ద్వారా చేసి చూపించారన్నారు. ముఖ్యంగా ప్రతి వారూ చదువుకోవాలని ప్రభుత్వాలతో పోటీ పడి కేజీ టు పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. విద్య, వైద్య, తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఎంతో కృషి చేశారని, జీవితంలో చివరి దశలో మరణం తప్ప వేరే మార్గం లేదని అనుకున్న దశలో ఎంతో మందిని బతికించి దేవుడిగా కొలువబడుతున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు, నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, మాధవరం గోపాల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సహాయకులు లేకుండా నడుస్తున్న బడి బస్సులు

**డ్రైవర్ ఎంత "ముఖ్యమో సహాయకుడు కూడా అంతే ముఖ్యం**

**ప్రమాదం జరిగినప్పుడు మాత్రం అధికారులు హడావుడి ?**



**కోదాడ (నినాదం):** కోదాడ లో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో నడుస్తున్న బస్సులకు సహాయకు(క్లీనర్) లు లేకుండా గ్రామాలలో నడిపిస్తున్నారు దీని వలన చిన్న పిల్లలు బస్సును ఎక్కేటప్పుడు" దిగేటప్పుడు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. ప్రతి బస్సుకు డ్రైవర్ ఎంత "ముఖ్యమో సహాయకుడు కూడా అంతే ముఖ్యం అని నిబంధనలు ఉన్న పాఠశాల యజమాన్యాలు ఈ విషయాన్ని పట్టించుకోకుండా వారి యొక్క ఖర్చులను మిగిల్చుకోవడానికి అనగా కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల ప్రాణాలతోని చెలగాటమాడుగుతున్నారని వాదనలు వ్యక్తమవుతున్నా యి. అయితే రవాణా శాఖ అధికారులు సహాయకులను నియమించు కోవాలని, నిబంధనలు ఉన్న వారిని నియమించ కుండా, అడిగినప్పుడు మాత్రం చూపించుకు నేందుకు కొంతమందిని మాత్రమే పాఠశాలల యజమాన్యాలు నియమించుకొని కాలంవెల్లదీస్తూన్నారు. ఏదైనా బస్సు ప్రమాదం జరిగినప్పుడు మాత్రం అధికారులు హడావుడి చేస్తూ మిగతా రోజులలో కన్నెత్తి చూపకుండా చూసి, చూడనట్లు వ్యవహరించడం వెనుక అంతర్యంఏమిటని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు...

**అప్పు చేసి చదివిస్తున్న తల్లిదండ్రులు...**

పేదవారైనా సరే తమ పిల్లలను మంచి చదువులు చదివించాలనే ఉద్దేశంలో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతున్నారు. వారి జేబులను ఖాళీ చేస్తున్నాయి. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం విద్యా వ్యాపారంగా మారింది. వీధికొక ప్రైవేట్ పాఠశాల ఏర్పాటు ఫీజులను దండుకుంటుంది. ఒక కోదాడ నియోజకవర్గం లోని 65 నుండి 70 వరకు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయంటే ప్రైవేట్ విద్యా వ్యాపారంగా ఏ విధంగా మారిందో అర్థమవుతుంది.టెక్నో, గ్రామర్, మోడల్, కాన్సెప్ట్ వంటి తోకపేర్లు తగిలించుకుని ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఏటా 20-30 శాతం ఫీజులు పెంచుతున్నా ప్రభుత్వం కానీ.. అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ తల్లిదండ్రులు కూడా అధిక వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి ఫీజులు కడుతున్నారు. కానీ పాఠశాల యాజమాన్యాలు డబ్బులు మిగిల్చుకునేందుకు సహాయకు(క్లీనర్) ఏర్పాటు చేయటం లేదు... ఇటీవల సోషల్ మీడియాలో విద్యార్థులు బస్సు దిగే క్రమంలో ప్రమాదాలు సంభవించి మరణించిన సంఘటనలు జరుగుతుండడంతో తల్లిదండ్రులు మరింత భయాందోళనకు గురవుతున్నారు.

**టాటా ఏస్ తో విద్యార్థులను తరలిస్తున్నారు.**

నియోజకవర్గ వ్యాప్తంగా అధిక శాతం మండలాల నుండి విద్యార్థులు కోదాడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకే చదివేందుకు వస్తున్నారు. ప్రైవేటు ప్రైమర్ పాఠశాలలో పూర్తిగా టాటా ఏస్ వాహనాలతోనే విద్యారులను పరిమితికి మించి ఎక్కించుకొని, నడిపిస్తున్నారు. ఈ విషయం లో రవాణ శాఖ అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి నడుస్తున్న ఈ తతంగాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు మేల్కొని పాఠశాల బస్సుల పైన శ్రద్ధ పెట్టి విద్యార్థుల కు కనీస సౌకర్యాలు కల్పించే విధంగా అలాగే ఏదైనా ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు సామాజికవర్గ అభివృద్ధికి కృషి చేస్తుంది

**పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**





**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు బిడ్డలను పిసిసి స్థాయికి చేర్చిందని, మున్నూరు కాపులపై కాంగ్రెస్కు అనుబంధం ఎనలేనిదని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, నిజామాబాద్ తొలి మేయర్ ధర్మపురి సంజయ్ పదవి స్వీకార ప్రమాణస్వీకార కార్యక్రమానికి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ప్రకటించిన డీసీసీ కమిటీల్లో 16 మంది బీసీ నేతలకు చోటు కల్పించడం మా ప్రభుత్వ బీసీ సంకల్పానికి నిదర్శనమన్నారు. కులభిమానం తప్పు కాదు, కానీ కులపిచ్చి ఉండకూడదని, బీసీలు 56 శాతం ఉన్నారనే విషయాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దన్నారు. బీసీల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పనిచేస్తున్నామని, బీసీలు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివృద్ధిని ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నేను పిసిసి అధ్యక్షుడిని అవుతానని నా గురువు స్వర్గీయ శ్రీనివాస్ ఓ జర్నలిస్టుతో మాట్లాడుతూ నమ్మకం వ్యక్తం చేసిన మాటలు నన్ను మరింత బాధ్యతతో నడిపిస్తున్నాయని గుర్తు చేశారు. డీ శ్రీనివాస్ నాకు రాజకీయ గురువు ఆయన మరణం ఆశ్చర్యకరమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.రాజకీయ ఓనమాలు నేర్పిన వ్యక్తి, ఎలక్షన్లో ఓడినప్పుడూ నాకు బాసటగా నిలిచిన మా గురువు దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. డి.శ్రీనివాస్ ని గుర్తుకు తెచ్చారనీ ఖమ్మం నుండి ఒక నాయకుడు ఫోన్ చేసి అభినందించినట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్రంలో 17 డీసీసీ పదవులను బీసీలకు ఇచ్చాము,75 శాతం బీసీ ఎస్టీ ఎస్సీలకు ఇచ్చామమని తెలిపారు. కాంగ్రెస్ చేపట్టిన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ దేశ చరిత్రలో నిలిచిపోతుందని, బీసీలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, బీసీ కులాలన్నీ ఏకతాటిపైకి రావాలి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు సామాజికవర్గ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు తెస్తాం : ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు తెస్తామని, ఇందు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తామని ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ ప్రజల మనిషి అని, పిల్లల భవిష్యత్ కోసం సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారన్నారు. త్వరలోనే ఫీజు రీ యంబర్స్ మెంట్ నిధులు విడుదల చేస్తామని,కాంగ్రెస్ తోనే అబివృద్ధి సాధ్యమన్నారు. కొత్త కాలేజీలు ఏర్పాటు మాతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ఈరావత్రి అనిల్,అన్వేష్ రెడ్డి, తాహెర్ బిన్, వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మహదేవపురం రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళనం

**వేడుకల్లో సాంస్కృతిక వేడుకలు, సహపంతి భోజనాలు.**





**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ మహదేవపురం కాలనీ బ్రైట్ విల్లే స్కూల్ గ్రౌండ్ లో మహదేవపురం రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పగడి శంకర్ రెడ్డి,పగడి మహేంద్ర రెడ్డి, దండుముల్ల ఇంద్రసేనా రెడ్డి,సంజీవ రెడ్డి,సిద్ధనోళ్ల,సంజీవ రెడ్డి,పున్నా రెడ్డి,బొంగునూరి కిషోర్ రెడ్డి,కరుమురి వెంకట్ రెడ్డి,వై ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు సామాజికంగా ఆత్మీయతను పంచుకొనుటకు, ఒకరినొకరు కలుసుకోవడానికి, స్నేహ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మహిళలు సాంస్కృతిక వేడుకలను ఎంతో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనం లో కార్యక్రమానికి హాజరైన వారందరూ ఆత్మీయంగా చేపట్టి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా కె. వెంకటరెడ్డి,గౌరవ సలహాదారులుగా వై. యాదగిరి రెడ్డి,డి. నాగేశ్వర్ రెడ్డి,సి. రాజేందర్ రెడ్డి, ఎస్. సంజీవ రెడ్డి ఈ. ప్రభాకర్ రెడ్డి ,ప్రెసిడెంట్ గా,డి. జగదీశ్వర్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్లుగా ,బి. నరేందర్ రెడ్డి, జి. కిష్టారెడ్డి వి. రమణ రెడ్డి, కె. సందేశ్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా పి. రామచంద్ర రెడ్డి ,ట్రెజరర్ గా,డి మహేశ్వర్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలుగా,పి. వెంకట్ రెడ్డి, జి. దేవేందర్ రెడ్డి, పి. రామకృష్ణారెడ్డి ఎస్ వి సురేష్ రెడ్డి,కమిటీ సభ్యులుగా,డి. మల్లారెడ్డి, కే. రవీందర్ రెడ్డి, వి. భూపాల్ రెడ్డి, వై. శ్యామ్ సుందర్ రెడ్డి, ఎం. వెంకట్ రెడ్డి, వి. వెంకట్ రెడ్డి, ఏ. వెంకట నారాయణ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. నరేందర్ రెడ్డి. ఎం. నర్సీ రెడ్డి.కుటుంబ సభ్యులు, మహిళలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**: పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృ శ్రీ నగర్ కాలనీలో గల బిష్మ డాక్టర్ అకాడమీ నీట్ లాంగ్ టర్మ్ సక్సెస్ మీట్ లో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిష్మ డాక్టర్ అకాడమీ సక్సెస్ మీట్ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ కావాలనే ప్రతి విద్యార్థి ఆశయానికి అనుకూలంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే బిష్మ అకాడమీ లక్ష్యమని అన్నారు. ఇక్కడ చదువుకొని నీట్ లో మంచి ర్యాంక్ సాధించి ప్రభుత్వ మెడికల్ కళశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదివి, మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని మంచి డాక్టర్ గా పేద ప్రజలకు సేవా చేయాలని, మంచి క్రమ శిక్షణ, సడలని పట్టుదలతో ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులకు, సంజంకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావూరి అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ తాలూకా నాకు పునర్జన్మనిచ్చింది

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి నిలుద్దాం**

**బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**




**కాగజ్ నగర్ నవంబర్ 23(నినాదం) :** నాకు అలంపూర్ జన్మనిస్తే, సిర్పూర్ తాలూకా పునర్జన్మనిచ్చిందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారుఅయన పుట్టిన రోజు సందర్భంగా కోసిని గ్రామంలో నివాసం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిర్పూర్ తాలూకా అభివృద్ధి కోసం, సిర్పూర్ ప్రజల బతుకులు బాగు చేయడం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి కష్టపడి పనిచేస్తానని తెలిపారు. సిర్పూర్ ప్రజల ప్రేమ ఆప్యాయత గొప్పదన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలు ఓటేసి గెలిపిస్తే,సిర్పూర్ ను ఆదర్శ అసెంబ్లీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారి మెజార్టీతో గెలవడమే నాకు సిర్పూర్ ప్రజలు బహుమానం అని తేల్చిచెప్పారు.కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బుద్ది చెప్పాలన్నారు. పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో సుమారు 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు,సీనియర్ నాయకులు అర్షద్ హుస్సేన్, కొంగ సత్యనారాయణ,సలీం,బసార్కర్ విశ్వనాథ్,పెద్దపల్లి కిషన్ రావు,యూత్ నాయకులు కాశిపాక రాజు,ముస్తాఫిజ్,జాక్,మినాజ్,మహిళ కన్వీనర్ లలిత,కమల,వరలక్ష్మి,అన్ని మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలి

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటేనే విజయ మార్గం





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం):** ఉన్నత స్థానాలు సాధించి, ఇతరు లకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి విద్యార్థి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపుని చ్చారు. ఎస్.ఆర్ & బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివా రం నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యా ర్థులు చేసిన అద్భుత నృత్య, సాం స్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ అభినందించారు. 20 లక్షలకు పైగా యువత సభ్యత్వంతో పనిచేస్తున్న సంస్థగా ఎన్.సి.సి. దేశ సేవాభావం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం వంటి అనేక జీవన నైపుణ్యాలను నేర్పి స్తుందన్నారు.వైఫల్యాలు జీవితం లో భాగమేనని, కానీ వాటి నుంచి పాఠాలు నేర్చుకున్నవారే విజయం సాధిస్తారని కలెక్టర్ అన్నారు.విజ యమే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తే ఫలితాలు సహజంగానే వస్తాయి. మనం చేసే ప్రతి పనికి 100 శాతం శ్రమ పెట్టాలని విద్యార్థులకు సూచించారు.తన స్వీయ ప్రయా ణాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ ఐఏఎస్ కావాలన్న లక్ష్యాన్ని ఐదో ప్రయత్నంలో సాధించానని, నాలు గు సార్లు వైఫల్యం వచ్చినా నిరు త్సాహ చెందకుండా తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగ డం వల్లే ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచానని తెలిపారు 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ముం దుకు సాగుతోందని, యువత సమయాన్ని సద్వినియోగం చేసు కుంటే దేశానికి, తమ భవిష్యత్తుకు గొప్ప ఫలితాలు సాధించగలరని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ ఎంచు కున్న రంగంలో నిష్ణాతులుగా ఎద గాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. క మాండెంట్ నవీన్ యాదవ్, ఎస్.కె. భద్ర, విద్యాసంస్థల ప్రతినిధులు రవిమారుతి, పార్వతీ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## ఒలింపిక్స్‌లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలి

### జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్వాములు



**కల్వకుర్తి, నవంబర్ 23 (నినాదం) :** నాగర్‌కర్నూల్ జిల్లా క్రీడాకారులు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్న నాగర్ కర్నూలు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన క్రాస్ కంట్రీ పోటీల్లో జిల్లాలోని 27 మండలాల నుండి సుమారు 150 మంది బాలురు, బాలికలు 2 కిమీ, 4 కిమీ, 6 కిమీ, 8 కిమీ, 10 కిమీ విభాగాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బంగారు, వెండి, కాంస్య పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులు మానసిక, శారీరక, మేధో పరమైన అభివృద్ధి సాధిస్తారని, అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని చెప్పారు. జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు వచ్చే జనవరి 4న హైదరాబాద్‌లోని జిఎంసి బలయోగి మెయిన్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగబోయే 11వ తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్స్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి యాదవ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రసాద్, కోచ్‌లు మరియు డైరెక్టర్లు మల్లేశ్, జ్యోతి, అరుణ, జాఫర్, జోన్నీ శ్రీనివాస్, చంద్రశేఖర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్ష



**కల్వకుర్తి, నవంబర్ 23 (నినాదం) :**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొత్తం 747 మందికి గానూ 706 మంది విద్యార్థులు హాజరయ్యారు. 41 మంది గైర్హాజరయ్యారు. జడ్పీ హైస్కూల్ బాలుర, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# మోడీ నిరంకుశ వైఖరిని ఖండిస్తున్న సీఐటీయూ

## లేబర్ కోడ్లు రద్దు చేసేదాకా పోరాడుతాం

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు




**కల్వకుర్తి, నవంబర్ 23 (నినాదం) :** మోడీ ప్రభుత్వం నిరంకుశగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి నవంబర్ 21 నుంచి అమలు చేయటానికి పూనుకోవడంతో ఇది కార్మిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతోందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో మోడి నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు నుంచి ఎన్నో త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని దినం, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కులను పోరాడి సాధించుకున్న ఈ హక్కులను స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా కార్మికుల హక్కులకు ఆటంకం కలిగించలేదన్నారు. కేంద్రంలో అధికారం లో ఉన్న మోడి ప్రభుత్వం కార్మికులపై మెడపై కత్తి పెట్టి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరించడం దారుణమన్నారు. దేశంలో సంపద సృష్టిస్తున్నది నూటికి 90 శాతం ఉన్న అసంఘటిత రంగం కార్మికులే అన్నారు. లేబర్ కోడల వల్ల దేశ సంపద పెరుగుతుందని 2047 నాటికి ప్రపంచ దేశాలలో కెల్లా అత్యంత సంపద కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని మోడీ తప్పుడు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. లేబర్ కోడుల వల్ల కార్మికులకు ఉన్న హక్కులు కోల్పోయి కాంట్రాక్టు వ్యవస్థ ఇంకా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 300 మంది కంటే తక్కువ కార్మికులు ఉన్న పరిశ్రమలలో కార్మికులను తొలగించే విధంగా చట్టాలు చేయడం బాధాకరమైన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, వేతనం సరిపోకపోతే సమ్మె చేసే హక్కు లాంటివి లేకుండా అభద్రత లోకి కార్మిక వర్గం నెట్టబడతారని అన్నారు. పార్లమెంట్లో సంఖ్యాబలం ఉందని గత ఐదు సంవత్సరాల క్రితం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను రూపొందించి, అమల్లోకి తేవాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలను సిఐటియు ఐక్యం చేసిందన్నారు. సిఐటియు పోరాటాల వల్ల ఐదు సంవత్సరాలు ఆగిన ప్రభుత్వం నేడు బీహార్ ఎన్నికల అనంతరం లేబర్ కోడులను అమలు చేయటానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజాస్వామికవాదులు, కార్మిక సంఘాలు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయి వరకు పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కల్వకుర్తి మండల కార్యదర్శి బాలయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాలిడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, యాదయ్య, కేవీపీఎస్ నాయకులు చంద్రయ్య, సిఐటియు నాయకులు బీరయ్య, నరేష్, కృష్ణ, బాలస్వామి, మల్లేష్ బీసీ సంఘం నాయకులు పెద్దయ్య యాదవ్, అంజయ్య గౌడ్, సామాజిక ఉద్యమ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి

## 25న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నవీన్ రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 23(నినాదం):** రానున్న పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) సత్తా చాటాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, పుటాని తండా శాఖ కార్యదర్శి, గుగులోతు హరి, అన్నారు. ఆదివారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం పుటాన్ తండా గ్రామంలో ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ సామినేని రామారావు హత్య నిందితులను తెల్చేంతవరకు సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రామారావు హత్య నిందితులను వదిలి కుటుంబ బాధితులను విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేయటం సమంజసం కాదన్నారు. 25న జరిగే ఖమ్మం కలెక్టరేట్ ముట్టడికి మండలం నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...సిపిఐ(ఎం) నేత సామినేని రామారావు హత్య దోషులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని,డిమాండ్ చేస్తూ ఈనెల 25న ఖమ్మంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేయనున్నట్లు తెలిపారు.రామారావు హత్య జరిగి 23 రోజులు అయిన వారు నేరస్తులను పట్టుకోవడంలో పోలీసులు వైఫల్యం చెందారన్నారు. రామారావు హత్య కేసును పక్కదారి పట్టించేందుకు పోలీసులు కావాలనే జాప్యం చేస్తున్నారని వారు మండిపడ్డారు. రామారావు హత్య నిందితులను అరెస్టు చేసేంతవరకు సిపిఐఎం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు, భానోతు నాగేశ్వరరావు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు, గుగలోతు కుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### సీఐటీయూ హవేలి కమిటీ నిరసన




**ఖమ్మం, నవంబర్ 23(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు, పిన్నింటి రమ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ అనేక ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను హరించివేసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం బిజెపి కార్మిక వ్యతిరేక నియంతృత్వ పోకడలకు నిదర్శనం అని వారు విమర్శించారు. కార్మిక సంఘాలతో చర్చలు జరుపకుండా, నిపుణుల సలహాలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలు చేయడం కార్మికులు సహించే ప్రసక్తే లేదని భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించి ఈ చట్టాలు రద్దు అయ్యే వరకు పోరాడుతామని అన్నారు. ఈ చట్టాల వలన కార్మికులు తమ హక్కులను కోల్పోతారని ముఖ్యంగా పని గంటల పెరగడం, సమ్మె చేసే హక్కును కోల్పోవడం, పని భద్రత లేకపోవడం, యజమానులతో బేరసారాలు ఆడే శక్తిని కోల్పోవడం, సామాజిక భద్రత అందని ద్రాక్ష లాగే మిగిలిపోతుంది అని, ఇది ముమ్మాటికి కార్మికుల పోరాట శక్తిని కృంగదీసి వారిని లొంగదీసుకునే దొడ్డిదారి ప్రయత్నంగా మాత్రమే కనబడుతుందని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ముఖ్యంగా మహిళ కార్మికులు తమ సాధికారతను కోల్పోతారని, వెంటనే ఈ లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోకపోతే భవిష్యత్తు ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు, మండల కన్వీనర్ గాలి అంజయ్య, కర్ల వీరస్వామి, వేదగిరి ముర హరి, గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, తాత తిలక్నాథ్, భూక్య వెంకటేశ్వర్లు, హనుమంతరావు, మంద విజయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**ఖమ్మం, నవంబర్ 23(నినాదం):** ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య చిన్నయ్య నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్క చెల్లెల్లు ఆడపడుచులు అందరిని అడిగి ఇందిరమ్మ చీర క్వాలిటీ ఎలా ఉంది అని తెలుసుకోవడం జరిగింది ఆడపడుచులందరూ ఇందిరమ్మ చీరను చూసి చాలా బాగుంది ఈ పట్టు చీరను కట్టుకొని ఎలాంటి శుభకార్యాలకు వెళ్లొచ్చు .ఇది మా అమ్మగారింటి నుంచి పంపిన పట్టుచీర లెక్క ఉందని చెప్పి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొర్లబోడు తండా గ్రామ పెద్దలు ముఖ్యంగా ఆడపడుచులందరూ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**ఖమ్మం, నవంబర్ 23(నినాదం):** ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం పుటానితండ గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ ద్వారా మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల నాయకులు, బానోతు నాగేశ్వరరావు, గుగలోతు కుమార్, చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు, చెక్కులలో పుటాని తండా గ్రామానికి చెందిన అజ్మీర బుజ్జి, బానోత్ కిషన్ మంగ్య తండా గ్రామపంచాయతీకి చెందిన గుగలోతు సిరి, బానోతు రవి, 5మందికి మొత్తం ఒక లక్ష 6, వేల 5 వందలరూపాయలు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి, గుగులోతు హరి, గ్రామ నాయకులు అజ్మీర మాంగి, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

## టీఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దారువత్ రాములు




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం):** ప్రస్తుతం ఇన్ సర్వీస్‌లో ఉన్న సీని యర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు రా ష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.టీఎన్జీవో భవనంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్టిఎఫ్ కౌన్సిల్ సమావేశం లో అయన మాట్లాడుతూ,2010కు ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులు సర్వీస్‌లో కొన సాగాలన్నా, ప్రమోషన్లు పొందాల న్నా టెట్ క్వాలిఫై కావాలనడం అసమంజసమని పేర్కొన్నారు. గతంలోని డీఎస్సీ నోటిఫికేషన్లలో సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని గుర్తుచేశారు. 20%-%30 సంవత్సరాల సర్వీస్ ఉన్న సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పు డు టెట్‌కు హాజరు కావాల్సిందిగా ఒత్తిడి చేయడం అన్యాయమని అన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్సీటీఈ నిబంధ నలను సవరించి సీనియర్లకు ఉప శమనం కల్పించాలని డిమాం డ్ చేశారు.ఈ సమావేశంలో మట్టా శ్రీనివాసరావు, సింగారపు వేణు, గట్టిగుండ్ల దుర్గయ్య, కర్నె సంపత్ కుమార్, బి. వీరేంద్ర, మందుల బిక్షం, సుంచు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## యువత సమాజసేవలో ముందుండాలి



**మహేశ్వరం నవంబర్ 23 (నినాదం):** సమాజ సేవలో యువత ముందుండాలని సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా ఘుజవుద్దీన్ అన్నారు. చంద్రయన్న గుట్ట నియోజకవర్గంలో సంతోష్ నగర్, కంచన్ బాగ్ డివిజన్ పరిధిలోని మిధని ఎక్స్ రోడ్ పిసల బండ ఎం.కె క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ మంత్లీ కమిటీ సభ్యుల పరిచయాల సమావేశంలో ఆదివారం పీస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. శాంతి భద్రతతో రానున్న పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా. ఉత్సవాలకు పీస్ కమిటీ సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజ సేవలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బజాజ్ అహ్మద్ ఖాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రిజ్వాన్, రహిమాన్, ఆసిఫుద్దిన్, మలక్ పేట్ ఇన్ చార్జి నసీరుద్దీన్ అహ్మద్, సయ్యద్ అజాజ్ అహ్మద్ ఖాద్రీ ప్రధాన కార్యదర్శి సౌత్ ఈస్ట్ జోన్, మహ్మద్ రిజ్వాన్ సంయుక్త కార్యదర్శి సౌత్ ఈస్ట్ జోన్ మహ్మద్ ఖాజా నసీరుద్దీన్, మొహమ్మద్ అబ్దుల్ బషీర్, సుభాష్ కుమార్, నిషాత్ మేడమ్, మసరత్ మేడమ్, అన్వర్ హుస్సేన్, మహ్మద్ షేక్ అబ్దుల్ రెహమాన్, మహ్మద్ ఉస్మాన్, రహీముద్దీన్, ముజ్తబా అబేది, శ్రీకాన్, లక్ష్మణ్ రావు, యూసుఫ్, ముజ్తాబా అబేది, ముజ్లా కుర్సే సంతోష్ నగర్ మదన్నపేట్ ఐ ఎస్ సదన్ డివిజన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, పీస్ కమిటీ సౌత్ ఈస్ట్ ఆల్ జోన్స్ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, అభిమానులు, పెద్దలు మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల అనేది భక్తులు ధరించే ఒక ఆధ్యాత్మిక చిహ్నం

### రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అయ్యప్ప మాల అనేది భక్తులు ధరించే ఒక ఆధ్యాత్మిక చిహ్నమని, అయ్యప్ప మాల ధరించడం అంటే స్వయంగా ఆ పరమాత్మకీ మనకి అభేదాన్ని పాటించడమేనని రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ లింగంపల్లి, మసీద్ బండ హనుమాన్ ఆలయం వద్ద, చందానగర్ వేముకుంటలో, గచ్చిబౌలి గోపనపల్లి గ్రామంలో, రాయదుర్గం వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవ కార్యక్రమాలలో సన్నిహితులు, శ్రేయోభిలాషుల ఆహ్వానం మేరకు బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప సన్నిధికి చేరాలంటే, ఆ మాల మేడలో వేసుకోవాలంటే, నియమాల మాలని అనుసరించాల్సిందేనని, అలా అనుసరించినవారిని వెన్నంటే ఉంటానన్నది ఆ అయ్యప్ప మాట అని తెలిపారు.

# ఘనంగా ప్రజానాట్య మండలి మహాసభలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం):** నిజామాబాద్ జిల్లా ప్రజానాట్య మండలి 10 వ జిల్లా మహాసభలు నగరంలోని న్యూ అంబేద్కర్ భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ మాట్లాడుతూ కళాకారులు తన జీవితాన్ని ప్రజలకోసం దారబోసినారని, తమ కోసం కాకుండా సమాజ అభివృద్ధి కోసం వారు పాటుపడ్డారాన్నారు. అలాంటి కళాకారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏ పథకాలు తీసుకువచ్చిన అమలు చేయడంలో ప్రచారం చేయడంలో కళాకారులు ముందున్నారని కానీ కళాకారులను ప్రభుత్వాలు ప్రభుత్వాలు ఎప్పుడు తమ బందీలుగా ఉండాలని చూస్తున్నాయన్నారు.ప్రజల కోసం పనిచేసే కళాకారులు ఎప్పుడు సమాజాభివృద్ధి కోసం తప్ప గడులు వద్ద బందీగా ఉండరన్నారు. దేశ స్వాతంత్రం కోసమైనా తెలంగాణ సాయుధ పోరాటంలో నైనా మలిదశ ఉద్యమంలో అయినా కళాకారులు పాత్ర మూలంగానే సమాజంలో ఎన్నో మార్పులు వచ్చినాయని అటువంటి కలలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయాని దీనిని ప్రజానాట్యమండలి ఈ విధానాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. అందుకనే రాష్ట్రవ్యాప్తంగా కళాకారులను చైతన్యవంతం చేస్తూ రాష్ట్ర మహాసభలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలో కళాకారుల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వ విధానాల రూపొందించాలని డిమాండ్ చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లా కళా కళాభివృద్ధిలో ప్రజల చైతన్యవనలో ఎన్నో పోరాటాలు నిర్వహించిందని, దాశరథి వంటి వారు ఈ జిల్లా జైలు గోడల మధ్య నుండి తన గళం వినిపించారని, వారి చైతన్య స్ఫూర్తితోనే మరెన్నో పోరాటాలు కూడా ఈ జిల్లాలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, జిల్లా కార్యదర్శి సిరపలింగం రెడ్డి, రాజయ్య, నర్సారెడ్డి, మల్లన్న, పోశెట్టి, డాక్టర్ భరత్, ఇందూర్ యువత సాయిబాబా, పెద్ది వెంకట్ రాములు, సుదర్శన్, సాయిరెడ్డి , విజయ్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.


# నగేష్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 24 (నినాదం):** నిజామాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన కాటిపల్లి నగేష్ రెడ్డి ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సన్మానించారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తన నివాసంలో నగేష్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తలకు అండగా ఉండాలని అన్నారు.

# వికారాబాద్ డిసిసిగా ధారసింగ్

## అలిగిన అర్థ




**వికారాబాద్, నవంబర్ 23(నినాదం):** అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ అధికమైన నేపథ్యంలో పోటీ పడుతున్న వారిని ప్రక్కన పెట్టి చాలకాలంగా పార్టీలో ఉంటూ సేవలంధించిన పెద్దేముల్ మండలానికి చెందిన ధారసింగ్ ను పదవి అలంకరించింది దీంతో పూర్తి భరోసాతో ఉన్న పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ అర్థ సుధాకర్ రెడ్డి అలాకాపానుపు ఎక్కడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశ మైయింది. దీంతో బడా నాయకులు బిజిగించే పనిలో ఉన్నారు. పార్టీకి అన్ని తానై నడిపించిన నన్ను ప్రక్కన పెట్టడం ఎంత వరకు సమంజసమని ఆయన పార్టీ అధిష్టానంను ప్రశ్నించారు. సేవలకు తగిన గుర్తింపు లేనప్పుడు పార్టీ కు గుడ్ బై చెప్పడమే తరువాయి అంటూ ఆయన బిస్మించుకుని కూర్చున తరుణంలో పెద్ద నాయకులు ప్రస్తుతం ఆయనను భుజ్జగిస్తున్నారు. ప్రస్తుతం డి సి సి పదవిని పొందిన ధారసింగ్ సహితం పార్టీలో చాల కాలంగా సేవలంధించిన ఘనత ఉన్నదని ఈ నేపథ్యంలో నే ఎస్టీ సామాజిక వర్గానికి పెద్ద పీటవేస్తూ డి సి సి పదవిని ఆయనకు ఇవ్వడం జరిగినట్లు తెలుస్తోంది. ఆయన ఆయా పార్టీ పదవులతో పాటు సర్పంచ్ గా రెండు సార్లు ఎం పి టి సిగా, పి ఏ సి ఎస్ చర్మన్ గా, జడ్పిటిసీగా పదవులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలు గుర్తించిన అధిష్టానం జిల్లా భాధ్యతలను అప్పగించింది. అయితే ఆయనకు అందరు సహకరిస్తారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# మనిషిరూపంలో ఉన్న దేవుడు సత్యసాయి

## సీఎం చంద్రబాబు

**పుట్టపర్తి(నినాదం):** పుట్టపర్తి శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ ఆడిటోరియంలో శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఈ ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన నింపిన శక్తి అందరిలోనూ ఉంటుందని అన్నారు. సరిగ్గా వందేళ్ల క్రితం ఈ పుణ్యభూమిపై ఒక గొప్ప లక్ష్యం కోసం సత్యసాయి బాబా అవతరించారని తెలిపారు. చిన్నతనం నుంచే ఎన్నో కోట్ల మందిని ప్రభావితం చేశారని అన్నారు. మానవరూపంలో మనం చూసిన దైవస్వరూపమే సత్యసాయి బాబా అని కొనియాడారు. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారని గుర్తుచేశారు. అందుకే భగవాన్ సాయి సిద్ధాంతం విశ్వవ్యాప్తమైందని అన్నారు. ప్రేమతత్వమే మానవత్వం.. సమానత్వమే సాయి తత్వమని సత్యసాయి చాటి చెప్పారని పేర్కొన్నారు. సత్యసాయి పుట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తానూ పుట్టడం పూర్వజన్మ సుకృతమని అభివర్ణించారు. సత్యసాయి విద్య, వైద్య, ప్రజావసరాలని తీరుస్తూ.. సేవాభావమే దైవత్వమని నిరూపించారని అన్నారు. సత్యసాయి చూపిన మార్గంలో కోట్లాదిమంది భక్తులు పయనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రజాసేవకు అంకితమైన కోట్లాదిమంది భక్తులు సత్యసాయి ప్రతిరూపాలని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.



# శ్రీశైలం వెళ్లి వస్తుండగా ప్రమాదం..

## నలుగురు దుర్మరణం




**శ్రీశైలం(నినాదం):** ఏపీ శ్రీకాకుళం జిల్లాలో ఆదివారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగివున్న లారీని తుపాను వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడు వద్ద ఈ ప్రమాదం జరిగింది. వేకువ జామున 3గంటల సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీశైలం దర్శనానికి వెళ్లి వెళ్తుండగా సమయంలో ప్రమాదం జరిగింది. మృతులను మధ్యప్రదేశ్‌కు చెందిన సింగ్ పవార్ (63), విజయ్ సింగ్ తోమర్ (65), కుశాల్ సింగ్ (62), సంతోషిబాయి (62)గా గుర్తించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

# టీడీపీ బిగ్ స్కెచ్..


## కదలబోతున్న మరో పీఠం..!



**అమరావతి(నినాదం):** మరో పీఠాన్ని కైవసం చేసుకునే ఆలోచనలో తెలుగుదేశం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. వైఎస్ జగన్ హయాంలో ఎలాగైతే వన్ సైడ్‌గా వ్యవహరించారో అదే వ్యూహంతో అధికార పార్టీ ముందుకు వెళ్తోంది. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ క్వీన్ స్వీప్ చేసిన మేయర్ పీఠాలపై టీడీపీ దృష్టి సారించింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు మేయర్ పీఠాలను కైవసం చేసుకుంది. ఇప్పుడు నెల్లూరు మేయర్ పదవిపై ఫోకస్ పెట్టింది. 2021 కార్పొరేషన్ ఎన్నికల్లో 54 స్థానాలను వైసీపీ క్లీన్‌స్వీప్ చేసింది. మేయర్‌గా ఆ పార్టీ కార్పొరేటర్ స్రవంతి బాధ్యతలు చేపట్టారు. అయితే సోమవారంతో ఆమె పాలనకు నాలుగేళ్లు పూర్తి అవుతోంది. దీంతో స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతోంది. వైసీపీ గెలిచిన 54 స్థానాల్లో 43 మంది కార్పొరేటర్లు టీడీపీకి మద్దతిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ పీఠాన్ని సైతం దక్కించేందుకు అధికార పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. ఈ మేరకు కసరత్తులు చేస్తున్నారు. త్వరలోనే నెల్లూరు పీఠాన్ని దక్కించుకుంటామని దీమాగా చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# భగవాన్ శ్రీసత్యసాయిబాబా సేవామార్గానికి ప్రతిరూపం

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



**అమరావతి(నినాదం):** పుట్టపర్తి శ్రీసత్యసాయిబాబా సేవామార్గానికి ప్రతిరూపంగా నిలిచారని భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. పేద ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారని, మానవసేవే మాధవసేవ అని నమ్మి ఆచరించారని పేర్కొన్నారు. శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తన ప్రేమను ప్రపంచమంతా పంచి లక్షలమందిని సేవామార్గంలో నడిపించి మహనీయుడని ప్రశంసిం చారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా లక్షలమందికి తాగునీరు అందించారని ,తమిళనాడులో తాగునీటి సదుపాయం కల్పించి ప్రజల దాహార్తి తీర్చారని తెలిపారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించి పేదలకు వైద్యమందించారని వెల్లడించారు. దేశ, విదేశాల్లో సత్యసాయిబాబా సిద్ధాంతాలు అమలవుతున్నాయని వివరించారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సత్యసాయిబాబా సేవలను కొనియాడారు. సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచవ్యాప్తమయ్యాయి అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా మార్గానికి ప్రతిరూపంగా నిలిచారన్నారు. పేదలకు నిస్వార్థ సేవలు అందించారన్నారు. మానవసేవే మాధవసేవ అని నమ్మడమే కాకుండా ఆచరించి చూపారన్నారు. ప్రపంచమంతా ప్రేమను పంచిన ప్రేమమూర్తి సత్యసాయిబాబా అని తెలిపారు. లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారన్నారు. సత్యసాయి ట్రస్ట్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో సేవలందిస్తోందన్నారు. తమ సేవల ద్వారా లక్షల మందికి తాగునీరు ఉచితంగా సరఫరా చేసి దాహార్తిని తీర్చారన్నారు. ఎన్నో వైద్యశాలలు స్థాపించి పేదలకు ఉచిత వైద్యం అందిస్తుండడం గొప్ప విషయంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సత్యసాయి పుణ్యభూమి పుట్టపర్తిలో ఒక లక్ష్యం కోసం అవతరించారని తెలిపారు. సత్యసాయిబాబా క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం గురించి బోధనలతో కోట్ల మందిని ప్రభావితం చేశారని వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి, తదితరులు మాట్లాడారు.

# సత్యసాయి ట్రస్ట్ ప్రపంచానికే ఆదర్శం


## వైఎస్ షర్మిల



**అమరావతి(నినాదం):** సత్యసాయి ట్రస్ట్ ప్రపంచానికే ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఆమె నివాళులర్పించారు. ఈ మేరకు షర్మిల మాట్లాడుతూ కోట్లాది భక్తుల ఆరాధ్య దైవం భగవాన్ పుట్టపర్తి సత్యసాయి అని కొనియాడారు. అంతటి మహనీయుడి సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని సూచించారు. "సత్యసాయి ప్రేమతత్వం విశ్వవ్యాప్తం. నిస్వార్థ సేవకు ఆయన నిలువెత్తు రూపం. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ,అహింస, ఇవే బాబా గారు మనకు నేర్పిన జీవన సూత్రాలు. ఎన్నో రాష్ట్రాల ప్రజలకు సురక్షిత మంచినీరు, ఉచిత వైద్యం, విద్య , ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కోట్లాది మంది జీవితాల్లో వెలుగు తీసుకొచ్చిన పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ ప్రపంచానికే ఆదర్శం." అని షర్మిల ట్వీట్ చేశారు.

# చంద్రబాబు బ్రాండ్ వల్లే సాధ్యమైంది

## మంత్రి కొల్లు రవీంద్ర




**అమరావతి(నినాదం):** రాష్ట్రంలో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులతో సీఐఐ సదస్సు, రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ ఏర్పాటు సీఎం చంద్రబాబు వల్లే సాధ్యమైందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రకాకం జిల్లా ఒంగోలులో మైనింగ్ కార్యాలయం భవనానికి శంకుస్థాపన చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. దేశానికి ఆదర్శంగా రాష్ట్ర మైనింగ్ రంగాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు వ్యాపారపరమైన అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్ కోసం చట్టాల్లో మార్పులు చేస్తున్నామని తెలిపారు. మైనింగ్ రంగాన్ని గత ప్రభుత్వం నాశనం చేసిందని, తాము క్రిటికల్స్ మినరల్స్ కోసం ప్రత్యేకమైన పాలసీని రూపొందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# క్రిటికల్ మినరల్స్ కోసం ప్రత్యేక పాలసీ

## మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి(నినాదం):** కూటమి అధికారంలోకి వచ్చాక పాదర్శమైన మైనింగ్ పాలసీని అమలు చేస్తున్నాం. బీచ్ శాండ్ సహా క్రిటికల్ మినరల్స్ విషయంలో ప్రత్యేక పాలసీని తీసుకొస్తున్నాం అని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఒంగోలులో ప్రకాశం జిల్లా మైనింగ్ కార్యాలయం భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనింగ్ రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తానన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్ర మైనింగ్ రంగాన్ని వైయస్ జగన్ నాశనం చేశారన్నారు. బెదిరించి భయపెట్టి నిట్టనిలువునా దోచుకున్నారని ఆరోపించారు. క్వారీ యజమానులను, ఫ్యాక్టరీ యజమానులను బెదిరించి కప్పం కట్టించుకున్నారన్నారు. ఫలితంగా రాష్ట్రంలో మైనింగ్ వ్యవస్థ అస్తవ్యస్తమైందని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర మైనింగ్ రంగాన్ని దేశానికి ఆదర్శంగా మార్చబోతున్నాం అన్నారు. ఇప్పటికే ఉచిత ఇసుకతో పేదలకు అండగా నిలిచామని తెలిపారు.

**13 లక్షల కోట్ల పెట్టుబడులు**

విశాఖలో నిర్వహించిన పారిశ్రామికవేత్తల సదస్సులో రెండు రోజుల్లోనే 13 లక్షల కోట్ల పెట్టుబడి వచ్చాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అది కూటమి ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ కృషి ఫలితంగానే రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం నెలకొంద న్నారు. గత ఐదేళ్లలో సుమారు 10 లక్షల కోట్ల పెట్టుబడులను తరిమేశారన్నారు. ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏపీలో సుమారు రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టి దానికి ముందుకొచ్చిందంటే అది చంద్రబాబు నాయుడు బ్రాండ్ వాల్యూకు నిదర్శనమన్నారు.

**కొత్త పాలసీలు.. చట్టాల్లో మార్పులు**

పెట్టుబడులను ఆకర్షించడం కోసం 25 పాలసీలు తీసుకొచ్చామని, చట్టాల్లో మార్పులు చేసి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చామని వెల్లడించారు. పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నాం అన్నారు. ప్రకాశం జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీకి ఉన్న అవకాశాలపై కూడా ప్రత్యేక చర్యలు చేపట్టబోతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలియజేశారు.

# సత్యసాయిబాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టం

## త్రిపుర గవర్నర్

**పుట్టపర్తి(నినాదం):** పుట్టపర్తిలో జరుగుతున్న శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయిబాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం సాయి కుల్వంత్ హాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ గతంలో సత్యసాయిబాబాను వ్యక్తిగతంగా కలిసి ఆశీర్వాదం పొందామన్నారు. సత్యసాయిబాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయు వంటి సూత్రాల ద్వారా ప్రజాసేవ చేశారని తెలిపారు. సత్యసాయిబాబా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరిపై ఉందన్నారు. మానవాళి ఆనందంగా జీవించాలనే ఏకైక లక్ష్యంతో ఆయన పనిచేశారన్నారు.

# 28న అమరావతికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్



**అమరావతి(నినాదం):** నవంబర్ 28న అమరావతికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రానున్నారు. అమరావతిలో జరిగే బ్యాంక్ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే సీఆర్డీఏ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకులకు భూకేటాయింపులు జరిగాయి. అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం వద్ద జరిగే సభకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ హాజరు కానున్నారు. నిర్మలా సీతారామన్ తో పాటు గుంటూరు ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు.

**12 బ్యాంకులు**

ఏపీ రాజధాని అమరావతికి పెద్ద ఎత్తున కేంద్ర సంస్థలు తరలి వస్తున్నాయి. 12 ప్రముఖ బ్యాంకుల రాష్ట్ర ప్రధాన కార్యాలయాల భవనాలను నిర్మించనున్నారు. గత నెలలోనే శంకుస్థాపనలు చేయాలనుకున్నప్పటికీ వివిధ కారణాలతో ప్రారంభోత్సవం వాయిదా పడింది. అయితే సీఆర్డీఏ ఆధ్వర్యంలో ఉద్దండరాయునిపాలెం వద్ద బ్యాంకులకు స్థలాలను కేటాయించడం జరిగింది. ఇప్పటికే ఆయా స్థలాలను బ్యాంకు యాజమాన్యాలు చదును చేశాయి. 2014-19 మధ్యలోనే బ్యాంకుల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికీ అప్పుడు బ్యాంకులు ఆసక్తి చూపలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపారు. బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు ఒప్పించి ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నారు.

**స్టేట్ బ్యాంక్‌కు 3 ఎకరాలు**

అమరావతిలో ఏర్పాటు కానున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 3 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. కెనరా బ్యాంక్ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనాల నిర్మాణం ఒకే సారి ప్రారంభం కానుంది. ఈ భవనాల్లోనే రాష్ట్ర ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి.

# రాధాకృష్ణ.. పిచ్చిరాతలు మానుకో..

## వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి



**అమరావతి(నినాదం):** న్యాయవ్యవస్థను కించపరిచే విధంగా ఎల్లో మీడియా వార్తలు ప్రచురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పిచ్చి రాతలు మానుకోవాలని హితవు పలికారు. మీడియా ముసుగులో ఫేక్ పోస్టులు పెట్టే ఎల్లో మీడియాపై చట్టపరంగా ముందుకు వెళ్తాం' అని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్ జగన్ మొన్న హైదరాబాద్‌కు వస్తే ఆయనను చూసేందుకు వేలాది మంది అభిమానులు వచ్చారు. దానిపై ఆంధ్రజ్యోతి తప్పుడు వార్తలు ప్రచురించింది. హైదరాబాద్‌కు జగన్ వస్తే వేల మంది ఆంధ్ర నుంచి వచ్చారని ఆంధ్రజ్యోతి తప్పుడు వార్తలు రాసింది. అలా రావాలంటే ఎన్ని వందల బస్సులు పెట్టాలో అర్థం చేసుకోండి. కోర్టు వారి అనుమతి లేకుండా వీడియోలు తీసి.. ఎలా ప్రచారం చేస్తారు?. చెత్త పలుకులు రాసే రాధాకృష్ణ అప్‌డేట్ కావాలి. రాధాకృష్ణ ఎప్పటికప్పుడు నేర్చుకొని వార్తలు రాయాలి. ఆంధ్రజ్యోతి, టీవీ5 జర్నలిజం కించపరిచే విధంగా వార్తలు ప్రచురిస్తున్నాయి. మీడియా ముసుగులో ఫేక్ పోస్టులు పెట్టే ఎల్లో మీడియాపై చట్టపరంగా ముందుకు వెళ్తాం. రాధాకృష్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నాడా? న్యాయవ్యవస్థను నడుపుతున్నాడా? అని ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతి.. కోర్టులో ఒక విధంగా, కోర్టు బయట ఒక విధంగా తప్పుడు వార్తలు రాసింది. జగన్ ఎక్కడ అడుగుపెట్టినా జన సునామే. జగన్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని చెత్త డిబేట్లు పెట్టి మాజీ ముఖ్యమంత్రిపై చట్ట విరుద్ధంగా మాట్లాడుతున్నారు. మీ అంతు చూస్తాం. ఒక పార్టీ అధ్యక్షుడిని, మాజీ ముఖ్యమంత్రిని పట్టుకొని ఎన్‌కౌంటర్ చేయాలి అనడం అహంకారానికి నిదర్శనం. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు న్యాయబద్ధంగా పాలించారు. ఇవాళ ఆంధ్రాలో కొన్ని గ్రామాల్లో గ్రామాలను వదిలి పారిపోయే పరిస్థితికి చంద్రబాబు పాలన తీసుకొచ్చారు.

# మరో గుడ్ న్యూస్..

## 28న బ్యాంక్ భవనాలకు శంకుస్థాపన



**అమరావతి(నినాదం):** మరో కీలక ఘట్టానికి అమరావతి వేదిక కాబోతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ రాజధాని అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. ఒక్కొక్కటిగా పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఇటీవలే సీఆర్డీఏ భవన కార్యకలాపాలను ప్రారంభించారు. తాజాగా మరో ప్రతిష్టాత్మక భవనాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే సంస్థలకు భూములు సైతం కేటాయించారు. అలాగే ప్రారంభోత్సవాలు కూడా జరిగాయి. ఇప్పటికే వివిధ బ్యాంకులకు CRDA భూకేటాయింపులు జరిపింది. ఈ నేపథ్యంలో అమరావతిలో బ్యాంకు భవనాల ఏర్పాటుకు కృషి చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 28న అమరావతిలో బ్యాంకు భవనాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ చేతులుమీదుగా ప్రారంభించనున్నారు. అనంతరం CRDA ప్రధాన కార్యాలయం దగ్గర జరిగే సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ఆమె హాజరుకాకున్నారు. ప్రజలనుద్దేశించి అమరావతి అభివృద్ధిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించనున్నారు. ఈ మేరకే రాష్ట్ర అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# క్యాంప్ సైట్‌లోనూ ప్రజాదర్బార్

## నిర్వహించిన మంత్రి నారా లోకేష్




**అమరావతి(నినాదం):** రాష్ట్ర ప్రజల సమస్యలనే తన సమస్యలుగా భావిస్తుంటారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్. అందుకే రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా అక్కడి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. తెలుసుకోవడమే కాకుండా సంబంధిత అధికారులతో సమస్యపై చర్చిస్తారు. ఆ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి తెలియజేస్తారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ కూడా చేస్తారు. అందుకు నిదర్శనంగా పుట్టపర్తి శత జయంతి వేడుకలకు హాజరైనా కూడా.. తన క్యాంప్ సైట్ లో ప్రజాదర్బార్ నిర్వహించారు మంత్రి నారా లోకేష్. 74వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించగా ఆయనను కలిసేందుకు సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు క్యాంప్ సైట్ కు తరలివచ్చారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి తన వద్దకు వచ్చిన వారిని మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి వినతులను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి మంత్రి హామీనివ్వడం పట్ల ప్రజలు, టీడీపీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# గ్యాస్ నొప్పితో ఉద్యోగిని మృతి

## వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆగ్రహం

## గతంలోనూ ఆసుపత్రి యాజమాన్యంపై పలు ఆరోపణలు



**తాడేపల్లిగూడెం అర్బన్, (నినాదం):** గ్యాస్ నొప్పితో శనివారం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఓ ఉద్యోగిని సాయంత్రానికి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని ఉద్యోగిని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సదరు ఆసుపత్రిపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నాయి. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో కంచర్ల శ్రావణి (38) సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తోంది. ఆమె శనివారం ఉదయం కార్యాలయానికి విధులకు హాజరైంది. ఆ సమయంలో గ్యాస్ నొప్పి రావడంతో పట్టణంలోని ప్రభుత్వ అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లి చూపించుకోగా అక్కడి వైద్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి సిఫార్సు చేశారు. దాంతో శ్రావణి ప్రైవేటు ఆసుత్రికి ఉదయం 11 గంటల సమయంలో వెళ్లగా ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని చికిత్స ప్రారంభించారు. విషయం తెలుసుకున్న శ్రావణి బంధువులు ఆసుపత్రికి చేరుకొని ఆమెకు ఆరోగ్యం ఎలా ఉందని సమాచారం కోరగా.. ఇప్పుడు ఆమెను చూసే అవకాశం లేదు, వైద్యం అందిస్తున్నాం వేచి ఉండమని వైద్యులు సర్దిచెప్పారు. సాయంత్రం 5 గంటల సమయంలో శ్రావణి మృతి చెందిందని వైద్యులు చెప్పడంతో శ్రావణి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి తమను చూడనివ్వకుండా అడ్డుకున్నారని.. ఇప్పుడు చనిపోయిందని చెప్పడమేంటని కన్నీరుమున్నీరయ్యారు. రూ.45 వేలు విలువైన ఇంజక్షన్ చేశామని ఇప్పటి వరకు అందించిన వైద్యానికి సొమ్ములు చెల్లించకపోతే మృతదేహాన్ని అప్పగించమని వైద్యులు హెచ్చరించారు. దీంతో మృతురాలి బంధువులు తమకు తెలిసిన వారితో సిఫార్సు కోసం ప్రయత్నించగా ఆసుపత్రి యాజమాన్యం కనికరించలేదు.

**ఆ ఆసుపత్రిలో వైద్యంపై ఆరోపణలు..**

గతంలో ఈ ఆసుపత్రిని ప్రారంభించిన ఏడాది కాలంలోనే సుమారు వరుసగా ఐదుగురు చికిత్స పొందుతూ మరణించారు. ఆసుపత్రిని ప్రారంభించిన నాటి నుంచి రెండేళ్లలో రోగులు ఎక్కువగా చనిపోవడంతో యాజమాన్యం ఆసుపత్రిని కొంతకాలం మూసివేశారు. అనంతరం ఇటీవల గతంలో ఆసుపత్రిని నిర్వహించిన వారి బంధువులే తిరిగి పేరు మార్చి ఆసుపత్రిని ప్రారంభించారు. పునఃప్రారంభించిన ఏడాది కాలంలో ఇప్పటికి సుమారు ఆరుగురు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడలని స్థానికులు కోరుతున్నారు.

# సామాన్యుడికి దూరం అవుతున్న సినిమా!

## వినోదంపై ధనవంతుల గుత్తాధిపత్యం






ఒకప్పుడు తెలుగు ప్రజల సామూహిక సంస్కృతిలో భాగమై, ప్రతి పండుగకు, ప్రతి ఆనంద ఘట్టానికి వేదికగా నిలిచిన సినిమా, నేడు అసామాన్యమైన ఖర్చుతో కూడిన ఒక విలాస వస్తువుగా మారిపోయింది. ముఖ్యంగా దక్షిణాది ప్రజలకు, వినోదాన్ని మించిన ఒక భావోద్వేగ అనుబంధంగా ఉండే ఈ వెండితెర అద్భుతం, ఇప్పుడు సంపన్న వర్గాలు మాత్రమే పొందగలిగే ఒక ప్రత్యేక హక్కుగా పరిణమించింది. దీనికి ప్రధాన కారణం, వరుస ప్రభుత్వాల పరోక్ష మద్దతుతో, సినిమా పరిశ్రమలోని ఒక శక్తివంతమైన వర్గం సాగిస్తున్న అడ్డూ అదుపూ లేని ఆర్థిక దోపిడీ. ఈ దోపిడీ సామాన్య ప్రేక్షకుడి జేబును నిస్సిగ్గుగా ఖాళీ చేస్తోంది.

ఎడిటోరియల్

ప్రతి పెద్ద సినిమా విడుదలైనప్పుడు, ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు మరియు నియంత్రణ మినహాయింపుల ముసుగులో టికెట్ ధరలను ఇష్టానుసారంగా పెంచుతున్నారు. దీని వల్ల ఒక సగటు మధ్యతరగతి కుటుంబం సినిమా చూడటానికి వెళ్లడం అంటే, వారి నెలవారీ బడ్జెట్‌లో ఇతర అత్యవసర వస్తువులపై ఖర్చు చేయాల్సిన దానికంటే ఎక్కువ భారాన్ని మోయడం. ఇది కేవలం అధిక ధరల పెంపు మాత్రమే కాదు, తమ ఆర్థిక లాభాల కోసం, ప్రజల్లో వినోదాన్ని దూరం చేస్తూ, సినిమా వర్గాలు ఆడుతున్న ఒక 'ఆర్థిక కుంభకోణం' అని చెప్పవచ్చు.

ఈ దోపిడీ కేవలం టికెట్ ధరలతోనే ఆగిపోదు. థియేటర్ల లోపల ఆహారం మరియు పానీయాల ధరలు మరింత దారుణంగా ఉన్నాయి. బయట కేవలం ₹20 నుండి ₹30 మాత్రమే ఖర్చయ్యే పాప్‌కార్న్‌ను సినిమా హాల్ లోపల ₹200 నుండి ₹300 వరకు అమ్ముతున్నారు. శీతల పానీయాలు, సమోసాల వంటి వాటి ధరలు కొన్నిసార్లు సినిమా టికెట్ ఖర్చు కంటే కూడా ఎక్కువ భారాన్ని ప్రేక్షకుడిపై మోపుతున్నాయి. ఈ పెంచిన ధరల వెనుక ఉన్న ఏకైక లక్ష్యం, ప్రేక్షకుడి వినోదంపై ఉన్న అవసరాన్ని సిగ్గు లేకుండా దోపిడీ చేస్తూ, అతని జేబు నుండి వీలైనంత ఎక్కువ లాభాన్ని పిండుకోవడం. ఈ పద్ధతి సమాజంలో విస్తరిస్తున్న ఆర్థిక అసమానతకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.

### అసలు దోషి ఎవరు?

హీరోలు, దర్శకుల అన్యాయ పారితోషికాలు సినిమా టికెట్ ధరల పెరుగుదలకు, సామాన్యుడిపై పడుతున్న భారాన్నికి ప్రధాన కారణం, భారీ సినిమా బడ్జెట్‌లో సింహభాగాన్ని డిమాండ్ చేసే ప్రముఖ హీరోలు, దర్శకుల అన్యాయమైన పారితోషికాలే. ఒక స్టార్ హీరో ఒక సినిమా కోసం ₹70 కోట్ల నుండి ₹100 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నప్పుడు, ఆ మొత్తం భారం నేరుగా టికెట్ ధరల రూపంలో ప్రేక్షకుడిపైనే పడుతుంది. నిజానికి, ఈ హీరోలు తమ భారీ పారితోషికాన్ని తగ్గించుకోవడం ద్వారా భారాన్ని పంచుకోవాలి, కానీ దానికి బదులుగా, నిరంతర టికెట్ ధరల పెంపుదల ద్వారా మొత్తం భారాన్ని సామాన్య ప్రేక్షకుడిపై నెట్టడం అత్యంత అన్యాయం.

తమ భారీ పారితోషికాలను తగ్గించుకోవడానికి ఈ 'హీరోలు' నిరాకరిస్తూ, మరోవైపు పైరసీని విమర్శించడం లిలి"దొంగే దొంగను దొంగ అని పిలిచినట్లు"లిలిగా ఉండే కపట వైఖరిని స్పష్టం చేస్తుంది. తమ చర్యల ద్వారా సినిమాను సామాన్యుడికి దూరం చేసి, అదే సమయంలో చట్టవిరుద్ధ మార్గాలను విమర్శించడం వారి ద్వంద్వ ప్రమాణాలను తెలియజేస్తుంది.

### అధిక ధరలను భరించలేని సామాన్య ప్రేక్షకుడు

వ్యవస్థాగత లోపాలపై ప్రజల నిరసన సినిమా పరిశ్రమ వినోదాన్ని అందుబాటు ధరల్లో అందించడంలో విఫలమవడం వల్లే, అధిక ధరలను భరించలేని సామాన్య ప్రేక్షకుడు iBomma వంటి చట్టవిరుద్ధ వేదికల వైపు మళ్లుతున్నాడు. ఈ చర్యను కేవలం చట్టవిరుద్ధంగా కొట్టిపారేయడం సరికాదు. అధిక టికెట్ ధరలను భరించలేని సామాన్య ప్రేక్షకుడికి 'సినిమాను అందుబాటులోకి తీసుకురావడానికి' జరిగిన ప్రయత్నం, దోపిడీ వ్యవస్థపై ప్రజలలో పేరుకుపోయిన లోతైన కోపాన్ని, నిరసనను ప్రతిబింబిస్తుంది.

ఈ నేపథ్యంలో, ప్రభుత్వం మరియు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరు మరింత అభ్యంతరకరం. వేల కోట్ల రూపాయలను దేశం నుండి దోచుకుని విదేశాలకు పారిపోయిన విజయ్ మాల్యా, నీరవ్ మోదీ వంటి ప్రధాన ఆర్థిక నేరగాళ్లను పట్టుకోవడంలో అసమర్థంగా ఉండే వ్యవస్థ, కేవలం సామాన్య ప్రజలకు చౌక వినోదాన్ని అందించడానికి ప్రయత్నించిన వ్యక్తిపై తీవ్రమైన అణచివేతకు పాల్పడటం, అతన్ని 'ఉగ్రవాది'గా చూసే ఉన్మాదాన్ని ప్రదర్శించడం, ప్రభుత్వం, సినిమా కార్టెల్ యొక్క ద్వంద్వ ప్రమాణాలను స్పష్టం చేస్తుంది. చట్టాన్ని ఉల్లంఘించినప్పటికీ, ఈ చర్య వినోదంలో సమాన ప్రాప్యతను కోరుకునే సామాన్య ప్రజల నిరసనను సూచిస్తుంది.

### సంస్కరణలే ఏకైక మార్గం

పైరసీని పూర్తిగా నిర్మూలించడానికి, కేవలం న్యాయపరమైన చర్యలు సరిపోవు వ్యవస్థాగత సంస్కరణలు అత్యవసరం. సామాన్య ప్రేక్షకుడు తన హక్కు అయిన వినోదాన్ని పొందాలంటే, ప్రభుత్వం కఠినమైన, హేతుబద్ధమైన నియంత్రణలు విధించాలి. టికెట్ ధరల పెంపుపై, అలాగే థియేటర్లలో ఆహారం, పానీయాల ధరలపై కచ్చితమైన నియంత్రణలను అమలు చేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా, హీరోలు, ప్రముఖ దర్శకులు తీసుకునే పారితోషికాలలో నిజమైన హేతుబద్ధతను తీసుకురావాలి.

సామాన్య ప్రేక్షకుడిపై ఉన్న ఈ ఆర్థిక భారాన్ని తగ్గించి, చట్టబద్ధమైన వినోద మార్గాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకువస్తేనే, iBomma వంటి చట్టవిరుద్ధ వేదికల ఆకర్షణ తగ్గుతుంది. ఈ దోపిడీ వ్యవస్థ మారకపోతే, ఈ పాతుకుపోయిన అసమానత వ్యవస్థ కొత్త 'పైరసీ హీరోలను' సృష్టిస్తూనే ఉంటుంది, మరియు సామాన్య ప్రజలపై దోపిడీని అరికట్టడం అనేది అసాధ్యంగానే మిగిలిపోతుంది. వినోదం అనేది కొన్ని వర్గాల జేబులు నింపే సాధనం కాకుండా, ప్రజలందరికీ అందుబాటులో ఉండే ఒక హక్కుగా ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
98485 59863

# మత స్వేచ్ఛ పోరులో గురు తేగ్ బహదూర్‌జీ ఆత్మ బలిదానం

## (24 నవంబర్ 2025 "గురు తేగ్ బహదూర్ త్యాగ దినం" సందర్భంగా...)

సిక్కు మతానికి చెందిన 9వ గురువుగా "గురు తేగ్ బహదూర్ జీ" చేసిన ప్రాణ త్యాగం చిరస్మరణీయం, నేటి సమాజానికి ఆదర్శం. ప్రతి ఏట 24 నవంబర్ 2025 రోజు "గురు తేగ్ బహదూర్ షహీదీ దివస్ (త్యాగ దినం)" పాటించుట సిక్కు మతస్థులకు పరిపాటి అయ్యింది. 1975లో మత స్వేచ్ఛ, మానవ హక్కుల పరిరక్షణ కోసం పోరాడి తన ప్రాణాలను సహితం త్యాగం చేసిన ఒక పవిత్ర దినంగా షహీదీ దినం జరుపుకోవడం జరుగుతోంది. భారత చరిత్రలో మత స్వేచ్ఛ, సహనానికి ప్రతీకగా నిలిచిన తేగ్ బహదూర్ త్యాగం తరతరాలకు స్ఫూర్తిని ఇస్తూనే ఉన్నది. ధర్మ స్థాపన, బలవంతపు మత మార్పిడికి వ్యతిరేకంగా నాటి చక్రవర్తి ఔరంగాజేబ్ హిందువులు, సిక్కులను ఇస్లామ్ మతానికి మారాలని హింసించడం, చివరికి తేగ్ బహదూర్‌ను ప్రజల ముందు ఉరి తీయడం కూడా జరిగింది.



### హింద్‌కీ చాదర్ బిరుదు గ్రహీత:

01 ఏప్రిల్ 1621 రోజు జన్మించిన గురు తేగ్ బహదూర్ జీ 11 నవంబర్ 1975 రోజు అమరత్వం పొందారు. ప్రజలందరి మత స్వేచ్ఛను కాపాడటంలో ఆయన అచంచలమైన నిబద్ధతకు ఆయనను "హింద్‌కీ చాదర్ (భారత దేశ కవచం)" అని కూడా పిలుస్తుంటారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు అణచివేత పాలనలో, తేగ్ బహదూర్ నిర్భయంగా బలవంతపు మత మార్పిడులను వ్యతిరేకించాడు. మత మార్పిడిని వ్యతిరేకించిన తేగ్ బహదూర్‌ను 4 నెలలు అరెస్టు చేసి 11 నవంబర్ 1675 రోజు ఢిల్లీ చాందినీ చౌక్ మార్కెట్ వద్ద బహిరంగంగా ఉరి తీయడం జరిగింది. కాశ్మీరీ పండితులు, ఇతర హిందూ సమాజం ఎదుర్కొంటున్న హింసకు వ్యతిరేకంగా కూడా పోరాడి తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు గురు తేగ్ బహదూర్ జీ. ఆయన ప్రదర్శించిన త్యాగం, ధైర్యం, ఆత్మ విశ్వాసం, దయ, కరుణ, దాతృత్వం, ప్రతికూల పరిస్థితుల్లో కూడా నిటారుగా నిలబడడం, చక్రవర్తిని సహితం ఎదిరించడం లాంటి ప్రత్యేక లక్షణాలు సిక్కులకే కాకుండా హిందూ పౌర సమాజానికి దారి దీపంగా నిలుస్తున్నాయి.

### గురు తేజ్ బహదూర్ జీ బలిదానం

తేజ్ బహదూర్ జీ బోధనలు, కీర్తనలు లక్షలాది మందికి స్ఫూర్తిని ఇస్తున్నాయి. సిక్కు తత్వశాస్త్రంపై లోతైన అవగాహన కలిగిన గురు తేగ్ బహదూర్ రచనలు మార్గదర్శకత్వం వహిస్తున్నాయి. ఆయన వారసత్వం మన ఆధునిక ప్రపంచంలో ఉత్సాహం, సందర్భోచితంగా ఉన్నాయి. గురు తేగ్ బహదూర్ బలిదాన దినోత్సవాన్ని 24 నవంబర్ 2025 రోజు జరుపుకుంటున్నారు. గురు తేగ్ బహదూర్ గురు గ్రంథ్ సాహిబ్‌కు 700లకు పైగా శ్లోకాలను అందించారు. ఈ శ్లోకాల్లో భగవంతుడు, మానవ జీవితం, మరణం, విముక్తి వంటి లోతైన ఇతివృత్తాలను వివరించారు. దేశమంతటా పర్యటిస్తూ, సిక్కు దేవాలయాల స్థాపన, హిమాలయ పర్వత ప్రాంతంలో ఆనంద్‌పూర్ సాహిబ్ అనే నగరాన్ని స్థాపించాడు.


ప్రపంచ మానవాళికి మత స్వేచ్ఛ, న్యాయం కల్పించాలని తన జీవితాంతం పోరాడిన మహాయోధుడు గురు తేగ్ బహదూర్ జీ చూపిన బాటలో నడుస్తూ ప్రపంచశాంతికి పునాదిగా నిలవాలని కోరుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# నిస్వార్థ ప్రజా సేవకుడు పట్టాభి

## నవంబర్ 24... భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతి

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కి సన్నిహితునిగా పట్టాభి సీతారామయ్య నిర్వహిం చిన పాత్ర మరవ లేనిది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాప కునిగా, తెలుగు భాషాభిమానిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకునిగా, ఖద్దరు దారిగా, స్వాతంత్ర్య సమరశీలిగా, మహాత్మా గాంధీకి ఆప్తునిగా, రాజకీయ చతురునిగా, గవర్నర్ గా, నిరంతర ప్రజా సేవకునిగా, ముక్కుసూటి మనిషిగా ఆయన బహుముఖ శక్తిగా, వ్యక్తిగా సుపరిచితులు.



పశ్చిమ గోదావరి జిల్లా గుండుకొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న ఆరువేల నియోగి బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించారు. ప్రాథమిక విద్య స్థానికంగా బందరులోనే చదివి ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పొందిన పట్టాభి ఎం.బి.సి.ఎం. డిగ్రీ సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చు కున్నారు.

1906లో మచిలీపట్నంలో వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూనే చదువు పూర్తి చేసిన తర్వాత మచిలీ పట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టారు, కాని తన వృత్తి, ప్రవృత్తి అది కాదని ఎంచి, లాభదాయక మైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితులై, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. అయితే గాంధీజీ పిలుపు మేరకు 1916 లో ఆ వృత్తిని వదిలి పెట్టడమే కాకుండా, భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించే వరకు ఎటువంటి వృత్తిని చేపట్ట కూడదనే ధ్యేయంతో ముందుకు సాగారు.

సామాన్య ప్రజలకు బ్యాంకులు అందుబాటులో లేని రోజుల్లో, అప్పులకోసం అన్నదాతలు ఎదురు తెన్నులు చూస్తున్న రోజుల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నేడు దేశంలో ప్రముఖ బ్యాంకుగా చలామణి అవుతున్న ఆంధ్రా బ్యాంక్‌ను 1923లో స్థాపిం చారు. అంతేకాకుండా ఆయన స్థాపించిన ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెని (1925), హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెని (1935) లు తరువాతి కాలంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి.

కాంగ్రెస్ పార్టీలో పట్టాభి గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవారు. 1939లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అతివాద కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్ కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైనారు.

తమిళ ఆధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతు నిస్తున్నాడన్న భావన ఆయన ఓటమికి ప్రధాన కారణమయ్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభములో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యాచరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి జైలు పాలు చేయగా, మూడేళ్ల పాటు పట్టాభి తన దినచర్యను విస్తారమైన డైరీలో రాసుకున్నారు. దీనిని తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు మరియు రాళ్ళు)గా ప్రచురించారు.

1948లో జైపూర్ కాంగ్రెస్ సమా వేశం నాటికి కాంగ్రెస్ అధ్యక్షుని స్థాయికి ఎదిగారు. 1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ్ దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు.

1952–57 మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా వ్యవరించారు. రాష్ట్రం బయట పనిచేసిననూ తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి ఎన్నో చిరస్మరణీయ సేవలను ఆయన చిత్తశుద్ధితో అందించారు.

నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన ఆయనకు రాష్ట్ర మంత్రి వర్గంలో అవకాశం తలుపు తట్టినా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి పదవి గుమ్మం వరకు వచ్చినా సున్నితంగా తిరస్కరించి ప్రజా సేవలో, రాజకీయాల్లో మునిగిపోయిన మహనీయుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్య.

ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమానికి ఆయన చేసిన కృషి మరిచి పోలేనిది. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషి చేశారు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్ర మహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించారు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచన ప్రాయంగా ఆమోదించింది.

పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించారు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు మొదలగు వాటి స్థాపనలో విశేష కృషి సల్పారు. ఆంధ్రా బ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు రుణాలిచ్చి వ్యవసాయాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును అధికంగా ప్రోత్సహించారు.

ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసమే కాకుండా తెలుగు జిల్లాలలో తెలుగు వాడకాన్ని పట్టాభి ఎంతగానో ప్రోత్సహించారు. తాను స్థాపించిన సంస్థలన్నింటి లోనూ తప్పనిసరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు, లావాదేవీలు తెలుగులోనే జరగాలని నియమ నిబంధనలు పెట్టి ఆచరింప చేశారు. ఆయన వేష, భాషల్లో ఎప్పుడూ తెలుగు తనం ఉట్టిపడుతూ ఉండేది. అఖిల భారత కాంగ్రెస్ అయిననూ, గవర్నర్‌గా మధ్య ప్రదేశ్ వెళ్ళినను వేష, భాషల్లో మార్పు రాలేదు.

పట్టాభి రచించిన గ్రంథాలలో కాంగ్రెస్ చరిత్ర అన్నింటికంటే ప్రధానమైనది. సుమారు 1600 పుటల కాంగ్రెస్ చరిత్రను కేవలం 2 మాసాలలో పూర్తిచేశారు.

స్వాతంత్ర్యం తరువాత 1948లో తొలి జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి, తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించారు. 1952 నుండి 1957 వరకు మధ్య ప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1957, డిసెంబర్ 17న మరణించారు

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

# ఆదర్శ దేశభక్తులు వెన్నెలకంటి రాఘవయ్య



## నవంబర్ 24.. నెల్లూరు గాంధీ వర్ధంతి

**స్వాతంత్ర సమరయోధుడు వెన్నెలకంటి రాఘవయ్య భారత స్వాతంత్ర్య సమరంలో తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు. ఆయన తన ఆలోచనలతో, కృషితో, మరియు త్యాగాలతో భారత స్వాతంత్ర్య పోరాటంలో ఓ మహెూన్నత స్థానం సంపాదించారు. ఆయన దేశం కోసం కేవలం పోరాటాలే గాక, ప్రజల జీవితాల మార్పు కోసం కూడా విప్లవాత్మక చర్యలు చేపట్టారు.**

### జీవిత ప్రస్థానం

వెన్నెలకంటి రాఘవయ్య ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లాలో ఒక పేద, కానీ విలువలతో నిండిన కుటుంబంలో జన్మించారు. చిన్నతనం లోనే దేశభక్తి భావన ఆయనలో చిగురించి, విద్యార్జనకున్నత స్థాయి సాధించిన తర్వాత ఆయన బ్రిటిష్ రాజ్ దురాక్రమణ గురించి బాగా అవగాహన పెంచుకున్నారు. మహాత్మా గాంధీ, బాలగంగాధర తిలక్, మరియు సుభాష్ చంద్రబోస్ వంటి నాయకుల భావజాలం ఆయన వ్యక్తిత్వంపై ముద్ర వేసింది.

### స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర

స్వదేశీ ఉద్యమం:

వెన్నెలకంటి రాఘవయ్య స్వదేశీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. భారతీయుల ఆత్మగౌరవాన్ని పెంచే ఉద్దేశంతో స్వదేశీ వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చారఖా ఉద్యమాన్ని విస్తరించి, ప్రజలకు స్వయం సహాయం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం పొందే మార్గాలు చూపించారు.

### సత్యాగ్రహం:

రాఘవయ్య బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వంలో అనేక నిరసన ప్రదర్శనలు జరిగాయి, వీటిలో ఆయన ధైర్యసాహసాలతో ప్రజలను ప్రేరేపించారు. ఆయన శాంతియుత మార్గాలను అనుసరించి ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ముందుకు నడిపారు.

### సాయుధ పోరాటం:

వెన్నెలకంటి రాఘవయ్య గారు శాంతియుత ఉద్యమాలకు అధిక ప్రాముఖ్యత ఇచ్చినా, అవసరమైన సందర్భాల్లో సాయుధ పోరాటాలకు కూడా మద్దతు ఇచ్చారు. బ్రిటిష్ పాలకుల అక్రమాలను ఎదుర్కొనేందుకు కొందరు విప్లవకారులతో కలిసి పనిచేశారు. ఈ దశలో ఆయన విప్లవ నాయకుడిగా గుర్తింపు పొందారు.

### జైలుజీవితం:

వెన్నెలకంటి రాఘవయ్య గారి ఉద్యమాలు బ్రిటిష్ అధికారుల దృష్టిని ఆకర్షించాయి. అనేక సార్లు ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపించారు. జైలులో గడిపిన రోజులు ఆయనలో మరింత ఆత్మవిశ్వాసాన్ని, సంకల్ప బలాన్ని పెంపొందించాయి.

### సామాజిక సేవ:

స్వాతంత్ర్యం పొందిన తర్వాత కూడా వెన్నెలకంటి రాఘవయ్య గారు సామాజిక సేవలో కొనసాగారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారు

విద్య: బాలబాలికల విద్యావ్యవస్థకు ప్రాముఖ్యతనిచ్చి, పాఠశాలల స్థాపనకు కృషి చేశారు.

ఆరోగ్యం: గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను అందించేందుకు సహకరించారు.

సమాజ శ్రేయస్సు: సామాజిక ఆచారాలను సరిదిద్దే ప్రయత్నాల్లో పాల్గొన్నారు.

### వారసత్వం:

వెన్నెలకంటి రాఘవయ్య గారు తెలుగు ప్రజలకు గర్వకారణం. ఆయన దేశభక్తి, త్యాగం, మరియు సామాజిక చైతన్యం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఆయన చూపించిన మార్గం మనకు స్వతంత్ర భారత ఆశయాలను అర్థం చేసుకోవడంలో మరియు వాటిని కాపాడుకోవడంలో సహకరించేవిగా ఉంది.

వెన్నెలకంటి రాఘవయ్య జీవితం అనేక బాధ్యతలతో నిండినది. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను మనం ఎప్పటికీ మరవలేం. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన వంటి మహనీయుల కృషి వల్లే మనకు ఈ రోజు స్వేచ్ఛ అందింది. ఆయన జీవితాన్ని గుర్తు చేసుకుంటూ, మనం స్వతంత్ర భారత నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి. ఒక మహనీయుడి త్యాగం అనాది కాలం వరకు గర్వంగా నిలుస్తుంది.



# జస్ట్ 28 నిమిషాలే...

# మీ ఏజ్ 16 ఏళ్లు తగ్గుతుందంట



నడక ఆరోగ్యానికి అద్భుతమైనది. ఇది గుండె ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడం, మానసిక ఆరోగ్యాన్ని పెంచడం, రక్తపోటు, రక్తంలో చక్కెరను తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.అయితే ఒక నిర్దిష్ట పద్ధతిలో నడవడం మీ జీవసంబంధమైన వయస్సును కూడా తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘాయువు నిపుణుడు డాక్టర్ క్లింట్ స్టీల్ ఈ విషయాన్ని నొక్కి చెబుతున్నారు. 4 పద్ధతిని ఉపయోగించి నడవడం వృద్ధాప్యాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, సుదీర్ఘమైన ఆరోగ్యకరమైన జీవితానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ స్టీల్ ప్రకారం, నడక పద్ధతిని స్థిరంగా అనుసరించడం వల్ల ఫిట్‌నెస్ బాగా పెరుగుతుంది. జీవసంబంధమైన వయస్సు 16 ఏళ్ల వరకు తగ్గించవచ్చు. ఈ దినచర్య చాలా సరళమైనది. నాలుగు అధిక-తీవ్రత నడక విరామాలు, వాటి మధ్య రికవరీ కాలాలతో ప్రత్యామ్నాయంగా ఉంటాయి. ఈ మొత్తం సెషన్ కేవలం లిలి28 నిమిషాలలోలిలి పూర్తవుతుంది. దీని ద్వారా గుండె ఆరోగ్యంలో వచ్చే పెరుగుదలను లిలి%ూ%2గరిష్టంలిలి (శరీరం ఉపయోగించగల గరిష్ట ఆక్సిజన్ మొత్తం) ద్వారా కొలుస్తారు, ఇది మొత్తం శ్రేయస్సు మరియు మెరుగైన దీర్ఘాయువుకు ముఖ్యమైన సూచిక.

**ఏమిటీ 28 నిమిషాల ప్లాన్?**

ఈ పద్ధతి చాలా సులభం. ఇది కేవలం 28 నిమిషాల సమయం తీసుకుంటుంది. ఇందులో నాలుగు సార్లు వేగంగా నడవాలి, ఆ వేగాన్ని తగ్గించి రికవరీ తీసుకోవాలి.

**వార్మప్:** 5 నిమిషాలు నెమ్మదిగా నడవండి.

**స్పీడ్ వాక్:** 4 నిమిషాలు చాలా వేగంగా నడవడం లేదా జాగింగ్ నడవండి. మీ గుండె వేగంగా కొట్టుకునేలా చూసుకోండి.

నెమ్మది నడక (రికవరీ): 3 నిమిషాలు చాలా నెమ్మదిగా నడవండి, ఊపిరి తీసుకోండి.

పునరావృతం: ఈ 4 నిమిషాల వేగవంతమైన నడక, 3 నిమిషాల నెమ్మది నడకను మొత్తం నాలుగు సార్లు చేయండి.

కూల్-డౌన్: 5 నిమిషాలు నెమ్మదిగా నడుస్తూ సెషన్‌ను ముగించండి.

ఈ పద్ధతిలో మీరు వేగంగా నడిచేటప్పుడు గుండె గరిష్ట సామర్థ్యంలో 85-95శాతం వరకు పనిచేసేలా చూసుకోవాలి.

గుండెకు ఎలా మేలు చేస్తుంది?

ఈ నడక పద్ధతి వ్యాయామం చేసేటప్పుడు మీ శరీరం ఉపయోగించగలిగే ఆక్సిజన్ మొత్తాన్ని పెంచుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన కొలమానం. అధ్యయనాల ప్రకారం.. ఈ పద్ధతిని స్థిరంగా అనుసరించడం ద్వారా %ూ%2గరిష్టం 13 నుండి 20శాతం వరకు పెరుగుతుంది. దీని ఫలితంగా మీ గుండె, ఊపిరి తిత్తులు కండరాలకు ఆక్సిజన్‌ను మరింత సమర్థవంతంగా అందిస్తాయి. ఈ తీవ్రమైన నడక బరస్ట్‌లు గుండెను బలంగా మారుస్తాయి. అలసటతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

వయస్సు తగ్గడం నిజమేనా?

పరిశోధనలు ప్రకారం.. ఫిట్‌నెస్‌ను పెంచడం ద్వారా మీ శరీరం యొక్క జీవసంబంధమైన వయస్సు తగ్గుతుంది. 4%ఞ%4 ప్రోగ్రామ్‌లో పాల్గొన్న మధ్య వయస్కులైన వ్యక్తులు వారి గుండె ఆరోగ్యం పెరగడం వల్ల వారి శరీర వయస్సు 16 సంవత్సరాల వరకు తగ్గిందని ఒక అధ్యయనం చూపింది. అంటే వారి శరీరాలు చిన్న వయసు వారిలాగే చురుకుగా మారడం, వృద్ధాప్య వ్యాధుల ప్రమాదం తగ్గడం జరుగుతుంది.

ఎందుకు ఇది సాధారణ నడక కంటే ఉత్తమం?

సాధారణంగా మంచి ఫలితం కోసం 45-60 నిమిషాలు నడవాలి. కానీ ఈ పద్ధతి కేవలం అరగంటలోపు అంతకంటే మెరుగైన ఫలితాలను ఇస్తుంది.

## నిగారింపైన చర్మం కోసం..

### బొప్పాయితో ఫేషియల్ ఇలా చేశారంటే..



బొప్పాయిలోని పపైన్ అనే ఎంజైమ్ మొటిమల మచ్చలు, మోచేతులు, మోకాళ్లపై వంటి నల్లటి చర్మపు మచ్చలకు అద్భుతమైన నివారణగా పని చేస్తుంది. అయితే కొంతమంది చర్మానికి బొప్పాయి సరిపోదు.దీనిని వాడటం వలన అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటి వారు కచ్చితంగా నిపుణులను సంప్రదించాలి. మార్కెట్లో దొరికే ఉత్పత్తులను వాడి చర్మాన్ని పాడుచేసుకునే బదులుగా.. సహజంగా దొరికే పదార్థాలతో చర్మాన్ని కాపాడుకోవచ్చు. బొప్పాయి వాక్సింగ్, థ్రెడింగ్ ఇబ్బందిని నివారించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ వెంట్రుకల కుదుళ్లను బలహీనపరుస్తుంది. తదుపరి పెరుగుదలను నిరోధిస్తుంది. బొప్పాయి అనేది చర్మపు మచ్చలను తేలికపరచడానికి, సూర్యరశ్మి వల్ల ఏర్పడే టాన్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. బొప్పాయి ఎంజైమ్‌లు బీటా-కెరోటిన్, విటమిన్లు, ఫైటోకెమికల్స్ వంటి కారకాలకు మూలం. ఇది చర్మపు మచ్చలు, పిగ్మెంటేషన్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే బీటా కెరోటిన్ చర్మం ఆకృతిని మెరుగుపరుస్తుంది. మృదువుగా చేస్తుంది. బొప్పాయి చర్మాన్ని కాంతివంతంగా, అందంగా మార్చడంలో సహాయపడుతుంది. బొప్పాయి చర్మానికి మంచి మాయిశ్చరైజర్ కూడా. ఇది చర్మం సహజ తేమను పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. బొప్పాయిలోని పపైన్ అనే ఎంజైమ్ మొటిమల మచ్చలు, మోచేతులు, మోకాళ్లపై వంటి నల్లటి చర్మపు మచ్చలకు అద్భుతమైన నివారణగా పని చేస్తుంది. బొప్పాయిలో లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది ముఖం, చర్మంపై ముడతలను తగ్గించడంలో సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మృదువుగా చేస్తాయి. చర్మం స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి బొప్పాయి గుజ్జును రుద్దడం, రసం తాగడం వల్ల యవ్వనాన్ని కాపాడుతుంది. బొప్పాయిలో ఎంజైమ్‌లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం ఉపరితలం నుండి చనిపోయిన, దెబ్బతిన్న కణాలు, కణజాలాలు, పేరుకుపోయిన మలినాలను తొలగిస్తుంది.

### రోజంతా అలసట, ఆవలింతలతో

## నిద్రమత్తుగా ఉంటున్నారా..?

### -ఈ విటమిన్ల లోపం ఉందేమో చెక్ చేసుకోండి




విటమిన్ లోపం వల్ల సోమరి తనం వస్తుంది? ఈ రోజుల్లో అనారోగ్యకరమైన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కార ణంగా శరీరం రోజంతా అలసిపో తుంది. రాత్రి బాగా నిద్రపోయిన తర్వాత కూడా ఉదయం సోమరితనంగా అనిపిస్తుంది. కొన్నిసార్లు, ఉద యం లేవాలని కూడా అనిపిం చదు. అలా రోజంతా సోమరిత నంగా అనిపిస్తుంది. ఇది నిద్ర లేకపోవడం వల్లనే అని ప్రతిసారి అనుకోవద్దు. సోమరితనం నిద్ర లేకపోవడం వల్ల మాత్రమే కాదు, కొన్ని విటమిన్ల లోపాల వల్ల కూడా రోజంతా అలసట, నిద్ర మత్తుగా ఉంటుంది. కొన్నిసార్లు, శరీరంలో కొన్ని విటమిన్లు లోపించినప్పుడు నిద్రలేమి సమస్య ఏర్పడుతుంది. ఇది రోజంతా సోమరితనం, అలసటకు దారితీస్తుంది. అయితే, ఏ విటమిన్ లోపం వల్ల సోమరితనం వస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..విటమిన్ డి: వైద్యుల ప్రకా రం.. విటమిన్ డి స్థాయిలు తగ్గినప్పుడు, నిద్రలేమి సంభవించవచ్చు. విటమి న్ డి లోపం వల్ల రోజంతా అలసట, బలహీనత, అధిక నిద్ర వస్తుంది.

## చిన్నపిల్లలకు హార్ట్ ఎటాక్ ఎందుకు వస్తుంది

పిల్లల్లో గుండె రక్తనాళాలపై ఒత్తిడి పెరగడానికి వారి ఆహారపు అలవాట్లే ముఖ్య కారణంగా నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్ తరచుగా తీసుకోవడం వల్ల కొవ్వు పెరిగి రక్తనాళాలు దెబ్బతింటాయి.పిల్లలు ఎక్కువ సమయం టీవీ, మొబైల్, వీడియో గేమ్స్‌తో గడపడం వల్ల శారీరక వ్యాయామం తగ్గిపోతుంది. దీని ఫలితంగా పిల్లల్లో అధిక బరువు సమస్య వస్తుంది. ఊబకాయం గుండె సమస్యలకు దారితీసే ప్రధాన కారణం.జన్యు లక్షణాలు కూడా చిన్న వయసులో గుండె సమస్యలు రావడానికి ఒక ముఖ్య కారణం. తల్లిదండ్రులు లేదా దగ్గరి కుటుంబ సభ్యులలో అధిక కొలెస్ట్రాల్, రక్తపోటు లేదా గుండె కండరాల లోపాలు వంటి సమస్యలు ఉంటే ఆ లక్షణాలు పిల్లలకు సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. జన్యుపరమైన సమస్యలు ఉన్న పిల్లలను తల్లిదండ్రులు ప్రత్యేకంగా పర్యవేక్షించడం, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించడం అవసరం.చిన్న వయసులోనే పిల్లలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి కూడా హార్ట్ ఎటాక్ రిస్క్‌ను పెంచుతోంది. స్కూల్ ప్రెషర్, హోంవర్క్ ఒత్తిడి, పోటీతత్వం, ట్యూషన్ల కోసం ఆట సమయాన్ని తగ్గించడం, ఎక్కువ బరువున్న స్కూల్ బ్యాగ్‌లు



మోయడం వంటివి మానసిక ఆందోళనను పెంచుతాయి. ఈ అధిక ఒత్తిడి గుండె క్షీణతకు దారితీసే ప్రమాదం ఉంది.

తల్లిదండ్రులు నిరంతరం బాగా చదవాలి అని ఒత్తిడి చేయడం కంటే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ముఖ్యం.పిల్లల్లో గుండె సమస్యలు రాకుండా నిరోధించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పండ్లు, కూరగాయలు, పప్పులు, తక్కువ కొవ్వు, తక్కువ చక్కెర ఉన్న ఆహారాలను ఇవ్వండి. వేయించిన, ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను పూర్తిగా తగ్గించండి. ప్రతి రోజు కనీసం 30 నుండి 45 నిమిషాలు పాటు పిల్లలు ఆరుబయట ఆడుకోవడానికి, వాకింగ్‌కు లేదా ఇతర ఆటలకు కేటాయించేలా చూడాలి. ప్రకృతికి దగ్గరగా ఉండటం వల్ల వారు చురుకుగా ఉంటారు.పిల్లలపై చదువు విషయంలో అనవసరమైన ఒత్తిడి పెట్టకండి. వారికి తగినంత విశ్రాంతి, ఆట సమయాన్ని ఇవ్వండి. మానసిక ఆందోళనలను గుర్తించి, వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరించండి. కుటుంబంలో గుండె సమస్యలు ఉంటే, క్రమం తప్పకుండా పిల్లల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయించాలి.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
## మార్కెట్

### టాటా ప్రియులకు గుడ్‌న్యూస్..

## మార్కెట్‌ను షేక్ చేసే సరికొత్త కారు!




టాటా మోటార్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త టాటా సియెర్రా నవంబర్ 25, 2025న లాంచ్ కానున్న నేపథ్యంలో అధికారికంగా ఆవిష్కరించబడింది.ఈ పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ అనే బహుళ పవర్‌ట్రెయిన్ ఎంపికలలో వస్తుందని ఆటోమేకర్ ధృవీకరించింది. గతంలో టాటా సియెర్రాలో అత్యంత ప్రజాదరణ పొందిన వాహనాల్లో ఒకటి. తరువాత దీనిని నిలిపివేసారు. కానీ ఇప్పుడు కంపెనీ దీనిని కొత్త అవతార్‌లో ప్రవేశపెట్టింది. ఈ కొత్త కారు పాత డిజైన్‌ను కలిగి ఉంది. కానీ కొత్త ఫీచర్లు, లుక్‌లతో ప్రజలను ఆశ్చర్యపరిచింది.కొత్త సియెర్రా డిజైన్ పాత మోడల్‌ను గుర్తుకు తెస్తుంది. కానీ ఆధునిక లక్షణాలను కలిగి ఉంది. ప్రయాణీకుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని అనేక మంచి లక్షణాలను అందించింది. ఇందులో డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, వైర్‌లెస్ ఛార్జింగ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వెనుక సన్‌షేడ్‌లు, 360-డిగ్రీ కెమెరా, లెవల్-2 (అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్) వంటి అనేక హైటెక్ ఫీచర్లు ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం ఇది 6 ఎయిర్‌బ్యాగులు,(యాంటీ-క్రాష్ బ్రేకింగ్ సిస్టమ్),(ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్), హిల్ అసిస్ట్,(టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్) వంటి లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనితో పాటు ఇది లేన్ అసిస్ట్, ఆటో బ్రేకింగ్ లక్షణాలను కూడా అందిస్తుంది. ఇది ఆటో డిమ్మింగ్ పనోరమిక్ సన్‌రూఫ్, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, యాంబియంట్ లైటింగ్ మొదలైన అనేక శక్తివంతమైన లక్షణాలను కూడా అందిస్తుంది.కొత్త టాటా సియెర్రా లోపలి భాగం కూడా చక్కగా రూపొందించింది. క్యాబిన్‌లో ట్రిపుల్-స్క్రీన్ సెటప్ ఉంది. ఇందులో 12.3-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 12.3-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ముందు ప్రయాణీకుల కోసం 12.3-అంగుళాల డిస్‌ప్లే ఉన్నాయి. డాల్బీ అట్మోస్‌తో కూడిన 12-స్పీకర్ బ్లాక్ ఆడియో సిస్టమ్‌ను అందించింది.సియెర్రా మోడల్ 1.5 పెట్రోల్, 1.5 డీజిల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఎలక్ట్రిక్ వెర్షన్ రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో వస్తుంది. 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించగలదు. మిడ్-సైజ్ విభాగంలో, కొత్త సియెర్రా హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, స్కోడా కుషాక్, వోక్స్‌వ్యాగన్ టైగన్, హోండా ఎలివేట్, మారుతి గ్రాండ్ విటారా, విక్టోరిస్, మరియు టయోటా హై-రైడర్ వంటి వాటితో పోటీ పడనుంది. ఎంట్రీ-లెవల్ పెట్రోల్ వెర్షన్ ధర సుమారు రూ.11 లక్షలు ఉంటుందని, టాప్-ఎండ్ ట్రిమ్ ధర సుమారు రూ.20 లక్షలు ఉంటుందని అంచనా. టాటా సియెర్రా ధర రూ.25 లక్షల మధ్య ఉంటుందని అంచనా.



# అయిల్ కంపెనీలపై అమలులోకి అమెరికా ఆంక్షలు

### భారత చమురు సరఫరాపై ప్రభావం పడుతుందా?




రెండోసారి అధికారంలోకి వచ్చాక మిత్ర, శత్రు భేదం లేకుండా అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ అనేక దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలోనే..రష్యాకు చెందిన ఇంధన సంస్థలపై ఆంక్షలు విధించారు. ఏకంగా రోస్‌నెఫ్ట్-లుకోయిల్, వాటి మెజారిటీ యాజమాన్యంలోని అనుబంధ సంస్థలపై అమెరికా నిషేధం నవంబర్ 21 నుండి అమల్లోకి వచ్చింది. దీని వలన ఈ కంపెనీల ముడి చమురును కొనుగోలు చేయడం లేదా అమ్మడం దాదాపు అసాధ్యం.రష్యాలోని ప్రధాన ముడి చమురు దిగుమతిదారులపై అమెరికా కొత్త నిషేధం అమల్లోకి వచ్చిన తర్వాత, పూర్తిగా కాకపోయినా, సమీప భవిష్యత్తులో భారతదేశంలోకి రష్యన్ చమురు దిగుమతులు బాగా తగ్గుతాయని ఇంధన మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సంవత్సరం భారతదేశం రోజుకు సగటున 1.7 మిలియన్ బ్యారెళ్ల రష్యన్ చమురును దిగుమతి చేసుకుంది. ఆంక్షలకు ముందు ఇది ఎక్కువగా ఉంది. శుద్ధి కర్మాగారాలు చౌక చమురు కొనుగోళ్లను పెంచడంతో నవంబర్‌లో దిగుమతులు రోజుకు 18.19 మిలియన్ బ్యారెళ్లుగా అంచనా వేశారు. డిసెంబర్-జనవరి మధ్యలో సరఫరాలో గణనీయమైన తగ్గుదల ఉంటుందని, విశ్లేషకులు రోజుకు 4,00,000 బ్యారెళ్లకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. సాంప్రదాయకంగా పశ్చిమాసియా చమురుపై ఆధారపడిన భారతదేశం, ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై దాడి తర్వాత రష్యా నుండి చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది.పాశ్చాత్య ఆంక్షలు, యూరోపియన్ డిమాండ్ తగ్గడం వల్ల రష్యన్ చమురు బాగా తగ్గింపుతో లభ్యమైంది. ఫలితంగా, భారతదేశం-రష్యన్ ముడి చమురు దిగుమతులు మొత్తం దిగుమతుల్లో ఒక శాతం నుండి దాదాపు 40 శాతానికి పెరిగాయి. నవంబర్‌లో రష్యా భారతదేశానికి అతిపెద్ద సరఫరాదారుగా కొనసాగింది. మొత్తం దిగుమతుల్లో దాదాపు మూడో వంతు వాటా కలిగి ఉంది."సమీప భవిష్యత్తులో, ముఖ్యంగా డిసెంబర్-జనవరి నెలల్లో భారతదేశానికి రష్యా ముడి చమురు దిగుమతుల్లో స్పష్టమైన తగ్గుదల ఉంటుందని భావిస్తున్నాము" అని కెప్లర్‌లో శుద్ధి, మోడలింగ్ చీఫ్ రీసెర్చ్ అనలిస్ట్ సుమిత్ రిటోలియా అన్నారు. అక్టోబర్ 21 నుండి సరఫరాలు మందగించాయి. అయితే రష్యా మధ్యవర్తులను, ప్రత్యామ్నాయ ఫైనాన్సింగ్‌ను నిర్వహించే సామర్థ్యాన్ని బట్టి తుది నిర్ణయాలు తీసుకోవడం జరిగింది." రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌పిసిఎల్ మిట్టల్ ఎనర్జీ, మంగళూరు రిఫైనరీ వంటి కంపెనీలు ఆంక్షలు విధించిన కారణంగా రష్యన్ చమురు దిగుమతులను నిలిపివేశాయి. దీనికి మినహాయింపు నయారా ఎనర్జీ, రోస్‌నెఫ్ట్ మద్దతు ఇస్తుంది. %జుఖ% ఆంక్షల తరువాత ఇతర వనరుల నుండి సరఫరాలకు అంతరాయం కారణంగా రష్యన్ చమురుపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.నయారాకు చెందిన వాడినార్ ప్లాంట్ తప్ప, ఏ భారతీయ శుద్ధి కర్మాగారం %ాఖీూజ% నియమించిన సంస్థలతో సంబంధం ఉన్న రిస్క్‌లను తీసుకోవాలనుకోలేదని రిటోలియా అన్నారు. కొనుగోలుదారులు తమ ఒప్పందాలు, సరఫరా మార్గాలు, యాజమాన్యం, చెల్లింపు మార్గాలను పునర్నిర్మించడానికి సమయం పడుతుంది. గత రెండు సంవత్సరాలుగా చౌకైన రష్యన్ చమురు భారతీయ శుద్ధి కర్మాగారాలకు గణనీయమైన లాభాలను అందించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత ఉన్నప్పటికీ పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను స్థిరంగా ఉంచిందని విశ్లేషకులు అంటున్నారు. భారతదేశం తన చమురు అవసరాలలో 88% దిగుమతుల ద్వారా తీరుస్తుంది. కొత్త అమెరికా నిషేధం పూర్తిగా అమలు కావడంతో, భారతదేశం-రష్యన్ చమురు దిగుమతులు అస్థిర, అనిశ్చిత దశలోకి ప్రవేశించాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రష్యా నుండి చమురు పూర్తిగా ఆగదు. కానీ సమీప భవిష్యత్తులో తగ్గుతాయని నిపుణులు భావిస్తున్నారు.

### రూ. 5 లక్షల విలువైన బంగారం కొనుగోలు చేస్తే

# 2030లో దాని విలువ ఎంత?

గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు వేగంగా పెరిగాయి . గత నాలుగు నుండి ఐదు సంవత్సరాల ట్రాక్ రికార్డ్‌ను పరిశీలిస్తే , బంగారం ధర దాదాపు రూ.1.50 లక్షలకు (సుమారు %వి%1.50 లక్షలు) చేరుకుంది.దాని రికార్డు ధర పెరుగుదల కొనసాగుతోంది. ఢిల్లీలో నేటి ధర 10 గ్రాములకు రూ.1,25,990 . ఇది 24 క్యారెట్ల బంగారం ధర. ఒక రోజు క్రితం నవంబర్ 22న బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,24,120. ఇది ఒక రోజులో రూ.1,870 పెరుగుదలను సూచిస్తుంది. మారుతున్న ప్రపంచ, దేశీయ వాతావరణం పెట్టుబడిదారులను బంగారం వైపు ఆకర్షించింది . ప్రధాన ప్రశ్న ఏమిటంటే నేడు బంగారంలో పెట్టుబడి పెడితే రాబోయే నాలుగు నుండి ఐదు సంవత్సరాలలో ఎంత రాబడిని ఆశించవచ్చు. ఈరోజు రూ.5 లక్షల విలువైన బంగారాన్ని కొనుగోలు చేస్తే 2030 నాటికి ఎంత రాబడిని ఆశించవచ్చో తెలుసుకుందాం




.భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి సాధనం మాత్రమే కాదు అకాల సంప్రదాయాలలో కూడా ఒక భాగం. వివాహాలు, ఇతర వేడుకలు వంటి మతపరమైన వేడుకలకు బంగారు ఆభరణాలు అవసరమని భావిస్తారు. ఆర్థిక సంక్షోభ సమయాల్లో కూడా ఇది సహాయపడుతుందని నమ్ముతారు. దీనికి అతిపెద్ద కారణం బంగారం ధరలలో దీర్ఘకాలిక పెరుగుదల. అయితే, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ప్రపంచ, దేశీయ ఆర్థిక అనిశ్చితి డిమాండ్ వేగంగా పెరగడానికి దారితీశాయి. ధరలు కూడా బాగా పెరిగాయి. 2000 నుండి 2025 వరకు ట్రాక్ రికార్డ్‌ను పరిశీలిస్తే వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉంది . ఈ 25 సంవత్సరాలలో బంగారం ధరలు ప్రతికూలంగా మారాయి.

**ధరలు ప్రతి సంవత్సరం పెరుగుతాయి:** 25 సంవత్సరాల క్రితం 2000 సంవత్సరంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముకు రూ. 4,400 ఉండగా , ఇప్పుడు అది రూ. 1.25 లక్షలకు చేరుకుంది. 2000-2025 మధ్య బంగారం వార్షిక ధరలను పరిశీలిస్తే బంగారం సగటున 25 నుండి 35 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది . రాబోయే సంవత్సరాల్లో కూడా బలమైన ధర రాబడిని నిపుణులు అంచనా వేస్తున్నారు. అందుకే మీరు నేటి ధరకు రూ.5 లక్షల విలువైన బంగారాన్ని కొనుగోలు చేస్తే మీరు రెట్టింపు కంటే ఎక్కువ రాబడిని పొందవచ్చు.

**2030లో బంగారం ధరలు ఎంత పెరగవచ్చు?**

బంగారం ధరలను ట్రాక్ చేసే నిపుణులు, అనేక నివేదికలు సానుకూల రాబడిని అంచనా వేస్తున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆర్థిక అనిశ్చితి దీనికి కారణం. ఇది ప్రపంచ, దేశీయ మార్కెట్లలో బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది. ఇది ధరలలో సహజ పెరుగుదలకు దారితీస్తుంది. బంగారం ధరలు ఈ రేటుతో పెరుగుతూ ఉంటే 2030 నాటికి అది రూ.2.50 లక్షలకు చేరుకుంటుందని అనేక నివేదికలు సూచిస్తున్నాయి. ఇంకా, కొన్ని నివేదికలు 10 గ్రాముల బంగారం ధర రూ.7 లక్షల నుండి ?7.50 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నాయి .బంగారం ధరలు మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయి. ఈ నివేదిక పెట్టుబడిదారుల అభిప్రాయాలు, మార్కెట్ ధోరణులు, కొన్ని నివేదికలపై ఆధారపడి ఉంటుంది. టీవీ9 పెట్టుబడి సలహాను అందించదు. బంగారంలో పెట్టుబడి పెట్టే ముందు ఆర్థిక నిపుణులు, పెట్టుబడిదారులను సంప్రదించండి

## రెడ్డి సోదరులు సమన్వయంతో సహకరించుకోవాలి

### రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహదేవపురం రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై రెడ్డి కుల బంధువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదరులందరూ ఐకమత్యంతో సమన్వయంగా ఉంటూ ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

### గడ్డం శేఖర్ యాదవ్



**రాజేంద్రనగర్ నవంబర్ 23(నినాదం) :** సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు వరము లాంటిదని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మల్లేష్ యాదవ్ కు 82500, ఖలీల్ సిద్ధికి 35000 లు లబ్దిదారుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు వరం లాంటిదని ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమములో ఎంపిటిసి అశోక్, విహెచ్.శేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పండు, ఆజిజ్, ఇంతియాజ్, పాండు యాదవ్ శ్రీనాథ్, జగదీష్, సందీప్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

## పుట్టినరోజు వేడుకలు



**వికారాబాద్, నవంబర్ 23(నినాదం):** జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనతి కాలంలో ప్రజాధారణ పొందిన మేటి నాయకుడని కొనియాడారు. ఆయన కు పరోక్ష సైన్యం ఉందని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజలకు నిస్వార్ధ దేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఉన్నత స్థాయి ఉద్యోగం వదులుకొని ప్రజాసేవకోసం స్థాయిని వదిలి ప్రజల మధ్య చేరిన ఘనత ఆయన స్వంతమని వారన్నారు. ముఖ్యంగా యువలో ఆయన క్రేజీ అమోగమని అది ఒకనాటికి విస్ఫోటనం చెందడం ఖాయమని వారు ధీమావ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యాంగా ఉండి ప్రజలకు సేవలంధించాలాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జామ చంద్రం, కద్చర్ల సుధాకర్, బక్కని శేఖర్, చంటి, అసిఫ్, రాంచంద్రయ్య, ఎం శేఖర్, చరణ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావసరాలకు వేదికలుగా..

# కమ్యూనిటీ భవనాలు ఉపయోగపడాలి

### ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ "బి" లో మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు జ్ఞాపకార్థం వారి తనయుడు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ తన సొంత ఖర్చులతో నిర్మింప చేసిన యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రతి కాలనీ, బస్తీల అభివృద్ధే లక్ష్యంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నామని, ప్రజా శ్రేయస్సు, సంక్షేమానికి వేదికగా కమ్యూనిటీ హాల్ నిలవాలన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రతి బస్తీలో కమ్యూనిటీ హాల్ లో నిర్మించామని, రానున్న రోజుల్లో అన్ని బస్తీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల



శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, సుంకరి చందు, రాములు గౌడ్, బోయిని మహేష్, ప్రసాద్, శ్రవణ్, శివ నాయక్, యువ చైతన్య



వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి శివ కుమార్, ఉపాధ్యక్షులు రుద్ర దూలప్ప, సభ్యులు తిరుపతి రెడ్డి, అశోక్, నరసింహ, రమేష్ రఘుపతి రాములు, నర్సింగ్ యాదవ్, చారి, వెంకటేష్, శివకుమార్, శివారెడ్డి, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులను పెంపొందించాలి

### బిజెపి నేత శ్రీనివాస్ వర్మ



**అల్వాల్, నవంబర్ 23( నినాదం):** అల్వాల్ పట్టణ పరిధిలోని పాత అల్వాల్ లోని ప్రభుత్వ ఆసుపత్రి రోజురోజుకు ప్రజల ఆదరణ పొందుతున్న నేపథ్యంలో ఆసుపత్రిలో వసతులు పెంపొందిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి రాష్ట్ర నాయకుడు కే శ్రీనివాస్ శర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం అల్వాల్ లో ఆయన మాట్లాడుతూ అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఇటీవల నూతన ప్రాంగణాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. భవన సముదాయంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ తో పాటు గా హాలోపతి ఆయుర్వేదం . హోమియోపతి సంబంధించి వైద్య సేవలను అందుతున్నాయన్నారు. ప్రభుత్వ పరంగా డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలతో పాటుగా పరిసరాల ప్రాంతాలకు చెందిన ప్రజలు పౌరులుఆదరణ కోరుతుందని ఫలితంగా వైద్య సేవలకు సంబంధించి రోజురోజుకు ఆస్పత్రి సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని శ్రీనివాస్ వర్మ వివరించారు. ఈ క్రమంలో ప్రస్తుతం నిర్మిస్తున్న నూతన భవన సముదాయము భవిష్యత్తులో ఏ మాత్రము సరిపోదని ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం ఆస్పత్రి భవన సముదాయము పై అదనంగా మరో అంతస్తు నిర్మించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే. ఎంపీలు తగినన్ని నిధులు కేటాయించాలంటూ శ్రీనివాస్ వర్మ సూచించారు. ప్రస్తుతం ప్రతిరోజు ఆసుపత్రికి వస్తున్న గర్భిణీ స్త్రీలు సంఖ్య గణనీయంగా పెరుగుతుందని. అవుట్ పేషంట్ సైతం నిత్యము పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి తరలివస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం కొనసాగుతున్న ఆసుపత్రి కనీసం మరో 15 నుంచి 20 బెడ్‌ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఆస్పత్రి భవన సముదాయంపై అదనంగా మరో అంతస్తులు నిర్మించడం ద్వారా ఆయుర్వేదం. హోమియోపతి వేరువేరుగా విభాగాలను రూపొందించాలని సూచించారు. సంబంధిత అధికారులు ఇట్టి విషయం తగిన శ్రద్ధ వహించాలని శ్రీనివాస్ వర్మ కోరారు ఫలితంగా ప్రజలకు అన్ని విభాలుగా అందుబాటులో ఉండే విధంగా అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి తీర్చిదిద్దాలని శ్రీనివాస్ వర్మ విజ్ఞప్తి చేశారు.

## ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ స్థానికుల ఆందోళన



**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ సుచిత్ర ఎక్స్ రోడ్స్ వద్ద మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో సుచిత్ర నుండి మేడ్చల్ వరకు మంజూరై నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులు నిరవధికంగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ పనులను వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడగా, ఎం.పి ఈటెల రాజేందర్ వెంటనే కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి, ఫ్లైఓవర్ పనుల ఆలస్యంతో స్థానిక ప్రజలు ప్రతిరోజూ జాతీయ రహదారిపై ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు ఇబ్బందులను వివరించారు. తదుపరి, నితిన్ గడ్కరీ ఈటల రాజేందర్ కలిసి ఎన్‌హెచ్ హైవే అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి, సుచిత్ర-మేడ్చల్ హైవే రోడ్, ఫ్లైఓవర్ పనులను తక్షణమే పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎం.పి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కట్టుబడి, ప్రతి అభివృద్ధి పనిని వేగంగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత సింహారెడ్డి మెట్రో సాధన సమితిసభ్యులకు హామీ ఇచ్చారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**అల్వాల్, నవంబర్ 23( నినాదం):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, అల్వాల్ డివిజన్ పరిధిలోని ముత్యం రెడ్డి నగర్ ఫేజ్-1, 2లో రూ. 7.7 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన ల్యాండ్‌స్కేప్ పార్కులు, బోర్‌వెల్స్, సిట్టింగ్ బెంచీలు, పాత్ వే తదితర పార్కు సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. భారతి నగర్‌లో రూ. 18 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ నిర్మాణ పనులను ఆయన స్థానిక నాయకులు, ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్వాల్ డివిజన్ అభివృద్ధి పట్ల తన కట్టుబాటు ఎల్లప్పుడూ కొనసాగుతుందని, ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు నిరంతర ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సూచించిన ప్రతి అభివృద్ధి అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయించే దిశగాపనిచేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక కాలనీవాసులు రామలింగారెడ్డి, సూర్యప్రకాశ్ రెడ్డి, సతీష్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, జస్వీర్, రెహమత్, ఆరిఫ్, సాజీద్, బి ఆర్ ఎస్ నాయకులు శరణ గిరి, నరేష్,రాజశేఖర్ రెడ్డి, ప్రశాంత్, లోకేష్, వీణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇబ్రహీం ఖాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఏ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం ఖాన్ గత కొన్ని రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకోగా ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు స్థానిక పార్టీ నేతలతో కలిసి ఇంబ్రహీంఖాన్ ను నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గార్లతో పాటుగా కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కాప్రా, నవంబర్ 23 (నినాదం) :** కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ తాళ్ళ బాయి వద్ద 9 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు బద్రుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్. ఎల్. సి



**అల్వాల్, నవంబర్ 23 (నినాదం):** నారాయణ పాఠశాల ఆల్వాల్ క్యాంపస్ లో ఈ కిడ్స్ ఎస్.ఎల్.సి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంగా విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు పాల్గొని వివిధ ప్రశ్నల రూపంలో విద్యార్థులయొక్క సామర్థ్యాలను గ్రహించగలిగారు. వారు ఎంతో గొప్ప అనుభూతిని కూడా పొందారు. ఇలాంటి విద్యార్థులు యొక్క నైపుణ్యాలను స్వయంగా తల్లిదండ్రులు తెలుసుకోవడం అనేది చాల మంచి విషయమని, ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నారాయణ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎం.గోపాలరెడ్డి, ఎజియమ్.పురుషోత్తమరెడ్డిగా, ఆర్అండ్‌డి హెడ్. అబేద, కో. ఆర్డినేటర్ అంబిక, ప్రిన్సిపల్ ఉమనాగా లక్ష్మి, ఈకిడ్స్ వైస్ ప్రిన్సిపాల్. హర్షిత, ఎ.వో. మల్లికార్జున్ , పి ఈ టి. వంశీ మరియు ఈకిడ్స్ టీచర్లు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆరోగ్యం : భరత్ సింహారెడ్డి

### బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేస్-3 లో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్ సందర్బంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పాల్గొని రక్త దానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్స్) అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్,సురేష్,శ్రవణ్ బోస్,మహేష్,చంటి,సతీష్ చక్రవర్తి,జగదీశ్,పాపయ్య దొర,హర్ష తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్

## చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన గార్గే శ్రీనివాస్, షాధన్ మస్రత్, ఎ. సావిత్రి, తాసీన్ బేగం గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధిలో దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఆదివారం తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయ్యే ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### బాలల వికాసానికి చదువుతో పాటు

# అదనపు కార్యకలాపాలు ముఖ్యం






### రిథం డాన్స్ అకాడమీ కొరియోగ్రాఫర్ నరసింహులు

**జవహర్‌నగర్, నవంబర్ 23 (నినాదం):** బాలల వికాసానికి చదువుతోపాటు అదనపు (ఎక్స్ ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్) కార్యకలాపాలు అవసరమని రిథం డాన్స్ అకాడమీ కొరియోగ్రాఫర్ కోన్నేటి నరసింహులు పేర్కొన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రిథం డాన్స్ అకాడమీలో ఆదివారం జరిగిన నృత్య కళాశాలలో పిల్లలు వారి తల్లిదండ్రులతో జరిగిన సమావేశంలో కళాశాల స్థాపకుడు, కొరియోగ్రాఫర్ నరసింహులు హాజరై మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమీ పిల్లల అభివృద్ధికి వారి మానసిక వికాసానికి నృత్యం కీలకమైన పాఠ్యాంశమని, నృత్యం వినోదాన్ని మించి శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. మానవుని శరీరానికి మానసిక వికాసానికి నృత్యం అనువైన యోగ సాధనమని నృత్యం ద్వారా హృదయ ఆరోగ్యం మానసిక ఉల్లాసం మెరుగుపడి పిల్లలు శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. సంతు లలిత ఆహారం శక్తి పెంపుదల శారీరక లక్షణాలతో మనిషి సర్వతో ముఖాభివృద్ధి చెందుతాడన్నారు. అదనపు కార్యకలాపాల ద్వారా జ్ఞాపకశక్తి ఆపరేటివ్ నైపుణ్యాల పెరుగుతాయని బాలలుకు నృత్యం ద్వారా రొటీన్ గా నేర్చుకునే ప్రక్రియల వల్ల జ్ఞాపకశక్తి పదును పెడుతుందని క్రమశిక్షణ అలవడుతుందని, పరిష్కారం, తార్కికశక్తి, గతి తార్కిక భౌతికవాదం, మొదలైనటువంటి కాగ్నిటివ్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మానసిక నియంత్రణ కు నృత్యం ఒక మార్గమని భావాలను వ్యక్త పరచడానికి నృత్యం ఒక గొప్ప సాధనమన్నారు. పిల్లలకు సమతుల ఆహారం ఆరోగ్యం ఆత్మవిశ్వాసం అందించే ఉత్తమ మార్గం నృత్యమేనని తెలిపారు. ఇది కేవలం వినోదమే కాకుండా పిల్లల భవిష్యత్తుకు దారి చూపే ఆరోగ్యకరమైన అడుగు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా పడిపూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ నవంబర్ 23 ( నినాదం):** మణికొండ అయ్యప్ప మహా పడిపూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఆదివారం మణికొండ శివాలయంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప భక్తులు, గురుస్వాములు, భక్త జనులు భారీ సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసమయం చేశారు. ఈ కార్యక్రమం లో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి గురుస్వామి, మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి , నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు గురుస్వామి,



రాజేంద్రగౌడ్ , నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్నాహక సమావేశంలో ప్రణవ్



**జమ్మికుంట, నవంబర్ 23 (నినాదం) :** హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ టూ వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెకానిక్ భవిష్యత్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మెకానిక్ లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెకానిక్ ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో తగిన ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల జీవితాల మధ్య మెకానిక్ ల భవిష్యత్ ఆధారపడి ఉందని, స్థానిక సమస్యలపై తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. సభ్యులకు ఐడి కార్డులు, నియామక పత్రాలను అందజేసిన అనంతరం ప్రణవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మెకానిక్ సంఘ రాష్ట్ర కార్యవర్గం, హుజూరాబాద్ మెకానిక్ కార్యవర్గం, హుజూరా బాద్ పట్టణ, మండల అధ్యక్షులు, నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### సురభి ఉడిపి వెజ్ రెస్టారెంట్‌ను
## ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, నవంబర్ 23(నినాదం) :** కరీంనగర్ నగరంలోని కమాన్ నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన సురభి ఉడిపి వెజ్ రెస్టారెంట్ ను ఆదివారం రోజున సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ, నగర ప్రజలకు అందుబాటు ధరలలో మంచి రుచికరమైన వంటకాలు, చైనీస్, ఫాస్ట్ ఫుడ్ రక, రకాల వంటకాలను అందిస్తున్నా సూరబి హెూటల్ యాజమాన్యం. దేశాయి భాస్కర్, దేశాయ్ సుధాకర్, లను అభినందించారు. సూడా చైర్మన్ తో కలిసి గంగుల టిఫిన్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డ వేణి మధు, స్థానిక డివిజన్ నాయకులు, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవి వర్మ, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్ , నాయకులు మిడిదొడ్డి నవీన్ , ధీరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూజలు



**మల్యాల, నవంబర్ 23( నినాదం):** స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా ఆదివారం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి- శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా, మండల, పట్టణ, అధ్యక్షులు ముత్యపు శంకర్, శనగరపు తిరుపతి, కటకం వినయ్, చొప్పదండి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి నేరెళ్ల సతీష్ రెడ్డి, నాయకులు దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, రామలింగారెడ్డి, మ్యాక లక్ష్మణ్ ,కంచర్ల లక్ష్మణ చారి, వీరబత్తిని ప్రతాప్, అగంతపు వంశీ, సంత ప్రకాష్ రెడ్డి, ముత్యాల నర్సింహారెడ్డి, తిరుపతి రెడ్డి, మారంపల్లి గంగాధర్, మిర్తీ శ్రీను, నులుగొండ సురేష్, బండి రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొన్నంను కలిసిన కార్పొరేషన్
## డిసిసి అధ్యక్షుడు అంజన్ కుమార్



**కరీంనగర్, నవంబర్ 23(నినాదం) :** జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కరీంనగర్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన వైద్యుల అంజన్ కుమార్ మొట్టమొదటిసారి ఆదివారం రోజున హుస్నాబాద్ పర్యటనలో భాగంగా మర్యాద పూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కార్పొరేషన్ డిసిసి అధ్యక్ష హెూదాలో రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకునేందుకు పార్టీ శ్రేణులను సమన్వయం చేసి గ్రూపులకు అతీతంగా పార్టీని పటిష్టం చేస్తానని వైద్యులు అంజన్ కుమార్, పొన్నం ప్రభాకర్ తో తెలిపినారు. ఆయన వెంట కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కంకణాల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, వీర దేవేందర్, సిరిపురం మనోజ్, నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజకుమార్, తదితరులు ఉన్నారు.

## లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలి

### తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్



**కరీంనగర్, నవంబర్ 23(నినాదం) :** కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లుప్రమాదకరంగా ఉన్నాయని. వాటిని తక్ష ణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. వీటి ద్వారా కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతారని, దినసరి లేబర్ కు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని. బడాబాబుల చేతిలో లేబర్ కోడ్ ఉండిపోతుంది అని అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకపోతే కార్మిక ఉద్యమం చేపడతామని ఆదివారం రోజున ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైద్య సేవలో "సంజీవని"

### ఘనంగా మూడవ వార్షికోత్సవ వేడుకలు
### మెరుగైన వైద్యాన్ని అందించడమే మా లక్ష్యం



**జమ్మికుంట, నవంబర్ 23 (నినాదం) :** ఆపదలో ఉన్నవారికి అపర సంజీవినిగా వైద్య సేవలు అందిస్తూ అందరి మన్నలను పొందుతుంది సంజీవిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి. జమ్మికుంట పట్టణంలో మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమైన సంజీవని మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి మూడో వార్షికోత్సవ వేడుకలను శు క్రవారం ఆస్పత్రి ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమైన సంజీవని ఆసుపత్రిలో వివిధ రకాల వైద్య సేవలను అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు. డాక్టర్లే యజమాన్యంగా నడుస్తున్న ఆసుపత్రి సంజీవనిలో అన్ని రకాల సదుపాయాలతో పాటు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్నికరీంనగర్ హన్మకొండ వరంగల్ లాంటి నగరాలలో లభించే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో జమ్మికుంటలో అందిస్తున్న ఏకైక ఆసుపత్రి సంజీవని అనడంలో ఎలాంటి సందేహం లేదు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే ఆసుపత్రిలో లభించడం అది సంజీవని ఆసుపత్రికి దక్కుతుంది. డాక్టర్ ఊడుగుల సురేష్ ఎండి జనరల్ ఫిజీషియన్ తన సేవలను అందిస్తూ ఎంతో మంది పేద ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తూ పేదల డాక్టర్గా పేరుపొందారు. వైద్య వృత్తిలో గోల్డ్ మెడల్ సాధించిన యువ డాక్టర్ సురేష్ తను నాడిపడితే రోగం నయమవుతుందని ప్రజలు నమ్మే పరిస్థితి లో పట్టణ ప్రజలు ఉన్నారు. ఒకవైపు సంజీవనిలో వైద్య సేవలు అందిస్తూనే మరోవైపు ఉచిత హెల్త్ క్యాంపు ల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ఆసుపత్రి సంజీవని.

**ఊపిరితిత్తుల డాక్టర్ గా డాక్టర్ కిషోర్ కామిశెట్టి సేవలు**

సంజీవని ఆసుపత్రి లో ప్రముఖ వైద్యుడు డాక్టర్ కిషోర్ కామిశెట్టి సేవలు వెలకట్టలేనివి. ఊపిరితిత్తుల వైద్యులుగా పేరుపొందిన కిషోర్ కరోనా కష్టకాలం నుండి ఇప్పటివరకు ఎంతోమందికి తన వైద్య సేవల ద్వారా మెరుగైన వైద్యాన్ని అందించి ప్రాణాలను నిలబెట్టిన డాక్టర్ గా పేరు పొందారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల సమస్యలకు ప్రత్యేక డాక్టర్ గా 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు.

**ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ ముషం సురేష్**

సంజీవని ఆసుపత్రిలో మరో వైద్య నిపుణులు ఆర్థోపెడిక్ డాక్టర్ ముషం సురేష్ సేవలు అందిస్తున్నారు. సుమారు 10 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన సురేష్ ఎన్నో కష్టతరమైన ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసి మంచి పేరు సంపాదించుకున్నారు. ఎంతోమంది ప్రమాదాలకు గురై అవయవాలు తీసేయాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ తన మెరుగైన వైద్యంతో వారిని కాపాడి వారికి వైద్య సేవలు అందించిన గొప్ప డాక్టర్ సురేష్.

**స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ అనిత, ప్రణీత..**

జమ్మికుంట లో ఏర్పాటుచేసిన సంజీవని ఆసుపత్రిలో స్త్రీలకు ఁల అనిత, డాక్టర్ ముషం ప్రణీత. సంతానం లేని వారికి సంతాన సౌపల్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించి ఎంతోమంది తల్లులకు మాతృ యోగం కల్పించిన డాక్టర్లుగా పేరుపొందారు. అతి చిన్న వయసులోనే ఎన్నో ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసి సక్సెస్ రేటు సాధించి స్త్రీలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న ఘనత వీరికే దక్కుతుంది.

**ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి...**
**సంజీవని ఆసుపత్రి వైద్య బృందం..**

మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన సంజీవని ఆసుపత్రి ఈరోజు ప్రజల ఆశీస్సులతో నాలుగో సంవత్సరంలోకి అడుగుపెడుతుందని ఇప్పటివరకు ఎంతోమందికి మెరుగైన వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను కాపాడమని భవిష్యత్తులో కూడా ఇలాగే మా వైద్య సేవలను అందిస్తూ ముందుకు కొనసాగుతామని ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. మూడు సంవత్సరాలుగా మాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులకే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉచిత వైద్య సేవలు అందిస్తూ సేవలు చేయడంలో సంజీవని ఆసుపత్రి ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని వారు వెల్లడించారు.

## చెక్ డాం కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఇసుక మాఫియా కుట్ర చేసిందా..?
### విచారణ జరిపి నిగ్గు తేల్చాలి....?
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**జమ్మికుంట నవంబర్ 23 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని గుంపుల- శంభనపల్లి వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? ఇసుక మాఫియా తమ వ్యాపారానికి అడ్డుగా చెక్ డ్యాం ఉందని కూల్చి వేసిందా ..? అనే విషయంపై నిజా లను నిగ్గు తేల్చాలని , ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని , అట్టి వారిపై పిడి యాక్ట్ పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. - శంభనపల్లి - గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభనపల్లి - గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా , లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ , దర్యాప్తు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి , ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం , పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచి పోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, పాల్గొన్నారు.


## వీఆర్‌ఏలను పునర్నియామకం చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**కరీంనగర్, నవంబర్ 23(నినాదం) :** వీఆర్వోలు, వీఆర్ఏల సేవలను గుర్తించి గ్రామ పరిపాలన అధికారులుగా పునర్నియామకం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యోగుల కృతజ్ఞతలు గత ప్రభుత్వం వీఆర్ఓలు, వీఆర్ఏలను అవినీతి ఆరోపణలతో ముద్ర వేస్తూ రెవెన్యూ వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిన్నటివరకు నిశ్శబ్ధంగా సేవలు అందించిన చిన్న ఉద్యోగుల హృదయాలను తీవ్రంగా కలిచివేసింది. వివిధ శాఖలకు బదిలీలు చేయడం వల్ల వారి ఉద్యోగ భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. అలాంటి పరిస్థితుల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోలు, వీఆర్ఏల సేవలను గుర్తించి మళ్లీ గ్రామ పరిపాలన అధికారులుగా నియమించడం ఉద్యోగుల్లో నూతన ఆశను కలిగించింది. ఈ నిర్ణయానికి వీఆర్వోల తరఫున ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అయితే, ఒక కీలక సమస్య ఇప్పటికీ పరిష్కార దశలోనే ఉంది. రెవెన్యూ విఆర్వో వ్యవస్థ రద్దు సమయంలో ఇతర డిపార్ట్మెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా బదిలీ అయిన ఉద్యోగులు తిరిగి రెవెన్యూ శాఖకు వచ్చినప్పటికీ, అక్కడ చేసిన సర్వీస్‌ను ప్రస్తుతం పరిగణలోకి తీసుకోవడం లేదు. దీని వల్ల పదోన్నతుల విషయంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వోలు ప్రారంభం నుండే రెవెన్యూ శాఖలో సేవలందించిన ఉద్యోగులైనందున, తమ గత సర్వీసును న్యాయబద్ధంగా లెక్కించ వలసినదిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఉద్యోగులు తమ విజ్ఞాపన పత్రాన్ని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ కి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా అందజేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ స్పందన ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, మీ ఆవేదనలో పూర్తి న్యాయం ఉంది. గ్రామ ప్రజలకు అండగా ఉండి ప్రజా సేవను నిర్వర్తించేది గ్రామ పరిపాలన అధికారులు. రెవెన్యూ వ్యవస్థలో మీకు ఉన్న అనుభవం అమూల్యం. గత సర్వీసును పరిగణలోకి తీసుకుని పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తాను. ప్రజా సంక్షేమ పథకాలను సమర్ధంగా అమలు చేయడంలో మీ పాత్రను ప్రభుత్వం గుర్తించేలా నివేదిక అందిస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగం లక్ష్మణ్ రావ్ రాగి శ్రీనివాస్ గంగారపు రమేష్ పోలు కిషన్ గ్రామ పరిపాలన అధికారులు నారాయణ గాలి బాలాజీ పున్న పరిశయ్య పిట్టల దుర్గ ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా సత్య సాయి బాబా
## శత జయంతి వేడుకలు

### భారీగా తరలివచ్చిన భక్తులు



**జమ్మికుంట నవంబర్ 23 (నినాదం) :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి మహెూ త్సవాలను స్థానికసత్య సాయి మందిరంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మందిరంలో ఉదయం ఓంకారం సుప్రభాత సేవ ,మహానగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసుకున్న విగ్రహానికి అభిషేకాలు నిర్వహించడంతోపాటు వేద పారాయణము, భజనలతో స్వామివారిని కీర్తించారు. స్వామి జయంతిని పురస్కరించుకొని ఐదు రోజులు ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని స్థానిక బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన పిల్లలకి మెమొంటోస్ ను అందజేశారు. దేవాలయంలో సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉయ్యాల సేవ భజన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ అందరూ స్వామి చూపిన మార్గంలో పయనిస్తూ అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అనే నినాదంతో జీవితాలను కొనసాగించుకుంటూ స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని అందరూ ఆరోగ్యంగా ఆనందంగా వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద విశ్వనాథం , డాక్టర్ సత్యం, గౌరీశెట్టి సత్యనారాయణ, గన్ను ఉపేందర్ తోపాటు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసానికై కరాటే శిక్షణ




**కరీంనగర్, నవంబర్ 23(నినాదం) :** ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆదివారం రోజున స్థానిక సిద్దార్థ హైస్కూల్ భగత్నగర్ లో నిర్వహించిన కరాటే పోటి పరీక్షలలో సుమారు 180 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కరాటేలోని వివిధ స్థాయి బెల్ట్ లను, సర్టిఫికెట్లను సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన అడిషనల్ డిసిపి భీంరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు ఆత్మవిశ్వాసానికై కరాటే శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసిరి శ్రీపాల్ రెడ్డి, ఒకినావా కరాటే సంస్థల చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్ పోటీ పరీక్షలు నిర్వహించగా ముఖ్యఅథితుల చేతులమీదుగా కరాటే బెల్ట్ లను, సర్టిఫికెట్లను ప్రధానం చేసినట్లు కరాటే శిక్షకుడు పుల్లూరి శ్రీనివాస్ తెలిపినారు.

# ధర్మపురి - సమస్యల వలయం

### అడుగు అడుగూ తిప్పలు.. మాడవీధులు అస్తవ్యస్తం
### డ్రైనేజ్ , పైప్ లైన్ తవ్వకాలతో ఉత్సవ మూర్తుల ఊరేగింపు సేవ నిలుపుదల







**నినాదం,ధర్మపురి ప్రతినిధి.** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి పట్టణం లో పలు రకాల సమస్యలు తాండవమాడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని పుర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల తాకిడి ఒక వైపు ఐతే, పట్టణాంతర్గత ప్రధాన మాడవీధులు పద్మవ్యూహాన్ని తలపిస్తున్నాయి.

**అడుగు అడుగూ తిప్పలే..**

ఇటీవల పురపాలక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. అంతర్గత రహదారులు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం పేరిట మాడవీధుల్లో చేపట్టిన నిర్మాణాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఎక్కడి పనులు అక్కడే వదిలిపెట్టి, మరో చోట పనులు ప్రారంభం చేయటం తో స్థానిక ప్రజలు వీధుల్లో నడవడానికి సైతం ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. నెలలు గడుస్తున్నా ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. అమృత్ 2.0 పథకం కింద మాడవీధుల్లో పైప్ లైన్ వేసి మట్టిని సరిగా పూడ్చకపోవటం మూలాన పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీధుల్లో ఎవరికైనా అనారోగ్య పరిస్థితి ఏర్పడితే ఆసుపత్రికి తీసుకువెళ్ళుటకు కనీసం ఆటో రిక్షా కూడా రాలేని పరిస్థితి ఉంది.

**గోదావరి పరిస్థితి.. దుర్భరం..**

ఒక వైపు గోదావరి తీర్థం,మరో వైపు శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం కారణం గా నిత్యం రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండే కాక మహారాష్ట్ర నాందేడ్ నుండి భక్తులు ధర్మపురికి వస్తుంటారు. లక్ష్మీనృసింహ దర్శనానికి ముందు గోదావరి నదిలో స్నానం ఆచరించడం సంప్రదాయం. ఎంతో ఆశతో వచ్చిన భక్తులకు గోదావరి నది వద్ద నిరాశ ఎదురవుతోంది. మురుగు నీరు దానికి తోడు దుర్గంధ భరితమైన చెత్త చెదారం స్నానఘట్టాల వద్ద గోదావరి నదిలో కలుస్తుండటంతో భక్తులు మనోభావాలు దెబ్బ తింటున్నాయి. గోదావరి నది శుభ్రత, పట్టణ అభివృద్ధి విషయంలో స్థానిక శాసన సభ్యులు,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూర్తి స్థాయిలో దూర దృష్టి కలిగి భక్తుల సౌకర్యార్థం పలు సూచనలు చేసినప్పటికీ అధికారులు , స్థానిక నాయకత్వం వాటిని అమలుపరిచే విషయంలో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారన్నది ప్రజల ఆంతర్యం. గత ప్రభుత్వం పట్టణానికి చెందిన మురుగు నీరు గోదావరి నదిలో కలవకుండా కాలువ నిర్మాణం చేపట్టినా సరైన ప్రణాళిక లేక అది అసంపూర్తిగా నిలిచిపోవడం తో భక్తులకు మురుగు స్నానాలే దిక్కవుతున్నాయి. కాలువ నిర్మాణానికి పంచాయతీ రాజ్, పురపాలక శాఖల నుండి 10 కోట్ల రూపాయలు వెచ్చించి బ్రాహ్మణ సంఘ భవనం నుండి మహాలక్ష్మి ఘాట్ వరకు పైప్ లైన్ ఏర్పాటు చేశారు. కానీ పై ప్రాంతమైన తెనుగు వాడ డ్రైన్ నీరంతా నేరుగా హనుమండ్ల వద్ద గల వాగు లో కలిసి సంతోషి మాత దేవాలయం వద్ద గోదావరి నది లో కలుస్తుంది. సంతోషి మాత దేవాలయం కింది వైపున పుష్కర ఘాట్స్ నిర్మించడంతో భక్తులకు మురుగు నీటి స్నానాలు తప్పడం లేదు. భక్తుల మనోభావాలను గమనించిన సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మురుగు శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటుకు 17 కోట్ల తో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారు. ఆ లోగా కనీస%శీ% మున్సిపల్ అధికారులు గోదావరి నది వద్ద దుర్గంధ భరిత చెత్త లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**ఊరేగింపు సేవ ... లేదు**

పవిత్ర కార్తీక మాసాన ధర్మపురి క్షేత్రం లో అనాది సంప్రదాయం ప్రకారం నెలలో కనీసం 10సార్లు విశేష తిథులలో స్వామివారి సేవ మాడవీధులలో తిరిగి భక్తులకు దర్శనమిచ్చేది. ఉత్సవ మూర్తుల సేవ దేవస్థానం నుండి ప్రారంభమై రాములవారి గుడి, వొజ్జలవారి గద్దె , బొజ్జావారి గద్దె మీదుగా కోనేరు వీధుల గుండా విశ్రాంత మంటపం చేరుకొని అక్కడ పూజలు అందుకున్న తర్వాత తిరిగి దేవాలయం చేరుకొనేది. అభివృద్ధి పనుల పేరిట పై మాడవీధుల్లో నెలల తరబడి పనులు కాకపోవటం మూలాన స్వామివారికి నిర్వహించే ఊరేగింపు సేవ కార్తీక మాసంలో ఒక్కసారి కూడా నిర్వహించలేదు. ఆనవాయితీగా కేవలం ఆలయంలో మాత్రమే ప్రదక్షిణ గావించి విరమించుకున్నారు. పార్కింగ్ ప్రధాన సమస్య దేవస్థాన దర్శనం కోసం పలు ప్రాంతాల నుండి వచ్చే భక్తుల వాహనాలు పార్క్ చేసేందుకు సరైన స్థల%శీ% లేక పోవటం మూలాన వాహనదారులు కార్లను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేసి వెళ్లిపోతున్నారు. దీనివలన నంది నుండి దేవాలయం రహదారి,దేవాలయం నుండి గోదావరి నది కి వెళ్ళే రహదారి, శివాలయం నుండి బ్రాహ్మణ సంఘం వైపు వెళ్ళే రహదారుల్లో పాదచారులు సైతం నడిచి వెళ్ళే వీలులేకుండా **ఇబ్బందికర వాతావరణం నెలకొంటుంది.**

ఇలా పలురకాల సమస్యలతో పద్మవ్యూహంగా మారిన ధర్మపురి పట్టణ సమస్యలను దేవస్థాన, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో కలిసి స్థానిక ప్రజా ప్రతినిధులు మనస్పర్థలు లేకుండా కలిసి కట్టుగా ప్రజా ప్రభుత్వానికి మచ్చ రాకుండా , స్థానిక మంత్రి ఆలోచన ఆదేశాల మేరకు పట్టణ అభివృద్ధికి , వీధుల్లో నెలకొన్న సమస్యల పరిష్కార దిశ గా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## యోగా చేసిన చైతన్య పాఠశాల విద్యార్థులు



**మిర్యాలగూడ నవంబర్ 23 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గలచైతన్య పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఆదివారంనాగార్జునసాగర్ బుద్ధ వనంలో యోగా నిర్వహించారు. చైతన్య పాఠశాల లో ప్రతి ఆదివారం యోగా కార్యక్రమాలు గురించి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులతో యోగా ఆసనాలు చేయించడం జరుగుతుంది. ఈసారి యోగా నాగార్జున సాగర్ లో నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ ఆర్ నర్సిరెడ్డి తెలిపారు. ప్రశాంతమైన వాతావరణం లో నిర్మలమైన మనసుతో విద్యార్థులు యోగాస నాలు చేయడం జరిగిందన్నారు. సుమారు 80 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం గురించి పాఠశాల కరస్పాండెంట్ నర్సిరెడ్డి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో విద్యార్థులకు చదువు ఒకటే కాదు అనేక కార్యక్రమాల్లో ముందుండేలాగా మా పాఠశాలలో సి ఆర్ సి (చైతన్య రాయల్ క్లబ్) ద్వారా 10 ప్రత్యేక విభాగాలను శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ యోగ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు మానసిక శారీరక వ్యాయామం అంది వారి జీవిత లక్ష్యానికి పూర్తి ఆరోగ్యానికి యోగ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ జయంతి మాట్లాడుతూ మా పాఠశాల చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు కావలసిన అన్ని రకాల కార్యక్రమా లు సి ఆర్ సి ద్వారాఅందిస్తున్నామన్నారు. యోగా కార్యక్ర మం ఘనవిజయం కావడానికి సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకుఈ యోగా తరగతులు నిర్వహించిన వినోద్ చంద్ర కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ రిజర్వేషన్ల గెజిట్ విడుదల



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం)** త్వరలో జరుగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వన పర్తి జిల్లాలోని 268 గ్రామ పంచాయతీల రిజర్వే షన్లు ఖరారు చేస్తూ జిల్లా కలెక్టర్ గెజిట్ విడుదల చేశారు. ఆది వారం జిల్లా కలెక్టర్ సారథ్యం లో ఆర్డీఓ సుబ్రమణ్యం ఐడిఓ సి సమావేశ మందిరంలో జి.ఓ. యం.ఎస్. నెంబర్ 46 తేది 22-11-2025 అనుసరిం చి రిజర్వేషన్లు ఖరారు చేశారు.ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రకారం రొటేషన్ పద్ధతిలో, బిసి రిజర్వేషన్లు డెడికేషన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆర్డీఓ తెలిపారు. ఈ రోజు ఎస్సీ, ఎస్టీ, బిసి కేటగిరీలకు సంబంధించిన మహిళా రిజర్వేషన్లను రాజకీయ నాయకుల సమక్షంలో డిప్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు ఎంపీడీఓ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని చెప్పారు.

## విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం ముఖ్యం

**-రాష్ట్ర స్థాయి కోకో క్రీడల ప్రారంభోత్సవంలో రాజ్ గోపాల్ రెడ్డి**







**మునుగోడు నవంబర్ 23 (నినాదం)** మునుగోడు నియోజక వర్గం యాదాద్రి భువ న గిరి జిల్లా, చౌటుప్పల్ మండలం. పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠ శాల క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి కోకో క్రీడలను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రా రంభించారు మునుగోడు శాసన సభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం జాతీయ జెండా ను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్రం లోని 10 ఉమ్మడి జిల్లాల కోకో క్రీడాకారులతో గౌరవ వంద నం స్వీకరించారు.. ప్రస్తుత సమాజం లో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాం కుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని, క్రీడల విషయంలో అప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని ర్యాంకుల కోసే మే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహిం చాలని సూచించారు. వయసు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని తద్వారా శారీర కంగా మానసికంగా దృఢంగా త యారవుతారని అన్నారు. తద్వారా అనారోగ్యానికి గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు. కోకో క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి అభినం దనలు తెలిపారు.. పంతంగి ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పా టు చేస్తామన్నారు. తదుపరి చౌటు ప్పల్ పట్టణంలోని క్యాంప్ కార్యాల యంలో ఇంద్ర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా తండాల్లో మాదే రాజ్యాధికారం

**గిరిజన తండాలో గిరిజనులకు రాజ్యాధికారం కల్పించాలని పోరాడిన లైవ్ రాష్ట్ర సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్**

**గిరిజన పంచాయతీలను గిరిజనులకే కేటాయించడాని స్వాగతిస్తున్న జాదవ్ రమేష్ నాయక్**



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 23(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 20 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గిరిజన తండాలను గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేయడం జరిగిందని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ అన్నారు.కానీ గత మధ్యకాలంలో గిరిజన తండాలలో గిరిజనుల రాజ్యాధికారాన్ని కాల రాసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై మీడియా వేదికగా విరుచుకపడి గిరిజన తండాలలో గిరిజనులకే రాజ్యాధికారం ఉండాలని పోరాడిన రమేష్ నాయక్ విజయాన్ని సాధించారు. మరోమారు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన తండాలలో గిరిజనులే సర్పంచ్,ఎంపిటీసీ, వార్డు నెంబర్లుగా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తూ రిజర్వేషన్లను విడుదల చేయడం జరిగిందని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ హర్షాన్ని వ్యక్తం చేశారు. పార్టీలు ఏదైనా గిరిజనులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. రోజురోజుకు అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని భవిష్యత్ తరాలకు తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇప్పటికే గిరిజన దేవుళ్లపై అన్యాయం జరుగుతుందని,వాటి కోసం కూడా ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు.గిరిజన తండాలలో గిరిజనులే రాజ్యాధికారం కొనసాగించాలని జాదవ్ రమేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ ప్రవీణ్ నాయక్,మండల సమన్వయకర్త గుగులోత్ దేవేందర్ నాయక్,మండల ఇంచార్జ్ దేవేందర్ నాయక్,జిల్లా విద్యార్థి విభాగ సమన్వయకర్త బాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు...

### జ్ఞానసమాజ నిర్మాణమే ధ్యేయంగా పని చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్





**డోర్నకల్/మరిపెడ నవంబర్ 23(నినాదం న్యూస్):** గురుకులాల సంక్షేమం దిశగా పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివస్ గా ఘనంగా అమ్మ ఒడి ప్రేమధరణాలయం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.స్వేరోస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్ మాట్లాడుతూ నిరంతరం అణచివేతలకు గురవు తున్న జాతుల అభ్యున్నతిని కాంక్షిస్తూ,ఆ జాతులను జ్ఞానసమా జంవైపు నడిపించేందుకు నిత్యశ్రామికుడు, సంక్షేమ గురుకుల విద్యాసంస్థల మాజీ కార్యదర్శి, ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఈ నెట్వర్క్ అంకురార్పణ చేశారు.వేల ఏండ్లుగా పరాజితులుగా, బాధితులుగా మిగిలిపోయిన జాతులను విజయతీరాలవైపు నడిపించాలనే దృఢ సంకల్పంతో ఈ నెట్వర్క్ ఏర్పడింది.మాజీ ఐపిఎస్ అధికారి అయిన ప్రవీణ్ కుమార్ జయంతి నవంబర్23 రోజును స్వేరోస్ ప్రతిజ్ఞ దివస్ ఘనంగా జరుపుకుంటున్నాం.ఈ కార్యక్రమం లో దర్శనల ఉమేశ్ స్వేరో,ఇండ్ల వెంకటేశ్వర్లు స్వేరో,చందు స్వేరో,నగేష్ మిడతపల్లి, అజిత్,సురేష్,నాగేష్,రవికిరణ్ మరియు అశోక్ స్వేరో తదితరులు పాల్గొనడం జరిగింది.

### బాధితుల కుటుంబాలను పరామర్శించిన చంద్రుపట్లసునీల్ రెడ్డి



**మల్హర్ నవంబర్ 23 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ మండలం లో పలు కుటుంబాలను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు మంథని నియోజక వర్గ బాధ్యులు చంద్రుపట్లసునీల్ రెడ్డి తాడిచర్ల లో బీజేపీ మండల కార్యదర్శి గదనవేణి రాజయ్య గారి పెద్ద కర్మ లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరమశించడం జరిగింది, తదనంతరం మల్లారం లో రేషన్ డీలర్ చాట్లపెల్లి పురుషోత్తం నైన్ డేస్ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మల్హర్ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ మరియు జనరల్ సెక్రెటరీ గంగాధర్ సమ్మయ్య వెన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అంగాజాల రాకేష్, తోటపల్లి మహేందర్ రెడ్డి,రాళ్ల బండి ప్రశాం త్, అంగజాల సంజీవ్, లింగన్నపేట అశోక్, రాగం విజయ్ కుమార్,జొన్నల చేరాలు, కార్యకర్తలు, నాయకులు,తదితరులు, పాల్గొనడం జరిగింది.

### అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ టిప్పర్ పట్టివేత



**నర్సంపేట నవం బర్ 25(నినాదం):** ఆర్ఓఎఫ్ఆర్ భూ ముల్లో అక్రమంగా మట్టి తరలి స్తున్న జేసీబీ టిప్పర్ ను బీటు ఆఫీసర్ వెం కన్న పట్టుకున్న ట్లు నర్సంపేట ఫారెస్ట్ రేంజర్ రవికిరణ్ తెలిపారు. అయన కథనం ప్రకారం.. .వరంగల్ జి ల్లా ఖానా పురం మండ లం వేపచెట్టు తండా గ్రా మపం చాయతీ పరిదధి లోని రేవతండా శివారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూము ల్లో శనివారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తు న్నట్లు అందిన సమాచా రం మేరకు బీటు ఆఫీసర్ సిబ్బంది వెళ్ళగా సంఘటన స్థలంలో మట్టి తోడుతున్న జేసీబీ ,టిప్పర్ కనిపించ డంతో వాహనాలను స్వాధీనపర్చుకుని నర్సం పేట అటవీశాఖ కార్యాలయానికి తరలించడం జరిగింద న్నారు. అట్టి వాహనాలను సీజ్ విచారణ చేపట్టినట్లు రేంజర్ వివరించారు.

## న్యాయ వ్యవస్థలో న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం అవసరం

**హైకోర్టు జడ్జి కే. లక్ష్మణ్**




**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 23( నినాదం ):** న్యాయవ్య వస్థలో కేసుల భారాన్ని తగ్గించి వే గవంతమైన న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం (మెడియేషన్) ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని హైకోర్టు జడ్జ్ జస్టిస్ కె. లక్ష్మణ్ అ న్నారు.ఆదివారం నల్లగొం డ జిల్లా మహాత్మా గాంధీ యూనివ ర్సిటీలో జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్ల గొండ జిల్లా న్యాయ వాదులకు దేశిం చి మధ్యవర్తి త్వంపై 5 రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన న్యాయవా దులను ఉద్దేశించి మాట్లాడుతూనేటి సమాజంలో కుటుంబ విభేదా లు, ఆస్తి వివాదాలు, వాణిజ్య కే సులు, చిన్నచిన్న వ్యక్తిగత సమ స్యల కేసులను మధ్యవర్తిత్వం ద్వా రా పరిష్కరించగలిగే అవకాశం విస్త రించిందన్నారు. కోర్టులలో పెరిగిన కేసులను పూర్తిస్థాయిలో విచారణ చేయడానికి సమయం ఎక్కువగా పడుతుందని, అయితే మధ్యవర్తి తం ద్వారా ప్రజలు కోర్టు బయటే పరస్పర అంగీకారంతో త్వరగా స మస్యలు పరిష్కరించవచ్చని, ఇది సంబంధాలను కాపాడే సమయం ఆదా చేయడమే కాకుండా, తక్కువ వ్యయంతో అందించే పద్ధతి అని, మధ్యవర్తిత్వంలోని ప్రధాన లక్ష్యం వివాదంలో గెలుపు ఓటమి కాదని పరస్పరం అర్థం చేసుకోవడం మ రి యు పరిష్కారం కనుక్కోవడమని అన్నారు.మధ్యవర్తిత్వం న్యాయస్థానా నికి బలం అని అన్నారు. న్యాయ వాదులు శిక్షణా తరగతులను సద్వి నియోగం చేసుకోవాలనీ, నైపుణ్యం కలిగిన శిక్షకులు ఉన్నారని, వారు చెప్పే అంశాలను ప్రతిదీ నోట్ చేసు కోవాలని, కేసులను త్వరగా పరి ష్కారం అయ్యేలా చొరవ చూపాలని కోరారు. అంతకుముం దు మహా త్మ గాంధీ యూనివర్సి టీలో రెవి న్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డిలు హైకోర్టు జ డ్జికి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రటరీ తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథా రిటీ డైరెక్టర్ మీడియేషన్ అండ్ అ బ్రివేషన్ సెంటర్ హైదరాబాద్ సిహె చ్ పంచాక్షరి, నల్గొండ జిల్లా జడ్జి కవిత,యాదాద్రి జిల్లా జడ్జి జయరా జు పురుషోత్తం, జిల్లా లీగల్ సర్వీ సెస్ అథారిటీ కార్యదర్శి, నల్ల గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షు లు క ట్టా అనంతరెడ్డి, జిపి నాం పల్లి నర సింహ, న్యాయవాదులు తదితరు లు హాజరైయ్యారు.

### జాతీయ స్థాయి పురస్కారంతో నాగేశ్వర్ రావ్ యాదవ్‌కు ప్రత్యేక గుర్తింపు



**మిర్యాలగూడ నవంబర్ 23 (నినాదం ) :** మిర్యాలగూడకు చెందిన ఫోటో పత్రిక ఎడిటర్ పుట్ల నాగేశ్వర్ రావ్ యాదవ్ కు జాతీయ స్థాయి పురస్కారంతో మిర్యాలగూడకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ సంఘం మిర్యాలగూడ డివిజన్ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చెగొండి మురళి యాదవ్, సామాజికవేత్త జాడి రాజు చెప్పారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్ లో తెలంగాణా రాష్ట్రం నుండి సీనియర్ జర్నలిస్ట్ ఫోటో పత్రిక ఎడిటర్ నాగేశ్వర్ రావ్ ను ఎంపిక చేసి సన్మానించన సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలో జ్యోతిరావు పూలే భవనంలో ,వివిధ సంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వర్ రావ్ కు జాతీయ స్థాయిలో అవార్డులు రావడం అభినందనీయమన్నారు.అనంతరం పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానిచ్చారు. కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు అస్లాం, జంగా లక్ష్మణ్ యాదవ్,నాగేశ్వర్ రావ్, బీసీ సంఘం నాయకులు పోగుల సైదుల గౌడ,శిరసాల శ్రీనివాస్ ,బీసీ జిల్లా నాయకులు మహేష్ గౌడ్, కట్టెబోయిన రామలింగం యాదవ్ బీసీ నాయకులు, బసవయ్య గౌడ్ బీసీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యులు ఐకమత్యంతో మెలగాలి



**నూతనకల్ నవంబర్ 23 (నినాదం):** మండల ఆర్యవైశ్యుల కమి టీ ఆది వారం మండల కేంద్రంలో ఏకగ్రీ వంగా ఎన్నిక య్యారు. మండల అధ్యక్షులుగా గుండా విశ్వనాథం, కార్యదర్శిగా ఉప్పుల రాజలింగం, కోశా ధికారిగా యాద వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా తాటికొండ నరేందర్, లక్ష్మీనరసయ్య,సోమన్న, నాగేశ్వరరావు,వెంకన్న , లక్ష్మీనారా యణ, సత్తయ్య, మహేష్, శ్రీను, జగదీశ్వర్‌లను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గుండా విశ్వనాథం మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ముందుకు సాగ వలసిన అవసరం ఉందని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యలకు ప్రత్యేక సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఎంతోమందికి సేవలు చేసిన సత్యసాయి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం)** మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఎంతో మందికి సేవలు చేసిన సత్యసాయి.. భగవాన్ సమానుడే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం సత్యసాయి 100వ జన్మదినో త్సవం సందర్భంగా ఐడిఓసి ప్రాంగణం లో జిల్లా కలెక్టర్ సత్యసాయి చిత్ర పటా నికి పుష్పాలతో నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి చేసిన సేవలు ప్రతి ఒక్కరికి ఒక స్ఫూర్తి దాయకమని అన్నారు. ప్రజా సేవకై ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక రకాల సేవలు అందించారని గుర్తు చేశా రు. అందుకే నేడు సత్యసాయి జ యంతిని నేడు ప్రభు త్వం అధికారి కంగా నిర్వహిస్తుందన్నారు. సత్య సాయి చూపిన సన్మా ర్గంలో నడిచి ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల ప్రేమ అభిమానం చూపిస్తూ తగిన సహా యం చేయగలిగితే మానవాళి సుఖసం తోషాలతో ఉంటారని సూచించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సత్యసాయి జిల్లా కమిటీ కన్వీనర్ సాయి రాం, సాయిరెడ్డి, నరహరి యూత్ కోఆర్డి నేటర్ భాగ్యమ్మ, మహిళా కోఆర్డినేటర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు

### స్నేహానికి నిలువెత్తు నిదర్శనం

## బాల్యమిత్రుల మానవత్వం



**మల్హర్ నవంబర్ 23 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన చాట్లపెల్లి పురుషోత్తం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. తమతో పాటు చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకొని (1989- 90)బ్యాచ్ పదో తరగతి పూర్వం విద్యార్థులు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## శాంతి..సేవ..విధుల్లో సాయి మార్గదర్శి

**-వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు**




**వనపర్తి ప్రతినిధి, నవం బర్ 23(నినాదం) :** శాంతి, సేవ, సత్య పదం పోలీసు విధుల్లో సాయి మార్గదర్శి అని, సమాజాన్ని కాపాడేది కేవలం చట్టం కాదు.. మానవతా ధర్మమని వనపర్తి డిఎస్పీ వెంకటే శ్వరరావు అన్నా రు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వ రావు పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.పుట్టపర్తి సత్యసాయి బాబా చిత్రపటానికి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం డిఎస్పీ ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస,ఇవే సాయిబాబా బోధనలని,ఇదే సారాంశం పోలీసు విధుల్లోను నిలవాలని కోరారు. ప్రజల రక్షణలో మేము కేవలం చట్టాన్ని మాత్రమే కాదు, మనసును, మానవతను కూడా ముందుకు తేవాలని,సేవ చేయగలిగితేనే జీవితం పూర్ణం అవుతుందని సూచించారు.సమాజం మనపై ఉంచిన నమ్మకాన్ని ప్రతి రోజు నిలబెట్టాలని డిఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### ఆలయ భూమిని రోడ్డు పనులపేరుతో

## ధ్వంసం చేయడం నిలిపివేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి**



**నల్గొండ, నినాదం:** బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆదివారం శెట్టిపా లెం రోడ్డు పరిశీలించిన అనంత రం మాట్లాడుతూ అభివృద్ధి పనులకు బిజెపి అడ్డు కాదు అని రోడ్డు పనులకు ప్రభుత్వ భూమి ఎంతో ఉన్నప్పటికీ కొండలను గుట్టలను స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయ పచ్చని పరిస రాలను ధ్వంసం చేయడం అక్ర మంగా చెట్లను రాళ్లను మట్టిని తరలించడం వెంటనే నిలిపివే యాలని వారు డిమాండ్ చేశా రు. స్థానికంగా నిర్మాణంలో ఉన్న దేవాలయ గుట్టను ధ్వంసం చేయడం పై వారు మండిప డ్డారు. తక్షణమే అన్యాక్రాంతం లో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రోడ్డు పనులను కొనసా గించాలనీ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంటే రోడ్డుని వంక పెట్టుకుని వందల సంవత్సరాల నాటి చెట్లను తొలగించడం, అమ్ముకోవడం, పచ్చని చెట్లకు నిప్పు పెట్టడం ఇది దేనికి నిదర్శనం అని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి రోడ్డు పనులు అక్రమాలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో దేవాలయ మరియు పర్యావరణ పరిర క్షణ కోసం బిజెపి నల్గొండ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమనీ ఆయన హెచ్చరించారు. అనంతరం బిజెపి నాయకులు వేణుగోపాల స్వామి దేవాల యంలో పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బీజె వైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి జవ్వాజి సత్యనారాయణ పెదమాం వెంకన్న, జిల్లా నాయకులు జానకి రామ్ రెడ్డి మండల పార్టీ ముఖ్య నాయకులు నిమ్మ ల జానారెడ్డి పెదమాం ప్రసాద్, చక్కని ఉపేందర్ మాతంగి ప్ర భాకర్, ఇరుగుదిండ్ల నరేష్ మల్లికంటి సైదయ్య, కేతనపల్లి భూపాల్ రెడ్డి, మొదల అశోక్, ఈట మహేష్, ఆలకుంట్ల మ హేష్, సతీష్, రవి, వీరస్వామి, వెంకన్న, మహేందర్, తదిత రులు పాల్గొన్నారు

## బిజెపి నూతన కమిటీ అభ్యర్థులకు ఘన సన్మానం



**కోదాడ( నినాదం):** బిజెపి పార్టీ జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన అభ్యర్థుల సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం కోదాడ పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో నిర్వహించారు. నూతన కమిటీ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శి గా వంగవీటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, కార్యదర్శి ఎర్గాని కళావతి ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్ లను శాలువాకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి పురుషోత్తం, సుంకర లింగారెడ్డి, రవి నాయక్, రాధాకృష్ణ, దేవునూరి లక్ష్మి, నాగేంద్ర చారి, గారిడి పుల్లారావు, వంగాల పిచ్చయ్య, అంబటి సుధాకర్ రెడ్డి, కనుమర్లపూడి శ్రీహరి, మీసాల మార్కండేయ, బొమ్మ శ్రీను, సంపేట భాగ్యరాజు, మారుతి కొండయ్య మరియు తదితరులు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 23 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి బాబా చిత్రపటానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పూలమాలవేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సురేష్,వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,జిల్లా సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి అయ్యప్ప స్వామి
## విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు





**సుల్తానాబాద్, నవంబర్ 23(నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శాస్త్రి నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు సోమవారం రం నుండి ప్రారంభమవుతాయని దేవాలయ వ్యవస్థాపకులు,చైర్మన్ సాయిరి మహేందర్ తెలియజేశారు. నవంబర్ 24, 25 , 26వ తేదీ ల్లో దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకల , పూ జ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దే వాలయ విగ్రహ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హ ర పుత్ర అయ్యప్పస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, మాలికాపురత్తమ్మ, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్ర హ దేవత విగ్రహాల ప్రతిష్ఠాపనతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమా లు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చే సినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మశ్రీ సంకెపల్లి భరత్ కుమార్ శర్మ గురు స్వామి శ్రీ ధర్మశాస్త్ర వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయ ని వివరించారు.ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకల కు హాజరయ్యే సమస్త భక్తులకు,అయ్యప్పస్వాములు లకు ఏలాంటి అసౌకర్యం,ఇబ్బందులు తలెత్త కుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టి న ట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని చె ప్పారు. హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఇట్టి దేవాలయ ప్రతిష్టాపన మహో త్సవ వేడుకల్లో పాల్గొని, శ్రీఅయ్యప్ప స్వామి కృప కు పాత్రులు కాగలరని మిట్టపల్లి మురళి గుర్నుస్వామి, ముస్త్యాలరవీందర్, పెద్దన్న, వేగోళం శంక ర్ గౌడ్ తదితరులు కోరారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి నవంబర్ 23 (నినాదం):** భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆదివారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అంకితభావంతో పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు ప్రభుత్వం అందజేయడం మహిళల గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సిరిసిల్లలో అత్యుత్తమ నాణ్యతతో తయారైన ఈ చీరలు లక్షలాది మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. మహిళ లను ఆర్థికంగా బలపరిచేందుకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. వడ్డీలేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు మహిళలు కోటీశ్వరులు దిశగా సాగేందుకు తోడ్పడుతున్నాయని వివరించారు. ఇటీవల ఎల్కతుర్తిలో మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు, త్వరలో భీమదేవరపల్లిలో క్యాన్సర్ స్క్రీనింగ్, కంటి పరీక్షలు వంటి ఆరోగ్య సేవలను అందించనున్నట్లు చెప్పారు. మహిళలు, కుటుంబాలు ఆరోగ్యంగా ఉండేందుకు స్టీల్ బ్యాంకులు పంపిణీ చేసినట్లు తెలిపారు.విద్యాభివృద్ధి సామాజిక పురోగతికి పునాది అని, ఇంటింటి సర్వేలో ఉన్నత చదువులున్న కుటుంబాలు ముందంజలో ఉన్నట్లు తెలిపిందని మంత్రి పేర్కొన్నారు. పిల్లల చదువుపై తల్లులు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. భీమదేవరపల్లి ఎల్కతుర్తి ప్రాంతం ఒకప్పుడు సెరికల్చర్ హబ్ అని, మళ్లీ అదే ఉత్సాహాన్ని తీసుకురావడానికి చర్యలు చేపడతామని తెలిపారు. మహిళా సంఘాలు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి చీరలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం జిల్లా స్థాయిలో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, మహిళా సమాఖ్యల ద్వారా సెరికల్చర్ యూనిట్లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ స్నేహ శబరీష్ కలిసి చీరలను పంపిణీ చేశారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి



### టిఆర్‌టిఎఫ్ సంఘం డిమాండ్

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 23.(నినాదం):** ప్రస్తుతం ఇన్ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు 2010 సంవత్సరం కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి.ఆర్. టి.ఎఫ్ ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా టి.ఆర్.టి.ఎఫ్ కౌన్సిల్ సమావేశం లో జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ మాట్లాడు తూ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు, సర్వీస్‌లో కొనసాగాలన్న, ప్రమోషన్ పొందాల న్నా, ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ క్వాలిఫై కావాలనడం అసమంజసమని, గతంలో నిర్వహించిన డీఎస్సీ నోటిఫికేషనలలో సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని, 20 మరియు 30 సంవత్సరముల సర్వీస్ కలిగిన సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ క్వాలిఫై కావాలనడం సమ%శీ%జసం కాదని, వెంటనే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్( ఎన్.సి.టి. ఈ ) నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రశాంత్, తాళ్ల చిన్నయ్య, నవీన్ కుమార్, రేగుంట నరసయ్య, మస్కూరి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణకు దారి తీసిన భూవివాదం



**కోదాడ/మునగాల (నినాదం):** కుటుంబ సభ్యులకు మధ్య భూ వివాదం కాస్త ఘర్షణకు దారి తీసిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామ రెవెన్యూ శివారులో చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బరకత్ గూ డెం గ్రామానికి చెందిన దొంతిరెడ్డి కళా వతికి కొడుకు ఉపేందర్ రెడ్డి,కూతురు రణబోతు జ్యోతి సంతానంగా ఉండగా, గత కొంతకాలంగా సోదరుడు ఉపేందర్ రెడ్డి కి సోదరి రణబోతు జ్యోతి కి మధ్య భూవివాదం నెలకొని ఉంది, ఇట్టి సంఘటనలో తల్లి కుమారుడైన ఉపేందర్ రెడ్డి వైపు ఉంటూ గత కాలంగా ఇరువురి మధ్యన కుటుంబ తగాదాలు జరుగుతున్నాయి, రణబోతు జ్యోతి కి బరాఖత్ గూడెం గ్రామపరిధిలో వ్యవసాయ భూమి ఉండగా ఇట్టి పొలంను అదే గ్రామానికి చెందిన వారికి కౌలుకి ఇచ్చినారు. ఆదివారం జ్యోతి తన భర్త రామ్ రెడ్డి ఇద్దరు కుమార్తెలతో కలిసి తన సొంత పొలాన్ని కోయించేందుకు కౌలుదారి ద్వారా వరి కోత యంత్రాన్ని తీసుకొని పొలం వద్దకు వెళ్ళి పంట కోయటానికి ప్రయత్నిస్తుండగా, ఇంతలో అక్కడకు ఆమె తల్లి కళావతి, తమ్ముడు ఉపేందర్ రెడ్డి లు మరొక ట్రాక్టర్ తో అక్రమంగా జ్యోతి భూమిలోకి ప్రవేశించి, తమ వెంట తెచ్చుకున్న ట్రాక్టర్ తో హార్వెస్టర్ మిషన్ ను ఢీకొట్టి వరి కోత యంత్రం రేడియేటర్ ని ధ్వంసంచేశారు, అడ్డువెళ్ళిన జ్యోతిని మరియుఆమె భర్త రామ్ రెడ్డిని ఇద్దరు కుమార్తెలపై దాడి చేసి కొట్టి భయభ్రాంతులకు గురిచేసి, జ్యోతి ఇద్దరు కుమార్తెల పట్ల ఉపేందర్ రెడ్డి అసభ్యంగా ప్రవర్తించాడు. ఇట్టి ఘర్షణలో జ్యోతి మరియు భర్త రాంరెడ్డి ఇద్దరు కుమార్తెలు గాయపడి కోదాడ ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స తీసుకొని అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు జ్యోతితన తల్లి అయిన కళావతి, సోదరుడైన ఉపేందర్‌రెడ్డి లపై ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బైక్ దొంగతనం కేసు ఛేదన ... నిందితుడి అరెస్టు



**గోదావరిఖని నవంబరు 23 ( నినాదం):** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. మార్కండేయ కాలనీలో నవంబర్ 17 అర్ధరాత్రి దొంగిలించబడిన బైక్ కేసు విచారణను సిఐ ఇంద్రసేనారెడ్డి సూచనల మేరకు ఎస్సై కే. రమేశ్, క్రైమ్ పార్టీ సిబ్బంది దర్యాప్తులో భాగంగా కేసులో మందమర్రి ప్రాంతానికి చెందిన చెరుకుల సాయిచరణ్ పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.నిందితుడి వద్ద నుండి దొంగిలించబడిన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌ను పోలీసులు రికవరీ చేశారు. కేసు నమోదు చేసిన వెంటనే పోలీసుల దర్యాప్తు చురుకుగా సాగడంతో చాలా తక్కువ సమయంలోనే నిందితుడిని పట్టుకోవడం గమనార్హం.

### వైభవంగా ముగిసిన
## సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు

-బాబా చూపిన మార్గం ఆదర్శనీయం
-ఆధ్యాత్మిక గురువు గంగా శంకర్



**మంథని టౌన్ నవంబర్ 23 (నినాదం):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చూపిన మార్గం భక్తులకు ఆదర్శనీయ మని ఆధ్యాత్మిక గురువు గంగా శంకర్ పేర్కొన్నారు. సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మంథని పట్టణంలోని సత్యసాయి మందిరంలో ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక కార్యక్రమములో ఆయన ప్రసంగించారు. తన సోదరుడు స్వర్గీయ గంగా మహాదేవ్ నెలకొల్పిన ఈ ఆలయంలో అనేక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. కలియుగంలో మానవులకు ఆధ్యాత్మిక మార్గం ఒక్కటే ఆదర్శనీ యమన్నారు. చివరి రోజున సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అష్టదని గంగాధర్, ప్రముఖ కామెంటే టర్, క్రీడా విశ్లేషకులు మహావాది సుధీర్, రామడుగు మారుతి, కొమురవెల్లి విజయకుమార్, మేడగోని రాజమౌళి గౌడ్ తోపాటు భక్తులు పాల్గొన్నారు .

## అనారోగ్యంతో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తకు అండగా వ్యాళ్ల హరీష్ రెడ్డి

### వైద్యానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం



**గోదావరిఖని నవంబరు 23 ( నినాదం):** గోదావరిఖని కేసీఆర్ కాలనీలో నివసించే బీఆర్ఎస్ కార్యకర్త గారెపల్లి సంతోష్ అనారోగ్యంతో (పక్షవాతం) బాధపడుతూ ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. సంతోష్ వైద్యం కోసం తక్షణ సాయం అవసరమని గుర్తించిన హరీష్ రెడ్డి, విహెచ్ఆర్ ఫౌండేషన్ తరఫున రూపాయలు 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు నేను అండగా ఉంటాను. ఎలాంటి సమస్య వచ్చినా విహెచ్ఆర్ ఫౌండేషన్ భరోసాగా నిలుస్తుంది. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.అదే విధంగా రాబోయే ఎన్నికల్లో అందరూ ఏకతాటిపై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనుముల కళావతి, పర్శ స్వాతి, అల్లి గణేష్, బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి డీసీపీగా
## బాధ్యతలు చేపట్టిన రామ్‌రెడ్డి



**గోదావరిఖని నవంబరు 23 ( నినాదం):** పెద్దపల్లి డీసీపీగా భూక్యా రామ్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. సీఐడీలో ఎస్పీగా పనిచేస్తున్న ఆయన, డీసీపీ కరుణాకర్ స్థానంలో నియమితుల య్యారు. సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి గ్రామానికి చెందిన రామ్‌రెడ్డి 1989లో ఎస్ఐగా ప్రారంభించి 2020లో ఐపీఎస్ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడు తూ.. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా,శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణకు ప్రాధాన్యమిస్తామని డీసీపీ తెలిపారు. గంజాయి, నిషేధిత మత్తుపదార్థాల రవాణా,నిల్వపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్‌లు లేదా డీసీపీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.


## నాలుగు లేబర్ కోడ్‌లపై అవగాహన



**గోదావరిఖని నవంబరు 23 ( నినాదం):** ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ అవగాహన కార్యక్రమాన్ని గనుల భద్రత విభాగం అధికారులు నిర్వహించారు. గనుల విద్యుత్ భద్రత సంచాలకులు రాజ్‌కుమార్, గనుల భద్రత ఉపసంచాలకులు ప్రేమ్‌కుమార్,యంత్రాంగ భద్రత ఉపసంచాలకులు పాల్గొని కార్మికులకు, సంఘ ప్రతినిధులకు, కాంట్రాక్టు కార్మికులకు, మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అధికారులు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న 29 కూలీ చట్టాలను ఒక్కటిగా సమీక్షించి నాలుగు కొత్త చట్టాలుగా నవంబర్ 21 నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమం, పారదర్శక వేతన విధానం, ఉద్యోగ భద్రత పెంపునకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. కొత్త చట్టాలను సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయడం అత్యంత అవసరమనీ గుర్తుచేశారు.అయితే ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్ తప్ప మిగతా అన్ని కార్మిక సంఘాలు కొత్త చట్టాల అమలును వ్యతిరేకించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి.1, ఆర్.జి.2, ఆర్.జి.3, ఏ.పి.ఏ విభాగాధికారులు, ఏఐటీయూసి, ఐఎన్టీయూసి, టి.జి.బి.కె.యస్, సిట్యూ, బిఎంఎస్, జి.ఎల్.బి.కె.యస్ సంఘాల నాయకులు, సి.ఎం.ఓ.ఐ.ఎ, కాంట్రాక్టు సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సేవలకు ఆన్‌లైన్, కాల్‌సెంటర్ వినియోగించండి

### -కమిషనర్ అరుణశ్రీ



**గోదావరిఖని నవంబరు 23 ( నినాదం):** రామగుండం నగర పాలక సంస్థ ప్రజలు తమ మున్సిపల్ సంబంధిత సమస్యలను తక్షణం పరిష్కరించుకోవడం కోసం అందుబాటులో ఉన్న కాల్‌సెంటర్, ఆన్‌లైన్ సదుపాయాలను వినియోగిం చుకోవాలని అదనపు కలెక్టర్,రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ సూచించారు. పారిశుద్ధ్యం, రోడ్లు, కాలువలు, నీటి సరఫరా, వీధి దీపాలు వంటి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి వచ్చి అభ్యర్థన ఇవ్వాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే ఫోన్ లేదా ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకునే వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. ఫిర్యాదుల పరిష్కార స్థితిని కూడా ప్రజలు ఆన్‌లైన్ ద్వారా తెలుసుకునే సౌకర్యం ఉందని వివరించారు.స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ప్లే స్టోర్ నుంచి సిటిజన్ బడ్డి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసి ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అలాగే egovindia.in వెబ్‌సైట్‌లోని గ్రీవెన్స్ పేజీలో కూడా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ తెలిపారు.ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు 14420, 1800-425-7062,1800-425-8927,కంట్రోల్ రూమ్ నంబర్లు 96036 66444, 93924 83959 ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చునని అన్నారు.ఈ సౌకర్యాలను నగర ప్రజలు సద్వినియోగం చేసుకుని మెరుగైన మున్సిపల్ సేవలు పొందాలని కమిషనర్ అరుణశ్రీ కోరారు.

## ఘనంగా శ్రీ సత్య సాయిబాబా
## 100వ జయంతి వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో దుప్పట్లు,పండ్ల పంపిణీ

**సుల్తానాబాద్, నవంబర్ 23(నినాదం):** ఘనంగా శ్రీ సత్య సాయి బా బా 100 వ జయంతి వేడుక లు నిర్వహించారు.ఈ సందర్భంగా సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆదివారం లాలపల్లి వాస్తవ్యులు క్రీస్తు శేషులు అల్లెంకి సుశీల-భూమయ్య జ్ఞాపకార్థంవారికుటుం బ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రో గులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు,డోర్ మ్యాట్లు పం పిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పు ట్టపర్తి సాయిబాబా 100వ జయంతినిపురస్కరిం చుకొని ఈ కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లంకి సత్యనారా యణ, కొమురవెల్లి భాస్కర్, అల్లంకి ఆనందం, వీ రేశం,చకిలం మారుతి, ఓల్లాల రాజు,తోపాటు ఆ ర్యవైశ్య శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ వందేళ్ల ఉత్సవాలు

బిజెపి విధానాలు ప్రజా వ్యతిరేకం
సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు 42 దేశాల నుంచి ప్రతినిధులు
మావోయిస్టులు ప్రజల మధ్యకు రావాలి
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**గోదావరిఖని నవంబరు 23 ( నినాదం):** కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. గోదావరిఖని లో ఆదివారం భాస్కర్‌రావు భవన్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఎ.ఐ.టి.యు.సి,ఆర్జీ వన్ బ్రాంచ్ నిర్వహించిన కార్మిక కుటుంబాల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి ప్రజల మధ్యకు రావాలని, బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆపరేషన్ కగారు పేరుతో అమానుష హత్యలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. 1942లో స్థాపితమైన ఏఐటియుసి సింగరేణిలో అనేక కార్మిక హక్కుల కోసం పోరాటాలు నడిపిందని, తెలంగాణ సాయుధ పోరాట నాయకులకు నివాళులర్పించారు. బిజెపి మతోన్మాద విధానాలను ఎదుర్కొనే ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు పార్టీలో మాత్రమే ఉందన్నారు. ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. కార్మికులు అనుభవిస్తున్న హక్కులన్నీ ఏఐటియుసి పోరాటాలు సాధించిందేనని, మరిన్ని హక్కుల కోసం కృషి కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల ఉత్సవాలకు 42 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని చెప్పారు. అనంతరం కార్మిక కుటుంబాలకు సన్మానాలు చేశారు. కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షత న జరిగిన సమ్మేళనంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాష్, కవ్వంపల్లి స్వామి, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపీ వంశీకృష్ణ భరోసా



**ధర్మారం నవంబర్ 23 ( నినాదం):** మండలంలోని బుచ్చయపల్లి గ్రామానికి చెందిన ఆవుల సదయ్య ది నిరుపేద కుటుంబం. ఊర్లో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో వాచ్ మెన్ గా పని చేస్తున్నాడు. సదయ్య భార్య మాధవి శనివారం ఉదయం ఇంట్లో వంట చేస్తుండగా అకస్మాత్తుగా సిలిండర్ నుండి గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి. వెంటనే మాధవి తన కుమారున్ని ఎత్తుకుని ఇంటి బయటకు వచ్చి కేకలు వేయగా చుట్టుప్రక్కల వారు వచ్చి మంటలు ఆర్పివేశారు. ప్రమాదంలో గుడిసె దగ్ధం కాగా వారి దీన పరిస్థితిని అర్థం చేసుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ సదయ్య కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధర్మారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ బుచ్చయ్యపల్లి లోని సదయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి డబ్బులు అందించారు. ఈ సందర్భంగా సదయ్య కుటుంబ సభ్యులు ఎంపి గడ్డం వంశీకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. పొన్నవేని స్వామి, బొంగాని సత్యనారాయణ, నార లక్ష్మణ్, మేడే మహేందర్, కాల్వ పవన్, దుంపేటి సదానందం, గంప శ్రీధర్, సదానందం పాల్గొన్నారు.


## హిందూ సమాజ సంఘటిత కోసం కరపత్రాలు పంపిణీ



**సుల్తానాబాద్, నవంబర్ 23 (నినాదం):** హిందూ సమాజ సంఘటితం కోసం కరపత్రాలు పంపిణీ చేశామని ఆర్ఎస్ఎస్ ముఖ్యశిక్షకుడు సామల రాకేష్ స్పష్టం చేశారు. ప్రజల్లో దేశభక్తి పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించ మ న్నారు. ముందుగా సుల్తానాబాద్ మండల కేంద్రం లోని పెరిగిద్దహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రీయ స్వయం సేవక్ సం ఘ్ కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, ఆర్ఎ స్ఎస్ శతాబ్ది ఉత్సవాల భాగంగా హిందూ సమాజాన్ని సంఘ టితం చేయడం అఖండ భారత్ సాధన లక్ష్యంగా ఆదివారం ఇంటి ఇంటికి కరపత్రాల పంపిణీ చేశా మని అన్నారు. ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను ప్రజలకు వివరించామని అన్నారు.విభాగ్ సహా వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీ ధర్, శాఖ కార్యనిర్వాహక రామాంజనేయ చారి, మంద వెంకటేష్ గౌడ్ తో పాటు పలువురు ఆర్ఎ స్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టల్‌లో ఔట్ డేటెడ్ వంటకాలు..

విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం నీడలు..
కాలం చెల్లిన సాంబార్ పౌడర్ తోనే వంట..
మిగతా సరుకుల నాణత్యా అంతంతే..
చలికి వనుకుతున్న పిల్లలు,టెండర్ నిబంధనలకు నీళ్లు
అధ్వానంగా మర్కోడు హాస్టల్ నిర్వహణ
ఏజెన్సీ పిల్లల సంక్షేమం పట్టని అధికారులు..


కనీసం కిటికీలు కూడా సక్రమంగా లేని వసతి గృహం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్23(నినాదం) :** ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది. పేద విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించడంతో పాటు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనార్టీ, గిరిజన హాస్టళ్లు ఏర్పాటు చేయగా అధికారుల నిండా నిర్లక్ష్యంతో నాశనమవుతోంది. ఆరోగ్యానివ్వాల్సిన భోజనాన్ని విషతుల్యంగా మార్చి అందజేస్తూ విద్యార్థుల ప్రాణాలను రిస్క్‌లో పెడుతున్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాల పిల్లలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిరిజన విద్యాలయాలు రక్షణ కోటగా ఉండాల్సింది పోయి అవే విద్యాలయాలు ఇప్పుడు నిర్లక్ష్యం నీడలో అవినీతికి కేరాఫ్ గా మారి వారి ఆరోగ్యానికి ముప్పు తెస్తున్నాయా..!! అంటే అవుననే సమాధానాలు మర్కోడు గిరిజన సంక్షేమ హాస్టల్ పరిస్థితి చూస్తే అర్థం అవుతోంది.

**కాలం చెల్లిన సరుకులతోనే వంటలు..**

మర్కోడు గిరిజన సంక్షేమ హాస్టల్ నందు దాదాపు 150 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వాల్సిన చోట కాలం చెల్లిపోయిన సాంబార్ పౌడర్, రాగి పిండి వాడుతున్నారు. మిగతా రోజువారీ సరుకుల నాణ్యత కూడా అంతంత మాత్రంగానే ఉందన్న వాదనలు ఉన్నాయి. గిరిజన హాస్టల్స్ కు సరుకుల సప్లై చేసే జిసిసిల నుండి ఈ తప్పిదం జరుగుతుందా..? లేక హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా ఇలా జరుగుతుందా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా విద్యార్థులకు రోజువారి అందించే మెనూ కూడా పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలం చెల్లిన వంట సరుకుల చేసిన పదార్థాల మూలంగా వారి ఆరోగ్యం ప్రభావం చూపే అవకాశాలు ఉండడంతో పాటు, ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగితే కానీ అధికారులు స్పందించరా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**'టెండర్'లో ఒకటి.. 'కిచెన్'లో ఇంకోటి..**

ప్రభుత్వ టెండర్‌లో స్కిన్‌లెస్ చికెన్ ఇవ్వాలని స్పష్టంగా ఉండగా, మర్కోడు హాస్టల్ లో చికెన్ ను స్కిన్‌తోనే వండు తున్నట్లు ఆధారాలు బయటపడ్డాయి. ఈ హాస్టల్ కు సప్లై చేసే చికెన్ షాపు నిర్వాహకులు మరి కొన్ని హాస్టల్స్ కు సైతం సప్లై చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒప్పందం ఒక విధంగా అమలు మరో విధంగా ఉండడాన్ని బట్టి హాస్టల్ నిర్వాహకుల తీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతోంది. ఇదంతా పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా ఉండగా, సదరు గత్తేదారులు మాత్రం కాసులు దండుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**సదుపాయాలు అంతంతే..**

మర్కోడు గిరిన ఆశ్రమ పాఠశాల వసతి గృహాలకు సక్రమంగా కిటికీలు లేకపోవడంతో అసలే చుట్టూ అడవి ప్రాంతం కావడంతో చలిగాలి తీవ్రతకు విద్యార్థులు గజగ జలాడుతున్నారు. వారికి ఇంకా రగ్గులు సైతం సరఫరా చేయకపోవడంతో పాత దుప్పట్లు, ఇంటి దగ్గర నుండి తెచ్చుకున్న దుప్పట్లే కప్పుకుంటు న్నామని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులకు వేడి నీటి సౌకర్యం లేక చలిలో చన్నీటి స్నానమే చేయాల్సి రావడంతో నానా అవస్థలు పడుతున్నారు. గిరిజన హాస్టల్స్ లో వేడినీటి స్నానం ఏర్పాట్లకు నిధులు సైతం మంజూరు చేశామని అధికారులు చెబుతున్నా.. ఈ హాస్టల్ కు అలాంటివేమీ రాలేదన్న వార్తలు వినవస్తున్నాయి.


**అక్రమంగా వంటకు వాడుతున్న టేకు దుంగలు**



గిరిజన హాస్టల్ నిర్వాహకులు గ్యాస్ బిల్లులు తీసుకుంటున్నా.. హాస్టల్‌లో మాత్రం కట్టెల పొయ్యిల మీదనే వంటకాలు చేస్తున్నారు. ఇదే పరిస్థితి అనేక గిరిజన సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్నదన్న ఆరోపణ లు వినిపిస్తున్నా యి. అంతేకాకుండా ఎంతో విలువైన టేకుచెట్లను అనుమతి లేకుండా నరికడంతో పాటుగా టేకు మొదులను పొయ్యిలో కట్టెలుగా వాడుతున్నారన్న చర్చ జరుగుతోంది. ప్రభు త్వ ఆస్తి నేరుగా నాశనం అవుతున్నా, ఉన్నతాధి కారులు కానీ, ఫారెస్ట్ అధికారుల కళ్లకు కనిపించడం లేదా అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

**క్వాటర్స్ లో వర్కర్స్.. అందుబాటులో ఉండని టీచర్స్..!?**

" మారుమూల ఏజెన్సీ ప్రాంతం కాబట్టి ఎవరూ చూడరు" అనే నమ్మకంతో కొంతమంది నిర్వాహ కులు, అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నా రన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. అక్కడ చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం, భవిష్య త్తు గురించి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగానే ఉన్నాయి. ఈ హాస్టల్ లో టీచర్లకు కేటాయించిన క్వార్టర్స్ లో టీచర్లకు బదులు అక్కడ పనిచేసే వర్కర్లు ఉంటున్నా రన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు అందు బాటులో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సింది పోయి మారుమూల ఏజెన్సీలో మనల్ని ఎవరు పట్టించు కుంటారన్న ధీమాతో విద్యార్థుల భవిష్యత్తు చీకట్లోకి నెట్టి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



వ్యాలిడిటీ ముగిసినా వాడుతున్న సాంబార్ పౌడర్

### బాధల కేంద్రాలు కాకుండా చేయండి

**హరికృష్ణ, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి**



గిరిజన పిల్లలు పేదవారైనా వారి కలలు, హక్కులు, ఆరోగ్యం, జీవితం పేదవి కావు. మర్కోడు ఆశ్రమ పాఠశాలలో బయటపడ్డ ఈ అంశాలు ఒక్కసారి విచార ణకు కాదు. వ్యవ స్థాత్మక సంస్క రణలకు పిలుపు ఇస్తున్నాయి. జిల్లా అధికారులు, ట్రైబల్ వెల్ఫే ర్, విజిలెన్స్, చైల్డ్ రైట్స్ కమిషన్ తక్షణం జోక్యం చేసుకుని పిల్లలను సురక్షిత వాతావరణం లో నాణ్య మైన విద్యతో ఆదుకోవాలి.

### విద్యార్థి సంరక్షణకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

**అభిమన్యు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు**



ఏజెన్సీ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యా అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైనవి. ఈ నేపథ్యంలో పై స్థాయి అధికారులు పాఠశాలల సందర్శనలో భాగంగా పత్రాల పరిశీలనకే పరిమితం కాకుండా ప్రతి విద్యార్థితో మాట్లాడి, వారి బాగోగులు, ఆరోగ్యం, ఆహారం, చదువు, వ్యక్తిగత అవసరాలపై అంచనా వేయాలి. అలాగే, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెనూ అమలులో కొన్ని చోట్ల కనిపిస్తున్న లోపాలను తక్షణమే సరిచేయాలి. ఆహారంలో నాణ్యత, పరిమాణం, సమయపాలనం పట్ల నిర్లక్ష్యం వహించకూడదు.

# ప్రతి మహిళ పొదుపు చేయడంతో పాటు చదువుకోవాలి

అనవసరఖర్చులు చేయకుండ విజ్ఞతతో ఆలోచించాలి
రాష్ట్ర ఆప్కారి పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం) :** ప్రతి మహిళ రూపాయి రూపాయి కూడా పెట్టి పొదుపు పాటించడం తోపాటు చదువుకోవాలని రాష్ట్ర ఆప్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ ఆదివారం వనపర్తి జిల్లా వీపనగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాల మహిళా సంఘాల సభ్యులకు వీపనగండ్ల మండలంలో మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు చీరలు, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ..ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. రూ.500 కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు అందడం లేదని ఆయన అన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి త్వరలోనే అర్హులందరికీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, దీనివల్ల మహిళలు తమ బంధువుల ఇళ్లకు వెళ్లడం, దైవదర్శనాలు, పర్యాటక ప్రాంతాలు తిరిగి రావచ్చని, దానివల్ల మహిళలు ప్రపంచంలోని అనేక కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాయితీ రుణాలు, వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్, మహిళా క్యాంటీన్ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం భాగస్వాములను చేస్తుందన్నారు.తాత ముత్తాతల నుండి కష్టపడుతున్న ప్రభుత్వం తరపున అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉచితాలు ఇస్తున్నా ఇప్పటికీ అనేక కుటుంబాలు ధనవంతులు కాకపోవడానికి ప్రధాన కారణాలను ఉదాహరణలతో మంత్రి వివరించారు.ఆర్థిక స్తోమత లేకున్నా లక్షలు ఖర్చు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం, సరైన శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేస్తుండటం, పుట్టు చీర, పుట్టు పంచె ఫంక్షన్ లు అని పోటాపోటీగా లక్షల్లో ఖర్చు చేస్తూ ఎంత సంపాదించిన, ప్రభుత్వం ద్వారా ఎన్ని ఉచితాలు ఇచ్చిన అప్పుల పాలవుతున్నారని వివరించారు. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించి ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తారని, పోటీ పరీక్షల్లో రాణించలేని, అంతంత పరిజ్ఞానం ఉన్న వాళ్ళు ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తారని, అలాంటప్పుడు పిల్లలను ఉత్తమ ఉపాధ్యాయుల వద్ద పాఠానేర్చుకునేందుకు పంపకుండా నాణ్యతలేని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి లక్షల్లో ఖర్చు పెట్టి అప్పుల పాలవడం ఎంతవరకు సమంజసమని మహిళలను ప్రశ్నించారు.ఇప్పటికైన మహిళలు విజ్ఞతతో ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పాటించడం, ప్రతి రోజు ఇంటిల్లిపాది కనీస వ్యాయామాలు చేయడం, అనవసర ఆర్భాటాలు, ఖర్చులు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి కోటీశ్వరులు కావాలని మహిళలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బాగుపడాలని ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ సహకారం చేస్తుందన్నారు. మహిళలకు ఇస్తే కుటుంబం బాగు చేస్తుందని మహిళలకే క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్ లు, ఇందిరమ్మ ఇళ్లు, రాయితీ రుణాలు తదితర అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మహిళలకే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, వీపనగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఉన్నత స్థానంలో నిలుపుతాం

మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తాం
చిగురుమామిడిలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
రాష్ట్ర, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, నవంబర్ 23(నినాదం) :** మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. మహిళలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటి సర్వే చేసిన సమయంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన కుటుంబాల్లో ఎక్కువ మంది చదువుకున్న వారేనని సర్వేలో తేలిందని తెలిపారు. అందువల్ల మహిళలు తమ పిల్లల చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, మరో సంవత్సరం మరో దఫా ఇండ్ల మంజూరు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీఓ మహేశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి చిగురుమామిడి మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ లోని విశాల సహకార పరపతి సంఘం ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉచిత బస్సు, గృహలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఇప్పటికే ఆర్థిక చేయూతనిచ్చామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించి వారు ఆర్థిక బలోపేతం అయ్యే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు అందించే బాధ్యత మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలని కోరారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు. సైదాపూర్ మండల ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్వరలో ఉచిత వైద్య క్యాంపులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష, కళ్ళకు సంబంధించిన పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలను ఉచితంగా చేయిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డి ఆర్ డి ఓ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# అనిల్ రావిపూడి బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చిన మెగాస్టార్..




బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడ పుట్టినరోజు సందర్భంగా.. మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడికి ఒక అందమైన వాచ్‌ని గిఫ్ట్‌గా అందించారు. కేక్ కట్ చేసి బర్త్ డేని సెలబ్రేట్ చేశారు. చిరంజీవి గారు ఇచ్చిన ఈ సర్ప్రైజ్ గిఫ్ట్, హృదయ పూర్వక శుభాకాంక్షలు అనిల్ రావిపూడికి మోస్ట్ మోమరబుల్ మూమెంట్స్‌గా నిలిచాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' తెరకెక్కుతోంది. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ క్రాస్ చేసి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తెలుగు సినిమా మ్యూజిక్‌కి కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేసింది. సాహూ గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్న 'మన శంకరవర ప్రసాద్ గారు' 2026 సంక్రాంతికి గ్రాండ్‌గా విడుదల కానుంది.

## 'ఉస్తాద్ భగత్‌సింగ్' డబుల్ వినోదాన్ని అందిస్తుంది..

**విడుదలపై క్లారిటీ ఇచ్చిన నిర్మాత..**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఈ చిత్రంలో శ్రీలీల పవర్ స్టార్ సరసన హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో కనిపించనుంది. దీనిని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై యలమంచలి రవిశంకర్, నవీన్ యెర్నేని నిర్మిస్తున్నారు. అయితే దాదాపు షూటింగ్ 80శాతం పూర్తి చేసుకోగా.. మిగతాది పవన్ కళ్యాణ్ పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా వాయిదా పడింది. దీంతో చిత్రబృందం విడుదల తేదీపై క్లారిటీ ఇవ్వకపోవడంతో పవన్ అభిమానులంతా నిరాశ చెందుతున్నారు. వచ్చే ఏడాదికి కూడా రిలీజ్ చేస్తారో లేదో అని ఆందోళన చెందుతున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ మూవీ ఈవెంట్‌లో పాల్గొన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' నిర్మాత రవిశంకర్ ఈ సినిమా విడుదలపై క్లారిటీ ఇచ్చి అభిమానులకు పండుగలాంటి అప్డేట్ ఇచ్చారు. "మీరు 'ఓజీ' సినిమాను ఎంజాయ్ చేశారు. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' డబుల్ వినోదాన్ని అందిస్తుంది. పవన్ కళ్యాణ్‌కు అభిమాని అయిన హరీష్ శంకర్ తన ఫేవరేట్ యాక్టర్‌కు అదిరిపోయే బ్లాక్ బస్టర్ అందించేందుకు చాలా కష్టపడుతున్నారు. 'ఉస్తాద్ భగత్‌సింగ్' వచ్చే ఏడాది ఏప్రిల్ 26న రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. సినిమా విడుదలయ్యాక అన్ని రికార్డులు ఉస్తాద్ కిందకే వస్తాయి. ఏ ప్లేస్‌లో మాట్లాడిన ఏ జిల్లా రికార్డ్స్ మాట్లాడిన వినిపించే ఏకైక పేరు కేవలం 'ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమానే అవుతుంది" అని చెప్పుకొచ్చారు. దీంతో పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఫుల్ జోష్ మొదలైంది. అలాగే ఈ మూవీ ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల్లో భారీ హైప్ నెలకొంది. ఎప్పుడెప్పుడు వస్తుందా.. చూసి ఎంజాయ్ చేద్దామా? అని సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు.




## అందుకే ఇంత పెద్ద సాహసం చేశా..

**కానీ అందరూ పిచ్చిదానిలా చూశారు: ఆండ్రియా జెర్మియా**



యంగ్ హీరోయిన్ ఆండ్రియా జెర్మియా వరుస చిత్రాలతో ఫుల్ ఫామ్‌లో ఉంది. ఇటీవల 'మాస్క్' చిత్రంతో వచ్చి ప్రేక్షకులను అలరించిన ఈ భామ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ చేస్తుండటంతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆండ్రియా ఓ పెద్ద సాహసమే చేసినట్లు వెల్లడించింది. "నాకు ఒక స్టోరీ నచ్చడంతో నిర్మాత చొక్కలింగం తో కలిసి 'మాస్క్' నిర్మించాం. ఇందులో దర్శకుడు వెట్రిమారన్ భాగస్వామి కాదు. మా ప్రాజెక్ట్‌కు ఆయన ఒక మెంటర్ మాత్రమే. ఎన్నో సంవత్సరాలు శ్రమించి ఓ ఇల్లు నిర్మించుకున్నాను. ఆ ఇంటిపై రుణం తీసుకుని ఈ సినిమా తీశాను. ఈ విషయం తెలిసి నన్ను పిచ్చిదానిలా చూశారు. కానీ మూవీస్‌లో వచ్చిన సంపాదనతోనే ఇల్లు నిర్మించాను కాబట్టి నాకు నచ్చిన కథతో మూవీ చేయడం కోసం రుణం తీసుకోవడంలో తప్పులేదని భావించా. అందుకే ఇంత పెద్ద సాహసం చేశాను. నేను నటించిన మనుషి, పిశాచి-2తో మరో మూవీ విడుదల కాకపోవడంతో చాలా బాధపడుతున్నాను. ఇప్పుడు స్వయంగానే నేను ఈ మూడు సినిమాలను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. మొత్తానికి నిర్మాతగా మారిపోతానని క్లారిటీ ఇచ్చింది.


## బైకర్' వాయిదా.. ఆ హీరో కోసం వెనక్కి తగ్గిన శర్వానంద్ కలిసొచ్చేనా



టాలెంటెడ్ హీరో శర్వానంద్ హీరోగా 'బైకర్' చిత్రం రాబోతుంది. అభిలాష్ కంకం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ స్పోర్ట్స్ డ్రామాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రంలో సీనియర్ హీరో రాజశేఖర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 6న విడుదల అయ్యేందుకు సిద్ధమవుతోంది. ఈక్రమంలో..తాజాగా, మూవీ మేకర్స్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 'బైకర్' వాయిదా వేసినట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. డిసెంబర్ 5న బాలకృష్ణ 'అఖండ-2' రిలీజ్ కాబోతుండటంతో 'బైకర్' మేకర్స్ కాస్త వెనక్కి తగ్గినట్లు టాక్. హిట్ కొట్టాలన్న కసితో ఉన్న శర్వానంద్ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే వారం తర్వాత విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు టాక్. మరి ఈ సారైనా హిట్ అందుకుంటాడో లేదో చూడాలి. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రియులు నిరాశ చెందుతున్నారు.

## పక్కా మాస్ యాక్షన్ మూవీగా 'దాషమకాన్'..

**పవర్ ఫుల్ పోస్టర్ విడుదల**



వైవిధ్యమైన సినిమాలో ఆకట్టుకుంటోన్న యంగ్ హీరో హరీష్ కళ్యాణ్‌కథానాయకుడుగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'దాషమకాన్' ఐడీఏఏ ప్రొడక్షన్స్, థింక్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను వినీత్ వరప్రసాద్ స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో రాబోతున్న ఈ సినిమా టైటిల్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. టైటిల్ ప్రోమోను గమనిస్తే.. ఊర్లో పేరు మోసిన రౌడీకి చెందిన కిరాయి మనుషులు హీరోని వెతుక్కుంటూ.. ఎలాగైనా చంపాలని ఆయుధాలతో వెంబడిస్తుండగా.. హీరో బాత్రూమ్‌లో ఒకడ్ని వేసేసి తాపీగా బయటకు నడుచుకుని వస్తాడు. దీంతో రౌడీలు బిక్క చచ్చిపోతారు. ఈ సీన్స్‌తో టైటిల్ ప్రోమో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. పక్కా మాస్ యాక్షన్ మూవీగా కనిపిస్తోంది. ఈ సినిమాలో హీరో పాత్రలో రెండు షేడ్స్ ఉంటాయనేది తెలుస్తోంది. ఓ షేడ్‌లో పాటలు పాడితే.. మరో షేడ్‌లో మాస్ అవతార్‌లో యాక్షన్‌తో దుమ్మురేపుతుంటాడని సమాచారం. హరీష్ కళ్యాణ్ సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో సత్యరాజ్,సునీల్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. బ్రిట్టో మైకేల్ సంగీతాన్నిఅందిస్తుండగా కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787